ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 301, పేజీలు : 10+4 వెల : 6.50


పార్లమెంట్ సందర్భంగా రేపు అఖిలపక్ష భేటీ 5లో

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు: ఏడుగురు సజీవ దహనం

## మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సర్కార్లు తారుమారు!

### తెలంగాణలోనూ అదేతీరు!

### చత్తీస్‌ఘర్‌లో పోటాపోటీ, మిజోరమ్‌లో ఎంఎన్ఎఫ్, జడ్పీఎందే హవా?

### ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశవ్యాప్తంగాఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో ఫలితాల అంచనాలను సర్వే సంస్థలు వెల్లడించాయి. మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ; మిజోరమ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో అంచనాలు తారుమారు అవుతున్నాయి. గతంవరకూ ఉన్న ప్రభుత్వాలస్థానంలో కొత్త పార్టీప్రభుత్వాలు వస్తాయన్న అంచనాలు అభ్యర్థులను కలవరపెడుతున్నాయి. మొత్తం ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ సరళి అధారంగా వివిధ సర్వేసంస్థలు విభిన్న ఫలితాలు ప్రకటించాయి. రాజస్థాన్‌లో అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ముఠా రాజకీయాలు, వేరుకుంపట్లు వెంటాడుతున్నాయి. బిజెపికే అక్కడ ఎక్కువ మెజార్టీ లభిస్తుందని సర్వేలు చెపుతున్నాయి.
ఇక ఛతీస్‌ఘర్‌లో కూడా కాంగ్రెస్‌ను వెన్నంటే బిజెపి నడుస్తోంది. పోటాపోటీగా రెండుపార్టీలున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌పరంగాచూస్తే అధికార బిజెపికి కాంగ్రెస్ గట్టిపోటీ ఇస్తోంది. ప్రస్తుతపోలింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్‌కే ఎక్కువస్థానాలు లభించేటట్లుగా ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడం ద్వారా బిజెపి అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుం అంచనాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. ఇక ఈశాన్యంలోనిమిజోరమ్‌లో అయితే మిజోప్రాబల్యం ఎక్కువ ఉంది. ఎంఎన్ఎఫ్, జడ్‌పిఎంలే ఎక్కువస్థానాలు గెలుచుకోగలవన్న అంచనాలున్నాయి. కాంగ్రెస్, బిజెపిలకు నామమాత్రంగా మాత్రమే సీట్లు లభించే ఛాన్స్‌లు ఎక్కువ ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి.

**రాజస్థాన్‌లో..**

| మొత్తం 199 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సిసర్వేలో | 94-114 | 71-91 | 00 |
| ఇండియాటుడే | 80-100 | 86-106 | 1-2 |

≫2

## తెలంగాణలో 70% పోలింగ్!

### చెదురుమదురు ఘటనల మధ్య ఓటింగ్ ప్రశాంతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు30:** చెదురుమదురు ఘటనల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకొడిగాసాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. సాయంత్రం వరకు పోలింగ్ వేగంగానేసాగింది. పట్టణప్రాంతాల్లో ఉదయం ప్రముఖులు ఓట్లు వేసినప్పటికీ, తర్వాత సాధారణ ఓటర్లు ముందుకు వచ్చారు. ≫2



గురువారం హైదరాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో బారులుతీరిన ఓటర్లు

# జలయజ్ఞంలో మరో మైలురాయి



గురువారం అవుకు టన్నెల్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

### ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలు సస్యశ్యామలం

### ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సాగునీరు

### అవుకు ప్రాజెక్టు కోసం రూ. 1501.74 కోట్లు

### రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్

**అవుకు/బనగానపల్లె,నవంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అవుకు ప్రాజెక్టుకు సంబంధించిన అవుకు టన్నెల్-2ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేయడానికి చేపట్టిన అవుకు టన్నెల్-2ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం ద్వారా గోరుకల్లు జలాశయానికి మరియు అవుకు జలాశయానికి తరువాత గండికోట జలాశయానికి తరలించే ప్రక్రియలో అంతర్గతమైన అవుకు టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజలస్రవంతిలోభాగంగా రూ.567.74కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అవుకు ప్రాజెక్టు మొదటి మరియు రెండుటన్నెళ్లను ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934కోట్ల విలువైన పనులు పూర్తిచేసిన పనులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితంచేసి గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని అవుకు మండలంలోని మెట్టుపల్లి వద్ద విడుదల చేశారు.
ఈ పథకం ద్వారా శ్రీశైలం కుడిగట్టు కాలువ కింద 1.5లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా, గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం కింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు ≫2

## ఇక విలేజి డిజిటల్ లైబ్రరీలు

### త్వరలో పలు పంచాయితీల్లో అందుబాటులోకి

### తొలి విడతలో 4530 గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాలం (ఇంటర్నెట్) ఏర్పాటు,డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణం దిశలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తోంది, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకునే దిశలో గ్రామాలకు ఆధునీక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ప్రకటించారు.ఆ దిశలోనే పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సాంకేతిక అంశాలపై ఇకపై గ్రామాలు పట్టణాలపై ఆధారపడే పరిస్దితి ఉండదన్నారు.అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.
అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సాఆర్ డిజిటల్ లైబ్రరీలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు.ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంత వరకువచ్చిందని అధికారులను సిఎంజగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనేఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్ తెలిపారు.
తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతిత్వరలో పూర్తిస్థాయిలో పూర్తవుతుందన్నారు.ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటిప్రగతి ఎంత వరకు వచ్చిందని అధికారులను సిఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతి త్వరలో పూర్తి స్థాయిలో పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్, సిస్టంచెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామ న్నారు. తొలివి డతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.వీటి ఏర్పాటు,నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పీర్ దర్గా సందర్శించిన సిఎం జగన్

**కడప, నవంబరు 30, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన అమీన్‌పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలచాదర్ సమర్పించారు. ముందుగా పెద్దదర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హరిఫుల్లా హుస్సేని, దర్గా కమిటి సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గాసేవలో నిరంతరం పునీతులవుతున్న దర్గా ముజావర్లు, దర్గా కమిటి సభ్యులను చౌదరి కలీఫాలను దర్గా పీఠాధిపతులు హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.
అనంతరం దర్గా పీఠాధిపతులచే సూఫీ సర్మాస్తసానీ షిలాక్ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా అలంకరణ చేసి మెడలో షేలా, ఇలాచి ధరింపచేశారు. పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్‌పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని అక్కడి నారికేళా రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారిని సమర్పించుకున్నారు. అనంతరం ముజావర్లు పూలు, వస్త్రచాదర్, ≫2

## తడలో భారీ వర్షం

### పొంగుతున్న పంట కాలువలు

### జాతీయ రహదారిపైకి నీళ్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** తమిళనాడులో గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మీద ప్రభావం చూపాయి. గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా మండలంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి. పంట కాలువలకు వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పులికాట్ సరస్సు సముద్రంలా నీటి నురగలను సంతరించుకుంది. దీనితో జాలర్లంతా వేట మానుకొని కుప్పాలలోనే ఉంటున్నారు. పులికాట్ సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు తుపాను భయంతో అల్లాడుతున్నాయి. తడలో జాతీయ రహదారిపై నీళ్ల ప్రవహించాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి నడుంకట్టారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహాయ చర్యలు చేపడుతున్నారు. ఇదిలావుంటే తడ మండలంలో ఆలస్యంగా వరినాట్లు వేసుకున్న రైతులకు ఈ వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఇప్పుడిప్పుడే మందులు వేసుకుంటున్న రైతులు కుండపోత వర్షంతో అవికొట్టుకుపోవడంతో దిగాలు పడ్డారు. పైగా పాముల కాలువ సమీపంలో, కాళంగినది ఒడ్డున నెర్రికాలువ ఆయకట్టు దారులైన తీరప్రాంత గ్రామాల రైతులు పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు చెప్పారు.

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

### తెలంగాణ, ఏపి పోలీసుల హైడ్రామా

### ఒకరినొకరు అడ్డుకోవడంతో టెన్షన్, టెన్షన్

### టెంట్లు, ముళ్లకంచెలతో 500 మంది పోలీసులు పహారా

### ఎన్నికల రోజున సెంటిమెంట్ రగిల్చే యత్నం: రేవంత్



డ్యాంపై ముళ్లకంచెను ఏర్పాటు చేసిన దృశ్యం

**హైదరాబాద్,నవంబరు 30,ప్రభాతవార్త :** తెలంగాణలో బుధవారం ఓవైపు బ్యాలెట్ పోరుకు ఇవిఎంలు సన్నద్ధం చేస్తున్న సమయంలో నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు తెలెత్తాయి. సాగర్ డ్యామ్‌పైకి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అధికారులను, పోలీసులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ పోలీసులు నాగార్జునసాగర్ వైపు వెళ్లకుండా గేటువేసి ఆంధ్రప్రదేశ్ అధికారగణంను అడ్డుకున్నారు. గేటు తీయమని శాంతి యుతంగా ఎపి అధికారులు చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఎపి ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఎపి సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్రామ్ వద్ద ఇంకా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. అర్థరాత్రి నుంచి డ్యామ్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు పెద్ద ఎత్తనుచేరుకున్నారు. 26గేట్లులో మధ్యలో 13గేట్ల వద్ద ముళ్ల కంచె, టెంట్లు వేసుకొని మోహరించారు. విద్యుత్ ఉత్పతి చేస్తూ కుడికాల్వకు అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేట్ ద్వారా గంటలకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ≫2



డ్యాంపై పహరాకాస్తున్న పోలీసులు



### ఫైబర్ నెట్ కేసు : బాబు ముందస్తు బెయిలుపై

## 'సుప్రీం' విచారణ 12కు వాయిదా

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణ డిసెంబరు 12వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 13,17,20 తేదిల్లోను,నవంబరు 9 తేదిల్లో ఇదే పిటిసన్ సుప్రీం కోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది.అయితే ఈకేసు విచారణకు సంబంధించి నిర్ణయం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో క్వాష్ పిటషన్ దాఖలు చేసి ఉన్నారు.ఈ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు చేసి ఉంచింది,ఈ తీర్పు వెలువడిన తరువాత ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది. ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎపి సీఐడీ ఆశ్రయించింది.అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఈ కేసుకు సంబంధించిన కీలక అంశం క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటం,దీనితోనే ఫైబర్‌నెట్ ≫2



గోరుకల్లు నుంచి టన్నెల్ ద్వారా అవుకు రిజర్వాయర్‌లోకి వెళుతున్న నీటిని పరిశీలిస్తున్న సిఎం, ప్రతినిధులు

# జలయజ్ఞంలో మరో మైలురాయి

రోజుకు 1 టీఎంసీ చొప్పున అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు ఉంటుందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి కడప, చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లో 2.60లక్షల ఎకరాలకు సాగునీరు,1.31లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 640 గ్రామాల్లోని 20లక్షల మందికి తాగు నీరు అందుతుందని ఆయన తెలియజేశారు. అవుకు ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.1501.74కోట్లను ఖర్చుచేసినట్లు ఆయన తెలియజేశారు.గోరుకల్లు నుండి 20వేల క్యూసెక్కుల సామర్ధ్యంతో 60కిలో మీటర్ల పొడవునా వరద కాలువ కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయని అన్ని అవాంతరాలను అధిగమించి ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగ నిర్మాణంతోపాటు లైనింగ్ పనులు పూర్తయ్యాయని కుడి,ఎడమ టన్నెళ్లల్లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు పూర్తయ్యాయని ఈ పథకంద్వారా రాయలసీమకు మరో 10వేల క్యూసెక్కుల నీరు తరలించే వెసులుబాటు ఉంటుందని గాలేరు-నగరి కాలువద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు.శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2టీఎంసీల నీటిని సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో ఒక మైలురాయి అని ఆయన తెలియజేశారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం కింద అవుకు రిజర్వాయర్ ద్వారా తక్కువ సమయంలో సాగునీరు సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో అవుకు ప్రాజెక్టు ఒకటని ఆయన తెలియజేశారు. ఎస్సార్బీసీ,జీఎన్ఎస్ఎస్ సామర్థ్యం రెండు కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు పనులు సాగుతున్నాయని ఆయన తెలియజేశారు. రూ.253 కోట్లతో లక్కసాగరం వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ పంప్‌హౌస్ ప్రాజెక్టు చేపట్టి ఇప్పటికే పూర్తిచేసి కర్నూలు,నంద్యాల జిల్లాలకు 77 చెరువులకు సాగునీరు అందించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం సస్యశ్యామలం చేసిందని ఆయన తెలియజేశారు.

# సర్కార్ తారుమారు!

ఛత్తీస్‌ఘర్‌లో

| మొత్తం సీట్లు 90 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 36-48 | 41-53 | 00 |
| ఇండియా టుడే | 36-46 | 40-50 | 00 |

మిజోరాంలో..

| మొత్తం సీట్లు 40 | కాంగ్రెస్ | ఎంఎన్ఎఫ్ | జడ్‌పిఎం | |
|---|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | | 2-8 | 15-21 | 12-18 |
| ఇండియా టివి సిఎన్ఎక్స్ | 8-10 | 15-21 | 12-18 | |

మధ్యప్రదేశ్‌లో..

| మొత్తం సీట్లు 230 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్ భాస్కర్ | 95-115 | 105-120 | 00 |
| ఇండియా టుడే | 140-162 | 68-90 | 0-2 |

తెలంగాణలో..

| మొత్తం సీట్లు 119 | బిఆర్ఎస్ | కాంగ్రెస్ | బిజెపి |
|---|---|---|---|
| ఆరా ఎగ్జిట్ పోల్ | 41-49 | 58-67 | 5-7 |
| సిఎన్ఎన్ న్యూస్ | 48 | 56 | 10 |

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

రెండు రోజుల్లో డ్యామ్ డెడ్ స్టోరేజ్‌కు చేరుకున్నది. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతాంగం ఆందోళన గురవుతున్నారు. డ్యామ్‌పై ఏపి వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుమారు 500 మంది పోలీసులతో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కలిసి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు తమను అడ్డుకున్న డ్యామ్ సిబ్బందిపై అడ్డుకున్నారు. మెయిల్ ఫోన్‌లతో పాటు అక్కడి సిసిటీవి కెమెరాలను ధ్వంసంచేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి డ్యామ్ వద్ద చేరుకుని ఏపి పోలీసులతో మాట్లాడి ముళ్ల కంచె తొలగించాలని కోరారు. ఏపి పోలీసులు నిరాకరించారు అన్నారు దీనితో ఆయన వెనక్కి వెళ్లారు .నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది.

నాగార్జునసాగర్ ఘటనపై రేవంత్ స్పందిస్తూ 'ఎన్నికలు వచ్చినప్పుడల్లా తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి కోసం కెసిఆర్ పన్నాగాలు పన్నుతున్నారు.ఏం ఆశించి ఇలా చేస్తున్నారో కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం కేసిఆర్‌కు అలవాటే. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాగర్ డ్యామ్ అక్కడ ఉంటుందని, నీళ్ళెక్కడికీ పోవు, సామరస్యపూర్వకంగా ఇలాంటి సమస్య పరిష్కరించుకోవాలి. ఎన్నికలపై ఇలాంటి కుట్రలు పనిచేయవు. దేశాలే నీటి సమస్యలు పరిష్కరించు కుంటున్నప్పుడు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుకోలేమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్లని, సమస్యను అర్థం చేసుకోగలిగే వాళ్లని అన్నారు. పోలింగ్‌కు ముందురోజు సెంటిమెంట్ రగిల్చేందుకు యత్నించారు అని విమర్శించారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఘటనపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని బిఆర్ఎస్ చేసి ఇంకా తెలంగాణ సెంటిమెంట్ ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ, ఆంధ్ర ఫీలింగ్ తీసుకొచ్చే కెసిఆర్ అండ్ టీమ్ రెచ్చగొట్టే యత్నం చేస్తోంది. నాగార్జునసాగర్ ఇష్యూ ఇప్పుడే ఎందుకు తెరపైకివచ్చింది? తెరవెనుక ఎవరున్నారు? కెసిఆర్ ఫాల్స్ రాజకీయాలు అంటూ తీవ్ర విమర్శలుచేశారు.



అమీన్‌పీర్ దర్గావద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతున్న సిఎం జగన్

# దర్గా సందర్శించిన సిఎం జగన్

సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని భక్తి పారవశ్యమైన మనసుతో ప్రధాన దర్గాలోపలికి ప్రవేశించారు. అక్కడ పీఠాధిపతి మాలిక్ జీవసమాధి వద్ద గుడ్డచాదర్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహా నిర్వహించి ప్రార్ధనలు చేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా ఆరిఫుల్లా మాలిక్, అమీన్‌స్వామి మొదలైన 16మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డచాదర్, పూలు సమర్పించారు. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతులు మజార్లకు పూలు సమర్పించి గురువులచే ప్రార్ధనలు చేయించారు. అక్కడి నుండి అమీన్‌పీర్ దర్గా గంధాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి పీఠాధిపతులు వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుముందు అమీన్‌పీర్ దర్గాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదరిస్తున్న ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగరపాలక కమీషనరు ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆధ్వర్యంలో అమీన్‌పీర్ దర్గా ప్రాంగణమంతా గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వీర రాణా

**భోపాల్,నవంబరు 30 :** మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి వీర రాణా నియమితులయ్యారు. రాష్ట్ర సిఎస్ గురువారం ఆమె అదనపు బాధ్యతలు స్వీకరి స్తున్నారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వీర రాణా ప్రస్తుతం మధ్యప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమె రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు.

రెండుసార్లు పొడిగింపుల తర్వాత పదవీ విరమణ చేయనున్న అవుట్‌గోయింగ్ సీఎస్ ఇక్బాల్ సింగ్ బెయిన్స్ స్థానంలో 1988 బ్యాచ్‌కు చెందిన వీర రాణా నియమితులయ్యారు. 1985 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన బెయిన్స్ పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. 2022 డిసెంబర్ 1 నుంచి 2023 మే 31 వరకూ మొదటిసారి పదవీ కాలాన్ని పొడిగించగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2023 జూన్ 1నుంచి 2023 నవంబర్ 30 వరకు మరోసారి పొడిగించారు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రెండో మహిళగా వీర రాణా రికార్డు సృష్టించారు. 1990 వ దశకం ప్రారంభంలో మధ్యప్రదేశ్‌కు తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఐఎఎస్ అధికారిణి నిర్మలా బుచ్ నియమితులయ్యారు.

ఈమె ఈ ఏడాది జులైలో కన్నుమూ శారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం బెయిన్స్‌కు వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశాన్ని కూడాఏర్పాటు చేసింది. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ నవంబర్ 17న ఎన్నికలు నిర్వహించారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# 12కు వాయిదా

కేసును కలిపి చూడాలని చంద్రబాబు న్యాయవాదులు వాదించిన పరిస్థితుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబర్12కి వాయిదా వేసినట్లు సమాచారం. ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబరు 6కి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.ఇసుకకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారన్న అబియోగాలు ఎదుర్కొంటున్న కేసులో చంద్రబాబు హైకోర్టులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. ఏజీ శ్రీరామ్ అభ్యర్దన మేరకు బెయిల్ విచారణను డిసెంబరు 6వ తేదికి హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# తెలంగాణలో 70% పోలింగ్!

గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లే కూలీలు ఉదయమే ఓటింగ్‌లో పాల్గొని పనులకు వెళ్లారు. ఉదయం 9 గంటల వరకు 8 శాతం పోలింగ్ జరగ్గా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.69శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం 70శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత 2018లో 73శాతం పోలింగ్ జరిగింది. సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల,ఆసిఫాబాద్,మంథని,భూపాలపల్లి,ములుగు, పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో... సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 2068 మంది పురుషులు 221 మంది మహిళలు కాగా... ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ చేయగా.. 118 చోట్ల కాంగ్రెస్, 111 చోట్ల బిజెపి పోటీ చేశాయి. భారతీయ జనతా పార్టీ మిత్రం పక్షం జనసేన 8 స్థానాల్లో బరిలో నిలిచింది. సిపిఎం 19,సిపిఐ ఒకచోట,బిఎస్పీ నుంచి 108 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్‌బి నగర్‌లో 48 మంది పోటీ చేస్తుండగా... అత్యల్పంగా నారాయణపేట,బాన్సువాలో కేవలం ఏడుగురు మాత్రమే బరిలో నిలిచారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్ల పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు స్థానిక సంస్కృతిని చాటేలా 644 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాలను మహిళలు, 119 కేంద్రాలను పూర్తిగా యువ ఉద్యోగులే నిర్వహించారు. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల కోసం 12,570 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్త ఘటనలు చోటు చేసుకున్నా... మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసినట్లు అధికారులు తెలిపారు.

కాగా, అన్ని నియోజకవర్గాల్లోని బూత్‌లలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టారు. ఉదయం పోలింగ్ సమయాల్లో పలు పోలింగ్ యంత్రాలు మొరాయించాయి. తర్వాత వాటి స్థానాల్లో వెంటనే మరో పోలింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి పోలింగ్‌కు అంతరాయం కలగకుండా చేశారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉండగా,. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి.

అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,944,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు వారి సంఖ్య 9 లక్షల 99వేల 667 ఉన్నారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని 59వేల 779 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కోసం వినియోగించారు. రిజర్వ్ బ్యాలెట్ యూనిట్లు కలిపి 75వేల 464 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచారు. 44వేల 828 కంట్రోల్ యూనిట్లు, 49వేల 460 వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించారు. ఈవీఎం యంత్రాలకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిచేసేందుకు వీలుగా 400కు పైగా ఈసీఐఎల్ ఇంజనీర్లు తమ సేవలు అందించారు.

ఉదయం పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 33వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని 63వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 117వ బూత్‌లో,హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బిఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్ 153లో ఓటింగ్ యంత్రాలు పనిచేయలేదు.

అధికారులు తక్షణమే స్పందించి దానిని సరిచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 209 ఈవీఎం మొరాయించింది. దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా వర్దన్నపేట మండలం దమ్మన్నపేటలోని 199వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది,. దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరోవైపు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండోన్‌పల్లి గ్రామంలోని 85వ నంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంట సేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. వెంటనే అక్కడ చేరుకున్న అధికారులు వీవీ ప్యాట్ యంత్రాన్ని సరిచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 01-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.చవితి మ.3.31, పునర్వసు సా.4.40,
వ.రా.1.25-3.10, దు.ఉ.8.34-9.19,
2) మ.12.18-1.03, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.35-10.15
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు. ఉద్యోగంలో చికాకులు సమసిపోతాయి.

**వృషభం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**మిథునం :** మీ మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. వస్తులాభం.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప అనారోగ్య సూచన.

**సింహం :** అనేకాంశాలలో అనుభవం మిమ్ములను ముందుకు నడుపుతుంది. వస్తులాభం.

**కన్య :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల :** స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**వృశ్చికం :** విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు.

**ధనుస్సు :** కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి. తనఖా వస్తువులు విడిపిస్తారు. ధనలాభం.

**మకరం :** ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వంతలాభం పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** క్రీడారంగంలోని వారికి ప్రఖ్యాతి లభిస్తుంది. సంఘంలో పేరు ప్రఖ్యాతలు ఇనుమడిస్తాయి.

**మీనం :** భూములు కొనుగోలు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యపరంగా నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 526487
2nd Prize Rs.7000/- 56456
3rd Prize Rs.3500/-
06779 21837 26496 28895 37683
44106 47373 49147 55245 64818
4th Prize Rs.200/-
1158 1970 3059 4180 4734 5022 6327
6483 7674 8163
5th Prize Rs.100/-
0826 1921 2317 3094 4048 6392 6709
8538 9178 9512
6th Prize Rs.50/-
0152 2111 3404 4572 5882 7333 8907
0212 2138 3447 4592 5948 7369 9072
0260 2207 3487 4637 6047 7487 9133
0268 2466 3516 4736 6075 7714 9294
0479 2511 3617 4794 6085 7746 9420
0486 2585 3874 4956 6124 7861 9441
0497 2726 3953 4972 6287 7868 9573
0633 2790 4026 5040 6314 7871 9671
1017 2890 4152 5076 6351 8206 9826
1213 3058 4284 5103 6613 8210 9917
1331 3179 4378 5362 6736 8300
1506 3271 4389 5597 6835 8546
1647 3369 4514 5603 6838 8556
2036 3378 4525 5811 7155 8712
2051 3397 4554 5855 7162 8777

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 251694
2nd Prize Rs.7000/- 98296
3rd Prize Rs.3500/-
02521 05450 06850 07704 17413
45392 48872 70292 75450 98675
4th Prize Rs.200/-
0018 0400 0675 1565 2374 3375 3803
5734 7734 8564
5th Prize Rs.100/-
1213 1234 2262 3139 3491 3564 3702
3989 4573 6078
6th Prize Rs.50/-
0198 1963 3369 4637 5836 7728 9272
0273 1980 3381 4690 6116 7893 9312
0411 2095 3497 4716 6149 8028 9341
1160 2110 3876 4798 6245 8285 9361
1249 2245 3977 4838 6310 8448 9395
1292 2397 4339 5025 6352 8526 9452
1324 2465 4347 5059 6476 8761 9495
1406 2597 4360 5104 6562 8798 9549
1420 2801 4403 5249 6731 8882 9705
1427 2833 4556 5328 6752 8887 9887
1555 2894 4566 5420 6846 8891
1605 2945 4576 5433 7307 8895
1642 2950 4578 5637 7319 8927
1726 2978 4579 5684 7571 8943
1863 3023 4629 5710 7683 9194

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 769543
2nd Prize Rs.7000/- 76351
3rd Prize Rs.3500/-
01726 28695 30044 32994 41796
42549 43393 58729 65433 85332
4th Prize Rs.200/-
0025 1599 3550 4869 5863 6106 6366
7549 8407 9498
5th Prize Rs.100/-
0523 0561 2030 2059 2828 6286 6719
8646 9672 9791
6th Prize Rs.50/-
0264 1260 2977 4264 5976 7440 8814
0295 1507 2985 4407 6003 7470 8898
0540 1598 3073 4603 6282 7680 9089
0541 1765 3175 4841 6414 7755 9394
0556 1937 3272 4872 6438 7888 9525
0740 2016 3330 4929 6521 7962 9601
0850 2102 3354 5174 6761 8052 9605
0885 2190 3467 5392 6777 8290 9775
0934 2298 3756 5400 6888 8301 9827
0966 2301 3925 5586 7004 8404 9886
1155 2316 3988 5666 7018 8417
1156 2437 4013 5726 7227 8570
1157 2438 4030 5868 7233 8604
1179 2450 4188 5871 7260 8671
1256 2919 4253 5879 7297 8676

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 942268
2nd Prize Rs.7000/- 33907
3rd Prize Rs.3500/-
00518 04421 10734 29438 32958
48361 60248 78373 89853 96909
4th Prize Rs.200/-
0467 1630 1822 2215 2257 2447 3409
4736 7298 8358
5th Prize Rs.100/-
0017 0393 0631 0715 2017 2614 3385
4623 5095 6388
6th Prize Rs.50/-
0373 1390 3566 5130 6178 7416 9395
0747 1411 3616 5162 6293 7437 9400
0767 1584 3735 5302 6347 7450 9504
0812 1740 3933 5326 6634 7754 9542
0841 1987 3988 5485 6674 8080 9738
0997 2316 4107 5493 6763 8100 9750
1042 2485 4264 5525 6773 8155 9784
1074 2510 4394 5544 6850 8466 9794
1079 2629 4491 5608 6884 8643 9814
1111 2834 4743 5624 6949 8934 9876
1224 3002 4857 5760 6978 9016
1225 3092 4910 5994 7102 9189
1227 3183 4928 6002 7164 9216
1360 3256 5103 6011 7221 9230
1361 3400 5125 6022 7224 9232

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 345701
2nd Prize Rs.7000/- 80334
3rd Prize Rs.3500/-
06836 14142 15178 20858 31725
32196 32844 42631 56196 96952
4th Prize Rs.200/-
0571 1688 2470 2979 3048 4251 4829
5269 7958 8399
5th Prize Rs.100/-
0604 3037 3167 3276 7158 7658 7893
8526 8952 9161
6th Prize Rs.50/-
0056 2092 3435 4604 6383 7369 8834
0111 2102 3481 4623 6419 7445 8993
0188 2136 3523 4750 6465 7459 9002
0273 2224 3768 4885 6579 7619 9061
0353 2327 3799 4997 6615 7775 9228
0557 2479 3810 5231 6699 7907 9501
0802 2527 3978 5306 6706 7926 9589
0817 2731 4199 5464 6730 8116 9626
1030 2853 4282 5490 6909 8282 9641
1052 3025 4304 5516 6943 8289 9705
1059 3039 4326 5553 6966 8400
1238 3101 4418 5608 7063 8452
1348 3173 4434 6221 7067 8558
1871 3340 4474 6262 7092 8571
2036 3351 4494 6327 7156 8648

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 449292
2nd Prize Rs.7000/- 10685
3rd Prize Rs.3500/-
10641 45489 48405 61610 62872
66195 70226 81278 83413 84260
4th Prize Rs.200/-
0077 2207 2530 2692 3293 4422 6055
6949 8619 9586
5th Prize Rs.100/-
0255 0317 0571 0766 4633 5523 6366
8967 9299 9422
6th Prize Rs.50/-
0078 1833 3546 4670 5988 7428 8879
0107 1845 3628 4696 5998 7461 8881
0164 2115 3658 4700 6048 7647 8997
0212 2293 3733 4750 6070 8022 9012
0586 2304 3755 4947 6106 8026 9483
0592 2317 3914 5050 6258 8222 9591
0767 2439 4078 5334 6574 8241 9727
0815 2607 4182 5361 6663 8280 9889
0922 2802 4280 5402 6693 8406 9908
0972 2860 4424 5411 6836 8422 9973
1142 3011 4431 5474 6928 8447
1254 3461 4502 5659 6950 8518
1295 3497 4596 5764 7069 8639
1543 3508 4638 5854 7192 8711
1607 3545 4647 5875 7221 8818

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 333866
2nd Prize Rs.7000/- 59166
3rd Prize Rs.3500/-
33815 38124 47052 52008 64750
70082 79594 90865 93804 99844
4th Prize Rs.200/-
0365 0965 1501 3343 4650 5245 5931
7915 9545 9820
5th Prize Rs.100/-
0572 4038 4150 4260 4774 6139 6239
8877 9616 9652
6th Prize Rs.50/-
0027 1474 3236 4299 5606 7051 8611
0049 1485 3294 4336 5714 7060 8640
0129 1519 3348 4506 5840 7258 8817
0217 1549 3385 4599 5941 7317 8915
0241 1567 3389 4652 5949 7466 8945
0242 1653 3445 4711 5970 7652 8988
0406 1812 3529 4760 6043 7720 9065
0681 2045 3533 4833 6173 7723 9276
0782 2315 3650 4905 6318 7727 9657
0799 2497 3725 4966 6444 7750 9821
0826 2578 3855 5096 6615 8011
0934 2701 3924 5407 6801 8036
1106 2804 4144 5423 6810 8264
1181 2807 4282 5448 6852 8450
1422 2855 4295 5453 6976 8597

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 638110
2nd Prize Rs.7000/- 50181
3rd Prize Rs.3500/-
10859 21926 28173 72858 76099
77273 85459 91993 93202 96606
4th Prize Rs.200/-
5601 5986 6008 6144 6289 6368 7637
9301 9367 9447
5th Prize Rs.100/-
1478 2390 3398 3648 3895 5013 5391
5756 6123 6352
6th Prize Rs.50/-
0075 1076 3786 5006 6884 7903 9135
0149 1171 3819 5026 6960 7977 9185
0207 1202 3902 5221 6981 7985 9270
0235 1361 3915 5332 7028 8127 9346
0244 1373 4019 5346 7098 8183 9437
0247 1593 4029 5407 7260 8201 9514
0297 1863 4166 5507 7365 8263 9676
0356 1902 4345 5805 7382 8336 9750
0510 2848 4390 6009 7387 8472 9754
0520 2853 4453 6066 7568 8486 9761
0674 3013 4504 6233 7645 8508
0776 3021 4602 6355 7659 8692
0896 3056 4603 6469 7668 8741
1047 3091 4918 6490 7702 8869
1062 3170 4925 6514 7708 9122

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 822563
2nd Prize Rs.7000/- 52440
3rd Prize Rs.3500/-
00833 06489 06780 07322 09314
18960 31707 54659 79008 80864
4th Prize Rs.200/-
0180 1673 3707 3986 4131 5212 7113
7180 8046 8124
5th Prize Rs.100/-
0979 3114 3602 4155 4367 5871 6402
6533 8765 9533
6th Prize Rs.50/-
0008 1181 2466 4365 5819 8006 9370
0368 1279 2497 4415 6011 8047 9429
0381 1285 2538 4441 6022 8191 9576
0425 1465 2701 4468 6055 8310 9640
0432 1584 2892 4520 6223 8323 9698
0464 1616 3055 4532 6260 8490 9789
0739 1779 3151 4588 6291 8526 9840
0880 1848 3461 4796 6873 8605 9891
0886 1931 3558 4852 7052 8892 9894
0929 2002 3605 5382 7186 9033 9965
0964 2172 3661 5386 7251 9059
1016 2187 3693 5613 7489 9071
1057 2199 3747 5657 7591 9074
1079 2222 4095 5684 7670 9240
1163 2385 4174 5794 7909 9355

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 437575
2nd Prize Rs.7000/- 48961
3rd Prize Rs.3500/-
04651 07676 26028 34808 35510
69165 72211 74596 75626 83379
4th Prize Rs.200/-
0957 1242 1296 1758 5361 6128 6834
7091 7374 8831
5th Prize Rs.100/-
2276 2490 2920 4137 5312 6941 7327
8044 8269 9046
6th Prize Rs.50/-
0249 1679 3329 4784 6621 8597 9346
0479 1738 3776 4933 6729 8636 9371
0630 1804 3813 4952 6779 8658 9437
0682 1878 3934 4982 6999 8722 9514
0939 1879 4073 4988 7135 8784 9599
1021 1983 4123 5334 7149 8785 9658
1114 2023 4142 5458 7257 8840 9786
1119 2273 4388 5599 7297 8907 9794
1129 2393 4389 5613 7445 8928 9843
1197 2631 4418 5651 7481 8931 9927
1246 2654 4439 5683 7596 8965
1294 2767 4503 5757 8193 9111
1317 2902 4535 6174 8460 9288
1421 3053 4587 6448 8467 9295
1659 3288 4725 6561 8491 9301

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 139656
2nd Prize Rs.7000/- 85127
3rd Prize Rs.3500/-
17924 28208 39216 41256 52151
52933 63574 74225 85604 96768
4th Prize Rs.200/-
0193 1052 2709 6391 6653 7144 8644
9067 9238 9431
5th Prize Rs.100/-
3159 5271 5357 5420 6561 7622 7854
8848 9403 9775
6th Prize Rs.50/-
0047 0927 2537 4460 6046 7663 8735
0200 0944 2732 4651 6089 7688 8770
0275 1179 2741 5034 6094 7737 8910
0278 1315 2763 5078 6213 7863 8915
0339 1415 2826 5172 6299 7933 9127
0508 1627 2842 5181 6419 7944 9273
0551 1666 2904 5283 6528 7951 9561
0616 1770 3247 5290 6604 7969 9715
0622 1783 3556 5339 6817 7978 9967
0657 1862 3742 5390 6902 8011 9994
0659 1885 3948 5564 7087 8064
0805 2087 4060 5568 7118 8173
0812 2303 4138 5710 7240 8542
0868 2343 4271 5960 7402 8607
0873 2493 4335 6032 7423 8637

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 351930
2nd Prize Rs.7000/- 49378
3rd Prize Rs.3500/-
16663 27646 38473 49984 51204
62281 73749 84409 84876 95339
4th Prize Rs.200/-
2287 2798 3405 6564 7246 7626 7858
8010 9113 9240
5th Prize Rs.100/-
2600 4370 4382 4741 6244 6534 7004
7502 9401 9742
6th Prize Rs.50/-
0212 1457 3124 4576 5541 7310 8852
0238 1597 3136 4590 5683 7397 8964
0492 1777 3151 4613 5768 7437 9211
0549 1821 3220 4623 5896 7472 9246
0551 1932 3323 4648 6091 7683 9328
0561 1968 3459 4751 6295 7748 9476
0562 2188 3520 4997 6454 8037 9769
0599 2235 3542 4999 6641 8168 9797
0613 2273 3636 5096 6708 8458 9816
0682 2364 3941 5132 6723 8469 9997
0847 2457 3958 5160 6731 8495
0991 2584 4079 5252 6754 8519
1020 2590 4290 5408 7138 8647
1161 2716 4329 5480 7179 8716
1408 2851 4485 5535 7285 8828

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఫిక్కీ అవార్డు

## - ఉపాధి కల్పనలో ఉత్తమ యూనిర్సిటీగా గుర్తింపు



**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్ధవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది. ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఏటా విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంటారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది. వర్సిటీ తరుపున యూనివర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్, క్వాలిటి అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ 2017నుంచి ఏటా విద్యార్థులకు నూరుశాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పర్చడమే పాఠ్యప్రణాళిక, బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది. ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కేరీర్ సర్వీసెస్ డైరెక్టరేట్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**-డాక్టర్ కార్తీక్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ 2022సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల్లడించింది. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రాజేంద్రను ప్రతిష్టాత్మక యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేండ్రంలోని రెసిడెన్సీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడి యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకొని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ పురస్కారం కింద రూ.25వేల నగదు పారితోషికం, మెమోంటో, ప్రశంసాపత్రాన్ని కార్తీక్ రాజేంద్రన్‌కు అందజేశారు.



మాకెన్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న గిడుగు రుద్రరాజు

# ఎపి ఎన్నికలపై ఎఐసిసితో చర్చలు

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాతువార్త' :** ఏఐసిసి కోశాధికారిగా నియమితులైన అజయ్ మాకెన్ గురువారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలకు సంబంధించి పలు వివరాలు తెలుసుకున్నారు. గురువారం గిడుగు రుద్రరాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ పుష్పగుచ్ఛమందించారు. ఈ సందర్భంగా మాకెన్ ఏపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాల్సి వ్యూహాలు, పార్టీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను చర్చించారు.

# వేదోక్తంగా గణపయ్యకు పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో వేంచేసివున్న శ్రీ సిద్ధి, బుద్ధి సమేత గణపతికి గురువారం అర్చకులు వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్ది సందర్భంగా ఆలయ పాత రాజగోపురం వద్ద వున్న శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాది క్రతువులు పూర్తి చేసి, ధూప, దీప, నివేదనలు సమర్పించారు.



**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చక స్వాములు లోక సంక్షేమార్థం సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# కొత్త యేడాదిలో రాష్ట్రంలో 20 సాధారణ, 17 ఐచ్చిక సెలవులు

## - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఏడాది సాధారణ శెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అనుసరించి మొత్తం 20 సాధారణ శెలవులు,17 ఐచ్ఛిక శెలవులు వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతాయి. జనవరి15,16ను సాధారణ శెలవుల జాబితాలో ప్రభుత్వం చేర్చింది. బోగి,అంబేద్కర్ జయంతి ఆదివారం, దుర్గాష్టమి రెండ శనివారం వచ్చినట్లు వివరించింది. ఏప్రిల్ 9ని ఉగాది శెలవుగా ప్రకటించింది. జనవరి 15 మకర సంక్రాంతి,16న కనుమ,26న రిపబ్లిక్‌డే, మార్చి8న మహాశివరాత్రి, మార్చి 25న హోలీ,మార్చి 29న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్9 ఉగాది,ఏప్రిల్11న రంజాన్, ఏప్రిల్17న శ్రీరామనవమి,జూన్17న బక్రీద్,జూలై17న మొహరం, ఆగస్టు15న స్వాతంత్ర్యదినోత్సవం, ఆగస్టు26న కృష్ణాష్టమి, సెప్టెంబరు 7న వినాయకచవితి,సెప్టెంబరు 16న మహ్మమద్ ప్రవక్తి జయంతి,అక్టోబరు2న మహాత్మాగాంధీ జయంతి,అక్టోబరు 11న దుర్గాష్టమి, అక్టోబరు 31 దీపావళి,డిసెంబరు 25న క్రిస్మస్ శెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఐచ్ఛిక శెలవుగా న్యూ ఈయర్స్‌డేగా జనవరి1ని,జనవరి25న హజరత్ ఆలీ జయంతి,ఫిబ్రవరి7న షబ్బీమీరాజ్. ఏప్రిల్1న షాహదాత్ హజరత్ ఆలీ జయంతి,ఏప్రిల్5న జమాతుల్ వేదా,మే 10న బసవజయంతి, మే 23న బుద్ధపూర్ణిమ, జూన్25న ఈద్‌ఈ గదీర్,జూలై7న మోహరం, ఆగస్టు 15న పార్శీ జయంతి.ఆగస్టు 16 వరలక్ష్మి వ్రతం,. అక్టోబర్2న మహాలయ అమావాస్య, అక్టోబరు15న యాజ్‌దాహుమ్ షరీఫ్,నవంబరు15న కార్తీక పౌర్ణమి/గురునానక్ జయంతి, నవంబరు16న హజరత్ సయ్యద్ మహ్మమద్ జయంతి,డిసెంబరు 24న క్రిస్మస్‌ఈవ్,డిసెంబరు216న బాక్సింగ్ డేలను ఐచ్చిక శెలవులుగా ప్రభుత్వం స్పష్టీకరించింది.

# ఎన్నికలొస్తున్నాయనే.. జగన్ ఇపుడు బిసిల జపం

## నాలుగేళ్లులో చేసింది శూన్యం - సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించిన సర్కార్

## వైఎస్సార్సీ పాలనలో ఒక్క బిసి నాయకుడికైనా ప్రాధాన్యం ఉందా?

## మీడియా సమావేశంలో టిడిపి నేత బుద్ధా వెంకన్న ధ్వజం

**అమరావతి, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల పాలనలో జగన్‌రెడ్డి బిసిలకు చేసింది శూన్యమని, ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్ బిసిల జపం మొదలుపెట్టారని టిడిపి మాజీఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. తన భజన చేసే 50మంది బిసిలకు పదవులిస్తే మొత్తం బిసివర్గాన్ని ఉద్ధరించినట్టు కాదని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తడిగుడ్డతో బిసిల గొంతు కోసింది ఎవరయ్యా అంటేచిన్నపిల్లలు కూడ జగన్‌రెడ్డి అని చెబుతారన్నారు.



జగన్ సిఎం అయ్యాక 74 మంది బిసిల్ని దారుణంగా హత్యచేయించి దాదాపు 800మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని వెంకన్న ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి ముమ్మాటికీ బిసిల ద్రోహి అని అన్నారు. సజ్జల బిసిల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బిసిల గురించి వైకాపా అధ్యక్షుడిగా, సిఎంగా జగన్ మాట్లాడాలని అన్నారు. బిసిల గురించి మాట్లాడటానికి ప్రభుత్వంలో, వైకాపాలో సరైన బిసి నాయకుడే లేరా? అనిప్రశ్నించారు. బిసిల సంక్షేమానికి వెచ్చించాల్సిన రూ.75 వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధులను ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.. టిడిపి ప్రభుత్వంలో బిసి ఫెడరేషన్లు, కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3,700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందిస్తే, జగన్‌రెడ్డి 56 ఉత్తుత్తి బిసి కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడ సాయం చేయంది నిజం కాదా? అని అన్నిప్రశ్నించారు. రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టి, తనవర్గం వారిని సామంతరాజులుగా నియమంచి, వారి ద్వారా జగన్ తనదోపిడీని సాగిస్తుంది నిజం కాదా? అని నిలదీశారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక్క జిల్లాలో అయినా ఒక్క బిసి నాయకుడికి తగిన ప్రాధాన్యత, ప్రాముఖ్యం జగన్ పాలనలో ఉందా? అని ప్రశ్నించారు. బిసి మంత్రలు బస్సు యాత్రం అనే దానికంటే బేవర్స్ మంత్రుల బస్సు యాత్ర అంటే సముచితంగా ఉంటుందన్నారు. పేరుకే బిసి మంత్రులని వారికి ఎలాంటి అధికారం, హక్కులు లేవన్నది ప్రజలకు కూడ బాగా తెలుసు అని అన్నారు. బిసిల్లో ఎక్కువ మంది పేదలే అని, వారిలో చాలా మంది పూటగడవటమే కష్టంగా జీవిస్తుంటారని అన్నారు. అలాంటి బిసిల కడుపుపై కొట్టేలా జగన్‌రెడ్డి ఇసుకదోపిడీకి తెరతీశారన్నారు. కల్తీమద్యాన్ని అధిక ధరకు నగదు చెల్లింపులకు అమ్ముతూ బిసల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. టిడిపికి పడే బిసి ఓట్లు తొలగించటానికే కులగణన అంటున్న జగన్: త్వరలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబుతో టిడిపి బిసి నేతలమైన తాము సమావేశమై. ప్రజల్లోకి వెళ్లేలా కార్యచరణ ప్రకటిస్తామన్నారు.. జగన్‌రెడ్డి ఆయనమంత్రులు బస్సుయాత్ర చేసినా బిసిలుఎవరూ వారిని ఆదరించటం లేదన్నారు.. టిడిపి బిసి నేతలమైన తాము ఆటోల్లో వెళితేనే బిసిలు తమను అక్కున చేర్చుకుంటారని అన్నారు. జగన్‌రెడ్డి చేయిస్తానంటున్న కులగణన ముమ్మాటికీ బిసిల మధ్య చిచ్చుపెట్టటానికే అని అన్నారు. తెలుగుదేశానికి పడే బిసిల ఓట్లు తొలగించడానికే జగన్ ఇపుడు కులగణన అంటున్నారన్నారు. బిసిలు ప్రతిరోజు తమ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు..ఓటు లేకుంటే అధికారులకు ఫిర్యాదు చేసి పోరాడైనా ఓటుకార్డుపొందాలన్నారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

ఎపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలన్నా, ప్రజలంతా ఆనందంగా జీవించాలన్నా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగాలన్నా వైఎస్ జగన్మోహనరెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని 9వ సచివాలయం పరిధిలో 19, 20 వార్డులకు సంబంధించి ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆదేశాలతో గురువారం ఏపి నీడ్స్ జగన్ సభ నిర్వహించారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లక్షకుపైగా లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్ఏ ఉదయభాను కృషితో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని, తిరిగి ఉదయభానును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కాగా కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ లాలు, గృహ సారథులు పాల్గొన్నారు. విప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంతో క్షుద్బాధ తీర్చుకున్నారు.

# కోర్టుకు రండి, కొలతలు తీయిస్తాం

## పోలీసు నియామకాల్లో అవకతవకలపై స్పందించిన హైకోర్టు

విజయవాడ, నవంబరు30, ప్రభాతవార్తప్రతినిధి: సబ్ ఇన్స్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు నియామకాల్లో అభ్యర్దుల ఎత్తు కొలతల్లో అవకతవకలు జరిగాయనే అభియోగంపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు స్పందించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఫిర్యాదుదారులందరిని డిసెంబరు4న హైకోర్టుకు రావాలని ఆదేశించింది. ఇప్పటికే ఏపీ హైకోర్టు గత విచారణ సందర్భంలో ఎత్తు కొలత విషయంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై వాస్తవాలను నిర్దారించడానికి పిటిషన్‌దారులను న్యాయస్దానం పరిధిలో మెజర్‌మెంట్లు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఫిర్యాదుదారుల అభియోగం నిరూపణ కాకుంటే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తామని వెల్లడించింది,. ఈ క్రమంలో ఈ కేసులో పిర్యాదుదారుల తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అఫ్‌డవిట్ దాఖలు చేసారు. ఈ పత్రంలో గతంలో రిజర్వ్డ్ సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేసిన వ్యక్తిని కుడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని వివరించారు. అంతే కాకుండా గతంలో హైకోర్టు సమక్షంలో ఎత్తు తీసుకుంటామన్న అంశానికి పిటిషన్‌దారులు సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్దులను 2023లో అనర్హులుగా ప్రకటించిన అంశంపై పలువురు పోలీసు ఉద్యోగాభ్యర్దులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఎస్ఐ పరీక్షా ఫలితాల వెల్లడిపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్ దారులందరిని కొలతల కోసం హైకోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

**ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో ఇసుక తవ్వకాలు జరపొద్దు** ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరపొద్దు అని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ తవ్వకాలను ఆపివేయాలని ఆదేశించింది. ఇసుక తవ్వకాలను నిలువరించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది.

# అల్లూరి జిల్లాలో చెట్టుకు వలకు మధ్య వేలాడిన చిరుత

**అడ్డతీగల, నవంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం..పాపంపేట మధ్య ఓరైతు వరిపొలాన్ని కోతులు నుండి రక్షణకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న చిరుత సమీప చెట్టుకు వ్రేలాడి దృశ్యాన్ని ఓరైతు శుక్రవారం ఉదయం చూసి వెంటనే అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రెవిన్యూ అటవీశాఖ అధికారులు, పోలీసులు సుమారు 130 మంది శ్రమించారు. అప్పటికీ చిరుతను రక్షించడానికి మార్గం కన్పించలేదు. వైజాగ్ జూ నుండి డా.పురుషోత్తం, ప్రత్యేక బృందాలను రప్పించి 11 గంటలు శ్రమించారు. కాని చిరుత చనిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతను ఓరైతు ఉదయం 6గం.లకు చూసి సమాచారం ఇవ్వడంతో రెవిన్యూ, అటవీ, పోలీసులు కాపాడటానికి శ్రమించారు. డిఎఫ్ఓ నరేంద్రన్ పర్యవేక్షణలో సబ్‌డిఎఫ్ఓ రామారావు, అడ్డతీగల రేంజర్ షేహ్వా కృషి చేసారు. రాజమండ్రి, వైజాగ్ అటవీశాఖ అధికారులకు చిరుత పరిస్థితిపై సమాచారం ఇచ్చారు. వైజాగ్ జూ నుండి వచ్చిన వైద్యులు డా.పురుషోత్తం, నలుగురు రెస్క్యూటీమ్ సభ్యులు ప్రణాళిక పద్ధతిలో చిరుతను దూరం నుండి పరిశీలించారు. గన్ ద్వారా చిరుతకు మత్తు మందును ఇచ్చారు. బోనులో బందించిన చిరుతను అరగంట తరువాత పరిశీలించారు. జూ డా.పురుషోత్తం, రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌లు సంయుక్తంగా చిరుతను పరిశీలించి చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. అడ్డతీగల మండల తహాశీల్దారు తాతరావు, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్వో బాలయ్యల సమక్షంలో చిరుత మృతదేహానికి శవపంచనామాను నిర్వహించారు. అనంతరం చిరుత దొరికిన ప్రాంతానికి 40 మీటర్లు దూరంలో చిరుత దేహానికి ధహన సంస్కారాలను నిర్వహించారు.

# తిరుమల సమాచారం

# శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూపుణ్యక్షేత్రం తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అబిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ జరిగింది. లక్షబిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.

కార్తీకమాస విశేషపూజల్లో భాగంగా లక్షకుంకుమార్చన జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# పద్మావతి హృదయాలయంకు రూ.1.51కోట్లు వైద్యపరికరాలు విరాళం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు 1.51కోట్ల రూపాయలు విలువైన వైద్య పరికరాలు కొనుగోలుకు విరాళం అందించారు. బెంగుళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ సిఎండి సిబి అనంతకృష్ణన్ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆధ్వర్యంలోపద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధ్‌రెడ్డితో హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి అనంతకృష్ణన్ మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ అద్భుతమైన సేవలందిస్తోందని, ఎంతోమంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ఆస్పత్రికి అవసరమైన మూడు ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా వర్క్‌స్టేషన్ వెంటిలేటర్స్ విత్ మానిటర్స్ కొనుగోలుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంస్థ హెచ్ఆర్ డైరెక్టర్ ఎబి ప్రధాన్, సీనియర్ మేనేజర్ సామెన్‌చౌదరి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాదు పాల్గొన్నారు.

# తిరుమలలో చంద్రబాబుకు సాదర స్వాగతం

## - నేటి ఉదయం తిరుమలేశుని దర్శనం



**తిరుమల,నవంబర్30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలలోని రచన అతిథిగృహం వద్దకు విచ్చేసిన చంద్రబాబుకు టిటిడి నుండి సాదర స్వాగతం లభించింది. టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. తిరుమల స్థానికులు, అభిమానులు పెద్దసంఖ్యలో అతిధిగృహం వద్దకు చేరుకుని అధినేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శుక్రవారం ఉదయం 7గంటలకు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం ఉదయం 9.30గంటలకు తిరుమలనుండి బయలుదేరి విజయవాడకు వెళతారు. తిరుమలలో ఆయన బసచేసిన ప్రాంతంలో అసాధారణ భద్రత కల్పించారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. అంతకుముందు సాయంత్రం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబుకు పార్టీ నేతలు, అభిమానులు, మాజీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా వర్షాన్ని లెక్క చేయకుండా అభిమానులు, కార్యకర్తలు తిరుపతిలో రోడ్లపై నిరీక్షించి తమ నేతకు స్వాగతం పలికారు. కాగా గురువారం రాత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులు తిరుమల క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత వరాహస్వామి ఆలయం చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గంగమ్మ తల్లి సరిహద్దురాళ్లు పునఃప్రతిష్ఠ

## - 5,6న ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 6వ తేదీన రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా ఏడుగంగమ్మల జాతర నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించి పట్టణంలో ఏడుచోట్ల సరిహద్దు రాళ్ళకు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి సకలశుభాలు చేకూరేలా తెట్టుసరిహద్దు రాళ్ళను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతాకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, బాబుఅగ్రహారం అంకమ్మ తెట్టురాళ్ళ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి బియ్యపు శ్రీవాణి ముఖ్యఅతిధిగా విచ్చేసి తెట్టురాళ్ళకు భూమిపూజ చేశారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 5,6తేదీల్లో ఏడుగంగమ్మల జాతరను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ సరిహద్దులు తెలియజేసి గంగమ్మ తెట్టు రాళ్ళు కొన్ని కాల క్రమేనా శిథిలం కాగా వాటిని పునఃప్రతిష్టించే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏడుగంగమ్మల కమిటీ చేపట్టిందన్నారు. పట్టణంలోని కోర్టు సమీపంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, సరిహద్దురాయి, అలాగే విజ్ఞానగిరి కుమారస్వామి తిప్ప సరిహద్దు, బాబుఅగ్రహారం అంకమ్మ, తెట్టురాయి పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ఏడుగంగమ్మల ఆలయంలో తెట్టురాళ్ళకు విశేషపూజ కార్యక్రమాలును సంప్రదాయ పద్దతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగంగమ్మలను ఏడుచోట్ల ప్రతిష్టించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజూరుబాలసుబ్రమణ్యం, పోలస్వామి స్వర్ణ మూర్తి, షణ్ముగం, శేఖర్, గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కోళ్ళూరుహరనాధ్‌నాయుడు, జలగం కిషోర్‌కుమార్, గిరిప్రసాద్‌గౌడ్, కిరణ్, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త


సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు.

-స్వామి చిన్మయానంద

# ఖరీదైన వ్యాపారంగా ప్రజాస్వామ్యం?

రాజ్యం వీరభోజ్యం అన్నరాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో, టక్కుటమార విద్యలు ఎన్ని అయినాప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా అధికశాతం నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో, వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలో తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఈ ఆరాటపోరాటంలో చట్టం, నిబంధనలను ఖాతరు చేయడంలేదు. అధికారులన్నా, చట్టమన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్నఎన్నికల్లో పట్టుబడుతున్న బంగారం,డబ్బు, చీరలు, తదితర వస్తువులను పరిశీలిస్తే ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవీఇవీ అనికాదు. ఏవి ఇస్తే వారు తమకు ఓటువేస్తారననే తర్జన భర్జనలు చేసి అందిస్తున్నారు. నువ్వెంత ఇస్తే నేనంత ఇస్తా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. అందులోనూ దశలవారీగా డబ్బులు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉన్నాయి. ఇవి ఎవరో ఇచ్చిన సమాచారం మేరకో లేక ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడుతున్నవి మాత్రమే. వారి దృష్టికి రాకుండా జరుగుతున్నవి ఇంతకు వందరెట్లు ఎక్కువగాఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తనిఖీల్లో దాదాపు ఎనిమిదివందల కోట్ల రూపాయల వరకు విలువ చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మూడువందల కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదకద్రవ్యాలు, నగదు పట్టుబడింది. బుధ వారం రాత్రి కూడా భారీగానే డబ్బు పంపిణీ జరిగింది.కొందరు పోలీసు అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు కావడం అత్యంత దురదృష్టకరం. బుధవారం నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. ఇందుకు ప్రధాన కారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడమే. ప్రధానంగా ఈ కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్రజాప్యం ఇలాంటి వారికి ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు యేళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెం డింగులో ఉంటున్నాయి. వాటి తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచకపోవడం వల్ల ఇతర కేసులతో పాటు ఈ కేసులు కూడా పెండింగులో ఉంటున్నాయి. ఈ కేసులన్నీ పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతాయో చెప్పలేని పరిస్థితి.అందుకే 'సత్వర న్యాయం ముగింట న్యాయం'అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయ సంస్కరణలు నేటికీ వాస్తవ రూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కారణమే ఈ వక్ర మార్గానికి దోహదం చేస్తున్నది. రాజకీయాల పట్ల ఏహ్యాభావం ఏర్పడుతున్నది. విద్యావంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్ది దేశాన్ని పురోగాభివృద్ధివైపు నడిపించాల్సిన వారిపై ఈ భావం నెలకొనడం సమాజానికి ఏమాత్రం మంచిదికాదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగేవి. అక్కడి నుంచి నాయకుడు ఉద్భవించేవాడు. విద్యాసమస్య లేకాక సాధారణ పౌరులసమస్యలకు కూడా ఆనాటివిద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. ప్రజా సమస్యలపై విద్యార్థిసంఘాలకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థి నాయకులు నిర్వహించిందే. మొత్తంమీద ఎన్నికలు జరుగుతున్న తీరుచూస్తే ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. అంగ, ఆర్థికబలం ఉన్నవారి గుత్తసొత్తుగా రూపు దాల్చుకుంటున్నది. మూటలకొద్దీ నల్లధనం, సంచుల కొద్దీమద్యం, మాదకద్రవ్యాలు సరఫరా చేయగలిగినవారే ఎన్నికలకు అర్హులనే అభిప్రాయం బలపడుతున్నది. దశాబ్దాల తరబడి పార్టీ సేవలో కాలంగడిపిన సామాన్య కార్యకర్తలు ఈ పోటీలకు దూరమైపోతున్నారు. దాదాపు అన్ని పార్టీల్లో ఇదేధోరణి పెరిగిపోతున్నది.కులం,డబ్బుతోపాటు నేరచరిత కలిగినవారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీల్లోకి స్వాగతం పలుకుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బు తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండాఆదర్శవిధానాలు, నీతినిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి.గెలుపుగుర్రాల కోసమే పార్టీలు అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా, మరెన్ని తప్పులకు పాల్పడి అయినా విజయందక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి.తాము చేసినతప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్న కొందరు రాజకీయ నేతల చర్యలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్ప డుతున్నాయి.ఈపరిస్థితి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. దీనికి పరిష్కారం ప్రజాచైతన్యం ఒక్కటే.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

# ప్రజావాక్కు



## సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

ఉత్తరాఖండ్‌లో హైవే నిర్మాణంలో భాగంగా నిర్మితమవుతున్న సిల్క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం. 17 రోజుల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించినరెస్క్యూ టీమ్స్‌కు అభినందనలు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ,రాష్ట్రశాఖ, ఇతరసంబంధిత శాఖలు చక్కటి సమన్వయంతో పనిచేశాయి.అయితే అడుగడుగునా ఊహించని అవాంతరాలు,యంత్రపరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి. ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి, వారికి నిరంతరాయంగా ఆహారం, నీరు సరఫరా చేయగలగడంతో సహాయ చర్యల విజయంపై ఆశలు నిలిచాయి. పలు మార్లుఆశనిరాశల మధ్య ఊగిసలాట,అవసరానికి అనుగుణంగా మార్చుతూపోయే ప్రణాళికలు, వాటి విజయాలు, వైఫల్యాలు ఉత్కంఠభరితంగా మారాయి. ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వృత్తిపరంగా ఆదుకోవాలి

ప్రభుత్వాలు ఇచ్చే ప్యాకేజీలవల్ల ప్రయోజనంలేదు. ఇచ్చిన రోజే డబ్బుని ఖర్చుచేసేస్తారు. ప్రతిఇంటికి కనీసం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమిస్తే ఆర్థిక భద్రతఉంటుంది. ఆ కుటుంబానికి ఆసరా ఉంటుంది. జాగ్రత్తగాఖర్చు చేస్తూ పొదుపు చేసినట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తు బాగుంటుంది. రైతు భరోసా, ఆటో భరోసా వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. చేతివృత్తుల వారికి డబ్బులు ఇవ్వకుండా కిట్‌లు ప్రభుత్వం ఇవ్వాలి. గంగపుత్రులకు వలలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా వృత్తిపరంగా అందించాలి.

-కిశోర్‌కుమార్, విశాఖజిల్లా

## ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డుల జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింపచేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా వర్తింప చేయాలి. ఆదర్శపాఠశాలల సిబ్బంది కూడా ఒక రకంగా ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపబడతారు.

- పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

## పర్యావరణంపై దృష్టి సారించాలి

తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు పర్యావరణ రహితంగా ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను పరిష్కరించే విధాన పత్రాలుగా కాక, వివిధ సామాజిక అస్తిత్వాల కోరికల చిట్టాకు సంబంధించిన వాగ్దాన ప్రకటనలుగా ఉన్నాయి.ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని పర్యావరణ సంక్షోభం చుట్టుముట్టిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అమలు చేయవలసిన పర్యావరణహిత వ్యవసాయ, పారిశ్రామికవిధానాలపై ఏఒక్క రాజకీయ పార్టీఎన్నికల ప్రణాళికలో దృష్టి కేంద్రీకరించ లేదు. ఓట్లకోసం తక్షణం లబ్ధి చేకూర్చే పింఛన్‌లు ఇస్తామంటూ వాటిని పెంచుతామంటూ అన్ని పార్టీలు పోటాపోటీగా వాగ్దానాలు చేశాయి. మొక్కలు నాటి అడవులను 50 శాతానికి పెంచుతామని ఏఒక్కనాయకుడు చెప్పడంలేదు.వాతావరణ మార్పులకారణంగా తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఎన్నికల సమయంలో ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ వాగ్దానం చేయలేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## వంతెనలు నిర్మించాలి

చాలా కల్వర్టులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాలా గ్రామాలకు వెళ్లే రహదారులపై ఉన్న కల్వర్టులపై రక్షణ గోడలు లేవు. కల్వర్టులపై రక్షణ గోడలు లేని కారణంగా ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి.ప్రజాసంక్షేమం కొరకుఎన్నో పథకాలు పెడుతున్న ప్రభుత్వం ప్రమాదాల భారీనపడుతున్న కల్వర్ట్‌లపై వంతెనలు నిర్మించాలి. ఎక్కడెక్కడ కల్వర్టులపై రక్షణ గోడలు అవసరమో అక్కడ సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తీసుకొని అవి నిర్మితం కావడానికి నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.

-బి.మధుసూదన్, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రేపటి ఉజ్వల భవితవైపు దిశానిర్దేశం

*జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.*



ప్రధాని నరేంద్రమోడీ

భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. వసుదైక కుటుంబం అంటే ' ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పునరంకితమవుతూ పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. మనం నిరుడు ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచ బహుముఖ సవాళ్లతో సతమతం అవుతోంది. ఆ మేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుం కొవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరుగుతున్న వాతావరణ మార్పుసమస్యలు, ఆర్థిక,అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్పర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జిడిపి కేంద్రక ప్రగతి నుంచి మానవ కేంద్రక పురోగమనం వైపు మళ్లాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. మన మధ్య విభజన తెస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏదిఏకం చేయగలదో దానిగురించి గుర్తు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతిమంగా అంతర్జాతీయ చర్చలు పరిణామశీలమై కొందరి స్వార్థానికి కాకుండా అందరి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయక తప్పలేదు. అయితే ఇందుకోసం ముఖ్యంగా చేయాల్సిందల్లా బహుపాక్షికతలో మూలాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానమేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి.అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం (ఎన్డీఎల్డీ)ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీనత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వతసభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదికమీదకు చేర్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు, అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీలవైఖరి ప్రోత్సహించింది. ఇక దక్షిణార్థగోళం దేశాల గళం పేరిట భారతదేశం తొలిసారిరెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోదయానికి శుభారంభం పలికింది. ఈ విధంగా దక్షిణార్థగోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతిలోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధమాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారతదేశీయ విధాన ఉత్తేజాన్ని జి20కి వ్యాపింపచేసింది.ఆ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజాధ్యక్షతగా రూపొందింది. ఈ మేరకు ప్రజాభాగస్వామ్యం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140కోట్ల మంది పౌరులకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది.అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృతప్రగతి లక్ష్యాలవైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందించింది. ఇది సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతోపాటు ఆరోగ్యం,విద్య,లింగ, సమానత్వం,పర్యావరణ సమతౌల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది.




ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపాయాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసులు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొనవచ్చు. ఈ భాండాగారంలో 16దేశాల నుంచి 50కిపైగా దేశాలు 'డిపిఐ'లున్నాయి. సమగ్రాభివృద్ధి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా దక్షిణార్థగోళ దేశాలు వీటిని అనుసరించడమేకాక తమదైన 'డిపిఐ'ల నిర్మాణం,వినియోగం కోసం ఈ భాండాగారాన్ని చక్కగా వాడుకోవాలి. మన ఏకైక భూగోళం కోసం తక్షణ,శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్టాత్మక, సమగ్రమైన లక్ష్యాలను అనుసరిస్తున్నాం.భూగోళ పరిరక్షణ,పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఎలాగో 'ఎన్డీఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి-పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళహిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచిస్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రతిష్టాత్మక రీతిలో మూడురెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే సుస్థిర జీవనం కోసం జీవనశైలి (లైఫ్) వంటివాటి ద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఉత్తరార్థగోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతోపాటుసాంకేతిక చేయూతను కోరడంద్వారా వాతావరణ న్యాయం-సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా ఎన్డీఎల్డీ నొక్కి చెప్పింది. కాగా అభివృద్ధికి ఆర్థికచేయూత పరిమాణంలో తొలిసారిగా ఆశించిన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎస్డీసీ)ను సాధించడానికి 5.9ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది.భారీస్థాయిలో నిధులసమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20సుస్పష్టం చేసింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలన్న డిమాండ్ విషయంలోనూ భారత్ ప్రముఖపాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఐరాస భద్రతామండలి వంటిప్రధానాంగాల పునర్నిర్మాణం మరింత సమాన ప్రపంచక్రమాన్ని నిర్ధారిస్తుంది.న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం లింగసమానత్వానికి పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే యేడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు-2023 ద్వారా పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒకవంతు స్థానాలను మహిళలకు కేటాయించడంద్వారా మహిళాచోదక ప్రగతిపై భారత్‌నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, ప్రతిష్టాత్మక వాతావరణ కార్యాచరణపై దృష్టిసారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్నిటా పరస్పర సహకార స్ఫూర్తిని ఎన్డీఎల్డీ చాటిచెప్పింది.మన అధ్యక్షత సమయంలో జి20 ద్వారా 87నిర్ణయాలుతీసుకోవడంతోపాటు 118పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం.మునుపటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక-రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి-ప్రగతిపైవాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకుభారత్ నాయకత్వం వహించింది.ఉగ్రవాదం,విచక్షణరహితంగా పౌరుల ప్రాణాలు తీయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేసింది. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడదను నిర్మూలించడం సాధ్యమని స్పష్టంచేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి.ఆమేరకు ఇది యుద్ధయుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడంనాకెంతో సంతోషం కలిగిస్తోంది.ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్నిమరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది.అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది.ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం. సంభోగాలవల్ల, రక్త మార్పిడి వల్ల,తల్లినుండి బిడ్డకు,కలుషిత సిరంజిలవల్ల ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు.కాని శక్తివంతమైన మందులు,ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి అను వైరస్ వలన వస్తుంది.ఎయిడ్స్ ఏది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్యాకారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది.హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు.అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధకశక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతులెవరికీ రావు.జ్వరం,నోటిపూత,చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం,గ్రంథులవాపు, మొదలైనవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరుతాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడంవల్లో,కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు.హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటి లోపల జీవించగలుగుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు.దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండా ఓ మనిషి 10-15 యేళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలివారంలోకనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తినితగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువస్థాయిలో ఉంటుందని, రక్తపరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు. ●

# ప్రాణాలను హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు

డి.జె.మోహన్

ఒకదేశం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థకీలకభాగాన్ని పోషిస్తుంది. సువిశాలమైన భారతదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర,గ్రామీణ రహదారులు గుండా జరుగుతుంది. మనదేశంలో అన్నిరహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85 శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఇటీవల జాతీయ రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారు 2022 సంవత్సరానికి గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. దీనిప్రకారం జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1శాతం) రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8 శాతం) ఇతర రహదారులు 60.58 లక్షల కి.మీ (95.1శాతం) పొడవు కలిగి ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్ల ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,990 రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహదారులలో 2,05,633) 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038,రాష్ట్ర రహదారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాల పాలయ్యారు.(జాతీయ రహదారులపై 44,352, రాష్ట్ర రహదారులలో1,06,485 ఇతర రహదారులలో 1,92,529) అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డుప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరుసగా 11.9 శాతం, 9.4 శాతం,15.3 శాతంగాఉంది. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలలో 10 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486 (18.10శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3 ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది33.5కి పెరిగింది. 100ప్రమాదాల్లో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సంవత్సరంలో 37.3గా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85),బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5కంటే తక్కువగానే ఉంది.దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్,రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తంమీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5 మంది,1980సం॥లో 53.10 మంది, 1990సం॥లో 28.20 మంది, 2000 సం॥లో



16.2మంది, 2010 సం॥లో 10.50 మంది చనిపోగా 2020 సం॥లో వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుతున్నాయి. 31 మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం కార్లు, జీపులు, టాక్సీలు 13.4 శాతం ఇతర వాహనాలు 6.9 శాతం సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం,బస్సులు 0.7శాతం వాటాలు కలిగిఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం), ఉత్తరప్రదేశ్ 14990 (9.9శాతం) మధ్యప్రదేశ్ 13,860 (9.1శాతం) కర్ణాటక 13,384 (8.8శాతం) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లోఆంధ్రప్రదేశ్ 8650(5.7శాతం) తెలంగాణా 7505 (4.9శాతం)తో వరుసగా ఏడు,ఎనిమిది స్థానాల్లోఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. దీనవలన 2022 సం॥లో 72.3శాతం ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు.72.8 శాతం మంది గాయాలపాలయ్యారు. తరువాత కారణాలతో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్‌రూట్లలో వెళ్లడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం,అర్థరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారు డ్రైవింగ్ చేయడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతోపాటుగా స్పీడ్‌బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది.సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతోనష్టం వాటిల్లుతుంది.అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు,కార్లలో ప్రయాణం చేయువారు సీటుబెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్‌మీద తెలుపు రంగు, రేడియం ఎరుపురంగు చారలు ఉండేటట్లు చూడాలి. అవసరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరి మానాతోపాలుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యజమానులపైనా జరిమానాతోపాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. ●

## కుష్టు రోగులకి ఎంసిఆర్ చెప్పులు పంపిణీ



కొత్తవలస, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక వియ్యంపేటలో వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి పరిధిలో పది మందికి మైక్రో సెల్యులర్ రిబ్బన్ చెప్పులు పంపిణీ చేసినట్లు నోడల్ పర్సన్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. తుమ్మికాపల్లి, వీరభద్రపురం, సీతంపేట, ఉత్తరావల్లి, కర్రిచిన్నయ్యపాలెం, రామలింగాపురం రోగులకు పంపిణీ చేశారు. కుష్టు రోగులను వివక్ష లేకుండా చూడాలని తెలిపారు. స్పర్శ లేకుండా శరీరంపై మచ్చలు, నరాలు డామేజ్ ఉన్న రోగులకు శీతాకాలంలో పండ్లు పడకుండా, వేడి వస్తువులు పట్టుకున్నప్పుడు, ముళ్ళు, రాళ్లు గుచ్చుకోకుండా ఎంసిఆర్ చెప్పులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరరావు, జ్యోతి, సత్యవతి, తులసీలక్ష్మి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ పార్వతీపురం : టీడీపీ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర



పార్వతీపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

గుడ్‌మార్నింగ్ పార్వతీపురం అంటూ టీడీపీ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర తెల్లవారుజామున ప్రజలను పలకరిస్తూ వారితో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నారు. గురువారం నాడు విజయ్‌చంద్ర ఉదయాన్నే వాకర్స్‌ని పలకరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ, బాబు సూపర్‌సిక్స్ మేనిఫెస్టో క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ రాబోయే 2024 ఎలక్షన్లో రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేద్దామని తమ సమస్యలకు అదే పరిష్కారమనానరు. రాష్ట్ర ప్రజలందరూ ఓటే ఆయుధంగా వేసే చంద్రబాబునాయుడు ముఖ్యమంరతి చేద్దామని ముఖ్యంగా వైసిపి నాలుగు సంవత్సరాలు పాలించి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. బోనెల విజయ్‌చంద్ర, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ద్వారపురెడ్డి శ్రీదేవి, బార్నాల సీతారం, మజ్జి వెంకటేష్, గరిమెల్లి బాను ప్రసాద్, గంటిరెడ్డి రవికుమార్, కోలా మధుసూదనరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ కార్యక్రమం



రామభద్రపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

మేజర్‌పంచాయతీగా రామభద్రపురం పంచాయతీలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీకాకుళం నియోజకవర్గం పరిశీలకుడు చింతల రామకృష్ణ అధ్యక్షతన మండలాధ్యక్షులు కరణం విజయబాస్కర రావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి మహిళలు, పురుషులకు ముందు జరుగుతున్న పథకాలను గురించి వివరించారు. అందుకే చంద్రబాబునాయుడుని మనం గెలిపించుకోవాలన్నారు. ప్రెసిడెంట్ రవ్వా ఈశ్వరరావు, ఎంపిటిసి చిన్నంనాయుడు, బెవర సీతారాం అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులపై కేసులు పెడతా : డిప్యూటీ సీఎం

సాలూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



తాడు బొంగరం లేనప్పుడు కోర్టు కేసులు పెట్టి పోరాడనని, ఇప్పుడు గిరిజన మంత్రిగా డిప్యూటీ సీఎంగా ఉన్నానని ప్రభుత్వంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి, నాపైన తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్న టీడీపీ నాయకులపై సివిల్ క్రిమినల్ కేసులు పెట్టి నేనేమిటో చూపెడతానని పీడిక రాజన్నదొర తెలుగుదేశం పార్టీ అండ్ కో పై నిప్పులు చెరిగారు. గురువారం ఉదయం పట్టణ మునిసపాల్ కార్యాలయం ఆరవణలో జగనన్న సంపూర్ణ దళిత భూ హక్కు పథకం కార్యక్రమం ఎస్సీ కార్పొరేషన్ ఈవో రాధాకుమారి ఆధ్వర్యంలో జరపగా విశిష్ట ముఖ్యఅతిథిగా పీడీక రాజన్నదొర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2014నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేసిందో లిస్టు రాసి చూపెట్టాలని, ఇప్పుడు వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ళ పాలనలో ఏ అభివృద్ధి చేసిందో లిస్టు రాసి చూపెడతానని టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై తప్పుడు వాఖ్యాలు చేసి బురద జల్లుతున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టిపైన తప్పుడు కథనాలు రాస్తున్న పత్రిక విలేకర్లపైన వివిల్, అట్రాసిటీ కేసులు పెడతానని హెచ్చరించారు. అలాగే ఎవరు చెప్పిన వదిలే ప్రసక్తే లేదని ఎంతో అభివృద్ధి చేస్తున్న మా ప్రభుత్వంపై ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీ పార్టీ నాయకులు సిగ్గు లేదని దమ్ముంటే డిబేట్‌కి రావాలని చాలెంజ చేశారు.

**అర్హులైన దళితులకు పట్టాలు పంపిణీ ...**

సాలూరు పట్టణ రూరల్‌కు చెందిన 83 మంది దళిత మహిళా లబ్ధిదారులకు పూర్తి భూహక్కు కల్పించే రిజిస్ట్రేషన్, తనకా పత్రాల పట్టాలను పీడిక రాజన్నదొర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇక నుంచి భూమి తాలూకా సర్వహక్కులు పట్టాదారులకు చెందుతుందని, తండ్రి రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్‌రెడ్డి దళిత పక్షపాతి అని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ దీప్తి, అప్పలనాయుడు, ఈశ్వరరావు, సూరిబాబు, దండి అనంతకుమారి, శ్రీను, వైసిపి పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసిన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలి



దత్తిరాజేరు, నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు వైసిపికి ఓటేసి గెలిపించాలని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు కోరారు. కృష్ణాపురం సచివాలయం ఎదుట ఆంధ్రరాష్ట్రానికి జగనే కావాలని అనే కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. పిఎస్ఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసిపి జెండా అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరిగిందన్నారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ప్రజలందరికీ అందించిన ఘన ముఖ్యమంత్రిదేన్నారు. వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, టెలికం బోర్డు డైరెక్టర చిరంజీవి, ఈవోపిఆర్‌డి వాణిశ్రీ, చుక్క మురళీ కార్యదర్శి శివరామకృష్ణ, సర్పంచ్ వెంకటరమణ సత్యనారాయణ సింహచలం పాల్గొన్నారు.

## డేటా ఇంజనీరింగ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ బ్లాక్ ప్రారంభం



విజయనగరం అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త

ఎంవిజిఆర్ క్యాంపెస్‌లో డేటా ఇంజనీరింగ్ కొత్త అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు బ్లాక్‌ని మన్సాస్ చైర్మన్ పూసపాటి అశోకగజపతిరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కోర్సులను ప్రవేశపెట్టిన కొద్ది నెలల్లోనే, ఎంవిజిఆర్ ద్వారా కొత్త డిపార్ట్‌మెంటు భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి ప్రపంచంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరికరాలను పర్యవేక్షించానికి, నియంత్రించడానికి యాక్సెస్ సౌలభ్యం కోసం ప్రతిదీ ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేయబడిందన్నారు. కొత్త డేటా ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిజెన్సీ, మేషేన్ లెర్నింగ్, లాట్, సైబర్ సెక్యూరిటీతో బ్లాక్ చైన్ అనే మూడు కోర్సులు, విదేశాలలో కూడా మెరుగైన కెరీర్ కళాశాలను పొందడానికి విద్యార్థులకు కూడా సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.ఎల్.రాజు, కరస్పాండెంట్ మన్సాస్ పి.సీతారామరాజు, డైరెక్టర ఆర్.రమేష్, ప్రిన్సిపాల్ వై.ఎం.సి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఆల్ డిన్స్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సాగు భూములకు సంపూర్ణ హక్కులు అందజేత

బొబ్బిలి, నవంబర్ 30, ప్రభాతవార్త




దళితుల సాగుచేస్తున్న భూములకు సంపూర్ణ హక్కులు కల్పించడంలో వైఎస్ఆర్ ప్రభుత్వం వళ్ళే సాధ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలియ జేసారు. గురువారం బొబ్బిలి మండలం అలజంగి గ్రామంలో నిర్వహించిన భూమి హక్కు పత్రాలు పం పిణీ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్‌డిఒ ఆది మూలం సాయిశ్రీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గంలో ఎక్కవ మంది ధళితులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆధ్వర్యంలో గతంలో మంజూరి చేసిన భూములకు ఇప్పుడు వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చి భూమి పై పూర్తిస్థాయిలో భూమి హక్కు కల్పించిందని అన్నారు. ఇక నుంచి భూమి హక్కు కలిగి ఉంటారని అన్నారు. 216 మందికి 178.46 ఎకరాలు భూమి అందజేసామని అన్నారు.తనఖా పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి వారనిభూములపై ఉన్న ఆంక్షలను తొగించారు. 22(ఎ) జాబితానుంచి విడుదల చేయడమైయిందని అన్నారు.వీరికి శ్వాతంగా భూమి హక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈసమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నేను ఈభూములను అందజేయిడా నికి కృషి చేసాను. ఇప్పు వైఎస్ఆర్ జగన్‌మోహనరెడ్డి సెడ్యూల్ కులాల అభి వృద్దిని కాంక్షించి భూహక్కు కల్పించడం ఎంతో ఆనంద దాయకంగా ఉందని అన్నారు. నాలుగు మండలాకు చెందిన అధికార్లు, ప్రజా పత్రినిధులు, బొబ్బిలి ఎంపిప శంబంగిలక్ష్మి,శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఈడీ ఎస్సీకార్పోరేషన్ ఎం సుధారాణి, బొబ్బిలి తాహశీల్దార్ డోల రాజేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి ప్రదాతను మరోసారి దీవించండి : ఎంపీపీ బి.ప్రమీల



పాచిపెంట, నవంబర్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి దీవించాలని ఎంపిపి బి.ప్రమీల అన్నారు. మండలంలోని కేసలి సచివాలయం పరిధిలో గురువారం స్థానిక సర్పంచ్ ప్రతినిది సత్తారపు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన వైనీడ్స్ ఏపీ జగన్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపిపి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి నిరంతరం ప్రక్రియలా కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. అదేవిధంగా నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుడపడుతున్న ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర మరోసారి ఎమ్మెల్యేగా అత్యంత మెజారిటీతో గెలిపించాలన్నారు. 2024లో ప్రజలకు మంచి చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేసిన చంద్రబాబునాయుడుకి మధ్య యుద్ధం జరుగుతుందని ఈ యుద్ధంలో మనమంతా మంచి వైపు నిలబడాలన్నారు. అనంతరం జగనన్న మా భవిష్యత్, జగన్ ఎందుకు కావాలి ఆంధ్రకు బ్రోచర్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కోరిపల్లి రవీంద్రనాధ్, ఎస్.సి సెల్ నాయకులు పి.పాపారావు, సచివాలయ కన్వీనర్ మోహనరావు, కేసలి ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

## ఎస్.కోట ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తున్న వబ్బిన




శృంగవరపుకోట, నవంబర్ 30, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర ఒటల జనసేన పార్టీ నుంచి ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు సమాచారం. ఇటీవల వబ్బిన సత్యనారాయణకు పార్టీ అదిస్టానం ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసిందే. దీంతో వబ్బిన కూడా ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు ప్రస్తుతం టీడీపీ పార్టీ విషయానికొస్తే ఎస్.కోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఇద్దరు పోటీ పడుతున్నారు. ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి , మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణల ఇద్దరూ ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. ఇద్దరూ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఇక టీడీపీ జనసేన పార్టీల పొత్తులలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో ఇటు టీడీపీ నుంచి కోళ్ళ, గొంపకృష్ణలతో పాటు అటు జనసేన పార్టీ నుంచి వబ్బిన సత్యనారాయణ కూడా ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మరి విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఎస్.కోట నియోజకవర్గం కూడా ఉంది. ఇక ఏడు నియోజకవర్గాల్లో గాజువాక, బీమిలి, ఎస్.కోట ఊడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనేసేనపార్టీకి ఎమ్మెల్యే టిక్కెట్లును కేటాయించాలని కోరుతున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ అదే జరిగితే ఎస్.కోట నియోజకవర్గంలో జనసేనపార్టీకి టిక్కెట్‌ను కేటాయిస్తే ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన స్యనారాయణకు ఎమ్మెల్యే టిక్కెట్ దక్కే అవకాశం కల్పిసు ంది. మరి ప్రసు తం టిడిపి, జనసేన పార్టీ పొత్తులతో భాగంగా రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజవర్గంలో ఇరు పార్టీలలో ఏ పార్టీకి ఎమ్మెల్యే టిక్కెట్‌ను కేటాయిస్తారో ముందు ఆయా పార్టీల అధినేతలు ఖరారు చేయాల్సి ఉంటుంది. అంతవరకు ఎమ్మెల్యే టిక్కెట్లను ఆశిస్తున్న ఆశావాహులు వేచి చూడాల్సిందే.

## మిల్లు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శిగా బేతా అప్పారావు

### సర్వ సభ్య సమావేశంలో బాధ్యతల స్వీకరణ



నెల్లిమర్ల, నవంబర్ 30, ప్రభాతవార్త

నెల్లిమర్ల జూట్ మిల్లు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన బేతా అప్పారావు గురువారం పదవీ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. మిల్లు ప్రధాన గేటు వద్ద ఉదయం జరిగిన కార్మికుల సర్వసభ్య సమావేశంలో అప్పారావు కార్మికుల సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు.ఇంతకు ముందు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన మద్దిల వెంకటరమణ పదవీ విరమణ చేయగా, ఆ పదవిలో అప్పారావును గత జూలైలోనే ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకటగోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, యూనియన్ ప్రతినిధులు అప్పారావుకు పూలదండలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శి అప్పారావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక నెల్లిమర్ల జూట్‌మిల్లు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రధానంగా ఆర్థిక చెల్లింపులకు సంబంధించిన సమస్యలపై దృష్టిసారిస్తానని అన్నారు.ఈ సభలో సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో తాము రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. పదవీ విరమణ చేసిన 150 మంది కార్మికులకు సంబంధించి గ్రాట్యుటీ సమస్య పరిష్కరించామని వెల్లడించారు. అలాగే మరో 150 మందికి పిఎఫ్ సమస్య పరిష్కారం చేశామని అన్నారు. సర్వీసులో ఉన్న కార్మికులకు సంబంధించి యాజమాన్యంతో ప్రస్తుత పిఎఫ్ వాయిదాలతో పాటు గతంలో బకాయి పడిన పిఎఫ్ సొమ్మును యాజమాన్యంతో కట్టిస్తున్నామని వివరించారు. 2016 ఏప్రిల్ కు ముందు పదవీ విరమణ చేసిన కార్మికులకు అందరికీ పిఎఫ్, గ్రాట్యుటీ చెల్లింపులు పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసిన కార్మికులకు నెలకు 40 మందికి పిఎఫ్, గ్రాట్యుటీ చెల్లింపులు జరిగేలా యాజమాన్యం తో మాట్లాడి చర్యలు చేపట్టామని వెంకట గోవిందరావు వెల్లడించారు, ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణతో పాటు ఉపాధ్యక్షుడు రెడ్డి సన్యాసినాయుడు, ఇఎస్ఐ మెంబరు ధవళ రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శతశాతం హామీలను అమలు చేశాం : కోలగట్ల

విజయనగరం అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త



శతశాతం హామీలను అమలు చేయడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని రాష్ట్ర శాసనసభ డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని దుప్పాడ గ్రామంలో కొత్తగా నిర్మించిన సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జనవరి నెల నుంచి అవ్వా తాతలకు ఇచ్చే పెన్షన్ మూడు వేలు అవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు, నాలుగో విడత వైఎస్సార్ అసరా, వైఎస్సా ఆర్ చేయూత ద్వారా ఖాతాల్లో డబ్బును జమ చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందాలన్న ప్రజలంతా ముఖ్యమంత్రి అండగా నిలవాలన్నారు. పట్టణంలో ప్రదాన రోడ్లును విస్తరించి, లైటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశామని, జంక్షన్‌లలో అభివృది చేశామని చెప్పారు. వీటిపై మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు మాటలను ఖండించారు. సుదర్ఘీకాలంగా విజయనగరం ప్రాంత ప్రజలకు అశోక్‌గజపతిరాజుకు అధికారాన్ని ఇచ్చినప్పటికీ ఆయన ప్రాంతాన్ని, జిల్లాను గాని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సకారం చేస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు. గ్రామంలో వలంటీర్, సచివాలయ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చి నేరుగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అవినీతి రహితంగా నేరుగా ప్రజలకే అందుతున్నాయన్నారు. మాజీ డిసిఎంఎస్ అధ్యక్షుడు కె.వి సూర్యనారాయణరాజు (పులిరాజు); ఎంపిపి మామిడి అప్పలనాయుడు, జడ్పీటీసీ కెల్ల శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ నడిపేన శశిబార్గవి, ఎంపిడిఒ గంటా వెంకటరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్ముశ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## మహాకవి గురజాడకు ఘన నివాళి



విజయనగరం అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త

మహాకవి గురజాడ అప్పారావు వర్థంతి సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ముందుగా కవులు, కళాకారులు, పట్టణ ప్రముఖులు మహాకవి స్వగృహంలో ఆయన విగ్రహానికి పూలామాలలు వేశారు. గురజాడ వాడిన వస్తువులతో గురజాడ కాంస్య విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మహాకవి రాసిన దేశభక్తి గేయాలను విద్యార్థులు ఆలపించారు. గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురజాడ ఉత్తమ కవితా పురస్కార గ్రహీతలకు ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురజాడ సాంస్కృతికసమాఖ్య అధ్యక్షులు పి.వి నర్సింహరాజు, ప్రదాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్, కోశాధికారి డాక్టర్ ఎ.గోపాలరావు, గురజాడ కుటుంబీకులు వెంకటేశ్వరప్రసాద్, ఇందిర, లలిత, గ్రంథాలయ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, డాక్టర్ జక్కు రామకృష్ణ, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## బారమనిలో బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారంటీ

కురుపాం, నవంబర్ 30, ప్రభాతవార్త




కురుపాం మండల గుజ్జవాయి పంచాయతీ భారమనిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## మహాకవి... మన్నించు



విజయనగరం, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి

మహాకవి గురజాడను పాలకులు, అధికారులు చిన్న చూపు చూశారు. సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా ఆయన గురించి వేదికల మీద ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయన వర్ధంతిని విస్మరించారు. కనీసం ఆయనకు ఓ దండేసి దణ్ణం పెడతా మన్న ఆలోచన కూడా రాలేదు. సరికదా, ఆఖరికి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వైపు గానీ ఆయన విగ్రహం వైపు గానీ కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. సాహితీవేత్తలు, గురజాడ అభిమానులు, కవులు, మేథావులు మాత్రం ఆయన నివాసంలో ఘనంగా నివాళులు అర్పించారు. పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చిన్న పిల్లలైనా పెద్ద మనసుతో గురజాడ గేయాలను ఆలపించి ఆయన్ను స్మరించుకున్నారు. కానీ నగర పాలక సంస్థకు చెందిన ప్రజా ప్రతినిధుల నుంచి గానీ జిల్లా అధికారుల నుంచి గానీ ఆ మహాకవి గురజాడ కనీసం ఓ దండకి కూడా నోచుకోలేకపోయారు. రాజకీయ కార్యక్రమాలకు, అధికారిక సమావేశాలకు గంటల తరబడి సమయం వెచ్చించే పెద్ద పెద్ద మాటలు చెప్పే బడా నేతలు కూడా ఓ గంట సేపు మహాకవి కోసం కేటాయించలేకపోయారు. నివాళి అర్పించలేకపోయారు. బహుశా ఇలాంటి సంఘటనలు, సన్నివేశాలను ఆ మహాకవి ముందేఊహించారేమో..! అందుకే, ఒట్టి మాటలు కట్టి పెట్టు..గట్టి మేలు తలపెట్టవోయ్..అన్నారేమో..!.

## మార్కొండపుట్టిలో వైసీపీ నీడ్స్ జగన్

మక్కువ, నవంబర్ 30, ప్రభాతవార్త



మార్కొండపుట్టి సచివాలయం పరిధిలో గురువారం వై.ఎ.పి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మక్కువ మండల వైఎస్సార్‌సిపి నాయకులు మావుడి రంగునాయుడు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమానికి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పది ఇళ్లకు వెళ్లే జగన్ ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలని, గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లిక రామలమ్మ, ఎంపిటిసి బాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ శ్రీరాములునాయుడు, నోడల్ అధికారి దేవకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



మెంటాడ, నవంబర్ 30, ప్రభాతవార్త

మైదాన ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు వైద్య సేవలు అందించి వారికి భరోసా కల్పించాలని దృఢ సంకల్పంతో పోలీస్‌శాఖ ముందుడుగు వేసే వైద్య సేవలు అదించడంలో ముందున్నారు. మండలంలోని కొండ లింగాలవలస పంచాయతీ పరిధిలో గల సవరవిల్లి గిరిజన గ్రామంలో గ్రామ సర్పంచ్ పాడి వరహలమ్మ మాజీ సర్పంచ్ సిరిపురం నాగమణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ పాల్గొని ప్రారంభించారు. గిరిజనులకు చక్కని వైద్య సేవలు అందించాలని ఆ దిశగా పోలీశాఖ యంత్రాంగం ముందుకు వచ్చిందని గిరిజనులు రోగాలు నుంచి విముక్తి పొందేందుకు ఈ మెగా వైద్యశిబిరం ఎంతగానో దోహపడుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన ఉచిత వైద్యం కోసం జిల్లా కేంద్రాసుపత్రికి తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారుగా 240 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఇలాంటి వైద్య శిబిరాలు గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సదర్భంగా ఆమె తెలియజేశారు. గిరిజనులు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. కొండలింగాలవలస, పుల్లేటివలస, మిత్తువలస, మామిడివలస గ్రామాల్లో గల విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. మెగా శిబిరంలో పాల్గొన్న గిరిజనులకు డాక్టర్ కృష్ణశాంతి, డాక్టర్ జ్యోతి వైద్య సేవలు అందించారు. డిఎస్పీ మహేందర్, శ్రీదర్, గజపతినగరం సిఐ లెంక అప్పలనాయుడు, ఆంద్ర ఎస్.ఐ సిద్ధార్థ కుమార్, బొండపల్లి ఎస్.ఐ, పెదమానాపురం ఎస్.ఐ సిబ్బంది సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సిరిపురపు నాగమణి, వైసిపి సీనియర్ నాయకులు దాట్ల హనుమంతురాజు, పలు గ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

## ఇలా అయితే ప్రమాదాలు జరగవా...



శృంగవరపుకోట, నవంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలోని అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు పర్యటన ప్రాంతానికి వెళ్ళే రహదారిలో జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ మేరకు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డు పక్కన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఉన్నాయి. అయితే రోడ్డు పక్కన ఉన్న గుంతలు కారణంగా రాత్రివేళల్లో రాకపోకలు సాగిస్తున్న పలు వాహనాలు ప్రమాదానికి గురవుతున్నట్లు సమాచారం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని గుంతలు వద్ద ముందుగా ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో గత రెండు రోజులలో మూడు మోటారు సైకిల్ వాహనాలు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతల్లో పడి వాహనదారులకు పెద్ద ప్రమాదం జరిగినట్లు స్థానికులు నుంచి సమాచారం. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి గుంతలు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి...



గరివిడి, నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానికంగా గురువారం జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొన్న వాకాడ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం జడ్పీటీసీ వాకాడ మాట్లాడుతూ రక్తదానం చేస్తే అనారోగ్య పాలవుతారన్న అపోహలు విడనాడాలన్నారు. రక్త దానంతో అనేక మంది బతుకు నిలబెట్టే వారమవుతారన్నారు. ఆపదంలో ఉన్న వారి జీవితం కాపాడే దాతలుగా కీర్తి గడించాలని కోరారు. సహాయ్ స్వచ్ఛంద ప్రినిది మండల పైడిరాజు స్మృత్యర్థం నిర్వహించిన శిబిరంలో 65 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రాగా 40 మంది నుంచి రక్తాన్ని విశాఖపట్నంకి చెందిన ఎ.ఎస్.రాజు వలంటీరే బ్లడ్ బ్యాంకు వైద్యులు, వైద్య సిబ్బంది సేకరించారు. చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీనివారావు, ఉపాధ్యక్షుడు బమ్మిడి కార్తీక్, శ్రీరామ్ విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమ లాకరరావు, డిసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, ఫేకర్ ఉద్యోగులు, సహాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సాధారణ కౌన్సిల్ సమావేశం

సాలూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో పుర అధ్యక్షురాలు పువ్వల ఈశ్వరమ్మ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గురువారం ఈ సమావేశంలో అజెండాలోని పట్టణ అభివృదిధ పనులు కోసం ఆరు అంశాలపై చర్చ జరిగింది. 16వ వార్డు కౌన్సిలర రాపాక మాధవరావు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పలు వార్డులలో వీధిలైట్లు సుమారు రూ.300 పైగా వెలగడం లేదని గతంలో ఏఈకి ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు చేపట్టలేదని గత నాలుగు సమావేశాల్లో తెలియజేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు. దీనివల్ల మజిజలపేటలో రాత్రి సమయంలో వీధిలైట్లు లేక విషసర్పాల బారిన పడుతున్నారన్నారు. అలాగే పలువురు కౌన్సిలర్లు వారి వార్డుల్లో సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీఉకెళ్ళారు. చైర్‌ఫర్సన్ వార్డు సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కమీషనర్ జయరాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పకీర్‌రాజు, గొర్లె వెంకటరమణ, జగన్, పప్పల లక్ష్మణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12న హుకుంపేటలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయండి

### అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ



అరకులోయ, నవంబర్ 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే హుకుంపేట మండల కేంద్రంలో డిసెంబర్ 12వ తేదీన జరగనున్న సామాజిక సాధికారిక బస్సుయాత్ర కార్యక్రమంను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ కోరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుకుంపేట మండల కేంద్రంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10గం.కు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కన్వీనర్లు జగన్మోహన్ రెడ్డి అభిమానులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. వైసిపి సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, వైస్ ఎంపీపీ కే రామన్న, మండల సచివాలయాల కన్వీనర్ పట్టాసి సంపత్ కుమార్, ముఖి చిన్న సాంబయ్య, శెట్టి వెంకటరావు, గురు, జన్ని నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి

### గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక నవంబర్ 30,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు తిరుమల నగర్ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని, పార్టీజెండాని ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్ల వై.ఎస్.ఆర్.సీ.పీ పాలనలో, తిరుమల నగర్ సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్-ప్లే బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకొంటున్నారాని అన్నారు. తిరుమల నగర్ సచివాలయం పరిధిలో, డీ.బీ.టి, నాన్ డీ.బీ.టి ద్వారా 18 కోట్ల సంక్షేమం అందజేయడం జరిగిందని అన్నారు.పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్లు, గృహసారధులు తో గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ, వై.ఎస్.ఆర్.సీ.పీ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బుక్-లెట్లు, కరపత్రాలను అందజేశారు. వార్డ్ ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్, ప్రగడ వెణుబాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి,సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు, ప్రగడ శ్రీనివాస్, ఆర్.పీలు, వాలంటీర్లు, గృహ సారధులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగపరంగా పౌరుల అత్తిలి సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు



గొలుగొండ, నవంబర్ 30, ప్రభాతవార్త

రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు ఉన్నారు. లింగం దొరపాలెం పంచాయతీ చీడికాడనాగాపురంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఎంపీడీవో పాల్గొని ప్రసంగించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకుం టూ సమాజం పట్ల గౌరవంగా మెలగాలని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ తోటి పౌరులతో స్నేహభావంగా ఉండాలని గ్రామాల్లో చట్ట వ్యతిరేక పనులను ఎవరు చేసిన వాటిని ఖండించాలన్నారు. రాబోయే తరాలకు స్వేచ్ఛాయుతమైన జీవనం అందించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి పేరయ్యమ్మ, చిట్ల చలపతి, స్థానిక గ్రామ పెద్దలు, పలువురు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ ఎయిడ్స్ దినం

### అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా వ్యాధి వ్యాప్తి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు



పీఎం పాలెం, నవంబర్ 30, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం 01న జరుగు సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రపంచ ఎయిడ్స్ దినం మొదటిసరిగా 1988 సంవత్సరంలో డిసెంబర్ 01న 189 దేశాలు జరుపుకోవడం జరిగింది. ఇది 35వ ప్రపంచ ఎయిడ్స్ దినం. ప్రపంచ వ్యాప్తంగా 38 మిలియన్ల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉండగా ఇండియాలో 23 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 04 లక్షల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు జీవించుచున్నారు. అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా వ్యాధి సోకిన వారు సుమారు 91%, 90% వ్యాధి కలిగిన వారు 15-49సం.లు వారు కలరు. విశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధారంగా 2016-2017 నుండి 2023 వరకు 0.01% తగ్గుదల కలదు. జిల్లాలో హెఐవి పొజిటివ్ 0.91% కలవారు గలరు. వారు హెఐవి ట్రీట్మెంట్ పొందు చున్నారు. గర్భిణులు హెఐవి పరీక్షలు చేయించుకున్నవారు 45,802 మంది, పాజిటివ్‌తో ప్రసవాలు చేసినవారు 31 మంది, హెఐవితో టిబి కలవారు 36 మంది, 366 మంది పిల్లల్లో హెఐవి ఆర్ట్ మందులు వాడుతున్నారు.గర్భిణులలో హెఐవి సోకినవారు 2014లో 0.20% ఉండగా తదుపరి తొమ్మిది సంవత్సరాలలో అంటే 2023 నాటికి 0.04%కి తగ్గిందని డా.పూర్ణేంద్రబాబు తెలిపారు. హెఐవి జిల్లా వారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6వ స్థానంలో ఉందని డా.పి.జగదీశ్వర రావు వారు తెలిపారు. పత్రికా విలేకరులందరూ కూడా 01న ఉదయం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ర్యాలీకి హాజరవ్వాలని తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరవ్వాలని కోరారు. లూపిన్ ఫార్మా కంపెనీ వారు ఒక లక్ష రూపాయలు ఖరీదు చేసే మందులు అందచేశారు. ఈ వ్యాధికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని అసమానతలను తొలగించాలని వివాహేతర సంబంధాలు పెట్టుకోకూడదని తెలియచేసారు. ఈ సమావేశంలో డా.పూర్ణేంద్ర బాబు, బి.నాగేశ్వర రావు, డెమో, శైలజ, సయ్యద్ బేగం, బిల్లి, నాగభూషణం, ఇతర జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలే : జోన్-1 ట్రాఫిక్ ఏసీపీ జాన్ మనోహార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నగర జోన్-1 ట్రాఫిక్ ఏసీపీ జాన్ మనోహార్ అన్నారు. పోలీసు కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు గురువారం పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రూల్స్ బ్రేకర్స్‌పై కొరడా ఝులిపించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ వాహనదారులు చేసే పొరపాటు కారణంగా ప్రమాదాలు జరిగి పలువురి జీవితాలు అంధకారమవుతున్నాయన్నారు. ఎక్కువగా మద్యం తాగి వాహనాలు నడపటం, ర్యాష్, నెగ్లిజెన్స్ డ్రైవింగ్‌ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి వలన విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ప్రమాదాల నిర్మూలనకు ప్రజలలో చైతన్యం తీసుకురావాల్సి ఉందన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను పార్కింగ్ చేయకుండా ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య ఎక్కువతున్నారు. కావున నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో శిక్ష పడుతున్న వారికి అవగాహన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుట్ పాత్‌లను ఆక్రమించి దుకాణాలను ఏర్పాటు చేయడం ద్వారా పాదచారులు రోడ్లపై నడుస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. ఫుట్పాత్‌లపై దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. విశాఖలో జరిగిన ఆటోప్రమాదం నేపథ్యంలో తల్లిదండ్రులు కళ్ళు తెరవాల్సిన అవసరం ఉందన్నారు. ఆటోలో స్కూల్ పిల్లలను పరిమితికి మించి ప్రయాణం చేయించరాదని తల్లిదండ్రులకు సూచించారు.

## నేడు పాడేరు ఐటిడిఏ స్పందన రద్దు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

ప్రతి శుక్రవారం జిల్లాలో జరుగనున్న జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం కొన్ని పరిపాలనా కారణాల వల్ల రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయం గమనించి స్పందనకు హాజరు కారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జాతీయస్థాయికి ఎంపికయిన నక్కపల్లి హైస్కూల్ విద్యార్థులు



నక్కపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టు రూపకల్పనలో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయినట్లు మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, ప్రధానోపాధ్యాయురాలు రాజేలలిత తెలిపారు. అరటిదవ్వ పాడిని ఉపయోగించి భూసారాన్ని పెంచడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమని ఈ ప్రాజెక్టును జాతీయ స్థాయికి ఎంపికచేసినట్లు వారు పేర్కొన్నారు. అరటి దువ్వ వ్యవసాయ వ్యర్థంగా కాకుండా వరదుగా ఉండడం ఉపయోగించడం ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుందని వారు అన్నారు. సైన్స్ ఉపాధ్యాయురాలు జి.సుమలింద పర్యవేక్షణలో చిన్నారులు జయవర్షన్, జయదుర్గ, నానాజీలు ఈ ప్రాజెక్టు రూపకల్పనలో పతకం, సర్టిఫికెట్లు సాధించారని వారు తెలిపారు. త్వరలో జాతీయ స్థాయి పోటీలలో కూడా నక్కపల్లి సత్తా చాటాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. స్థానిక గ్రామపెద్దలు వీసరాజు కాశీపుకు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎం.పి.పి. వై.రత్నం, గ్రామ సర్పంచ్ నేతల జయలక్ష్మి కుమారి, వీసం నానాజీ కొప్పిశెట్టి వెంకటేష్, మండలపరిషత్ అభివృద్ధి అధికారి, తదితరులు చిన్నారులను అభినందించారు.

## కొమిరలో మళ్లీ జగనే కావాలి..



గొలుగొండ, నవంబర్ 30, ప్రభాతవార్త

మళ్లీ జగనే కావాలి... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం కొమిర సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికి చేరే విధంగాఅమలు చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరల సీఎంను చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎంగా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరుశాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మును పెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్ల ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. ఏమైందిప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఏసి చైర్మన్ కొల్ల సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణి శాంతా రాం, జిల్లా ఏస్సీ సెల్ అధ్యక్షరాలు లోచుల సుజాత, సర్పంచ్ అల్లు రాజు,ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో గురజాడ వర్ధంతి

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

గురజాడ వర్ధంతి సందర్భంగా పాడేరు డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ రచనల సమీక్ష సదస్సుల నిర్వహించారు. ఆధునిక కవిత్వానికి ఆద్యుడైన గురజాడ ముత్యాలసరాలు చందస్సుని నాటి సాంఘిక పరిస్థితులకు నిలువుటద్దం పట్టిన కన్యాశుల్కం నాటకాన్ని గురించి గురజాడ వ్యక్తిత్వానికి నిలువుటద్దం పట్టిన దేశభక్తి గేయాన్ని గురించి ఉపన్యాసకులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యక్షులు డా.బి.చిట్టి అబ్బాయి అనుమతితో తెలుగుశాఖ అధ్యక్షులు డా.టిఎన్.రసూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం.రాధాకుమారి, డా.డి.సునీత, దేవి గురజాడ కవిత్వాలను గురించి విద్యార్థులకు వివరించారు.

## అల్లూరి జిల్లాలో గ్రీవెన్స్ వరుసగా రద్దుచేయడం ఆదివాసీలకు నష్టం

### యధాతథంగా గ్రీవెన్స్ కొనసాగించాలి : ఆదివాసీ గిరిజన సంఘం



పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ప్రతి శుక్రవారం జరుగుతున్నా సమస్యలు చేపుపుకునే వేదిక గ్రీవెన్స్ పరిపాలన కారణాలతో వరుసగా రద్దు చేయాడం జిల్లాల్లో పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆదివాసులకు చాలా ఇబ్బందికరం యధాతథంగా గ్రీవెన్స్ కొనసాగించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ 11 మండల పరిధిలో 244 పంచాయితీల్లో 3600 గ్రామాల ఆదివాసులు తమ సమస్యలు నేరుగా జిల్లా కలెక్టరు, ఐటీడీఏ పీవో ఇతర జిల్లా స్థాయి అధికారులకు చెప్పుకునే వేదికని వ్యక్తిగత సమస్యలు గ్రామ ఉమ్మడి సమస్యలు పంచాయితీ, మండల సమస్యలు సమాన్య ఆదివాసుల నుండి ప్రజా ప్రతినిధులు సైతం గ్రీవెన్స్‌లో వందల సంఖ్యలో సమస్యలతో కూడిన అర్జీలు పట్టుకుని హాజరవుతున్నారని గ్రామాల్లో వాలంటీర్ల దగ్గర నుండి మండల స్థాయి అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా స్థాయి అధికారులకు సమస్యలు చెప్పుకోవడం కోసం గ్రీవెన్స్‌కి వస్తున్నారని జిల్లా స్థాయి అధికారులు పరిపాలన కారణాలతో గ్రీవెన్స్ వాయిదాల మీద వాయిదాలు వేయడం వల్ల ఆదివాసి ప్రజానీకానికి తీవ్ర నష్టం జరుగుతుందని ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ యధాతథంగా కొనసాగించాలని గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కోసం పర్యవేక్షణ జిల్లాస్థాయి అధికార బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## పథకాల పట్ల అవగాహన కల్పించాలి

### విబిఎస్ వై జిల్లా ఇన్‌చార్జి అధికారి రాహుల్ మాలిక్



అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

జిల్లాలో ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ వికాస్ యాత్ర నిర్వహిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ అధికారి రాహుల్ మాలిక్ తెలిపారు. గురువారం వికసిత భారత సంకల్పయాత్ర నిర్వహణ తీరుతెనులపై ఆయన జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. విద్యా వైద్యం తాగునీరు ఆర్థిక స్వావలంబన, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు, ఉపాధి, వ్యవసాయం, అనుబంధ శాఖల అభ్యున్నతి మొదలైన రంగాలలో పేదలకు అండగా అనేక పథకాలు అమలు చేయబడుతున్నాయన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కొనసాగుతున్న పథకాలపై ప్రజలందరికీ క్షుణ్ణమైన అవగాహన తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా వికసిత భారత వికాస యాత్రలో ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పట్టణాలకు దూరంగా ఉంటున్న గిరిజనులు పథకాలను వినియోగించుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై నివేదిక ఇవ్వాలన్నారు. సంకల్ప యాత్ర మూలంగా పథకాలపై ఎంతమంది ఏ విధంగా లాభపడ్డది, ఎందరిలో చైతన్యం వచ్చింది వారి అభ్యున్నతికి ఇంకా ఏమి చేస్తే బాగుంటుందో తెలియజేయాలన్నారు. యాత్రలో భాగంగా మెడికల్ క్యాంపు, డ్రోన్ ప్రదర్శన ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గిరిజనులు నివసిస్తున్న జిల్లాలోని ఆరు మండలాల్లోని గ్రామాలలో యాత్ర నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ, డిఆర్ఓ బి.దయానిధి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, కెఆర్‌సిసిఎస్‌డిసి ఏ.మహేష్ గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజుల వాణి డిఎంహెచ్వో డా.ఏ.హేమంత్, సిపిఓ జి.రామారావు, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం

### 65.33 లక్షల మంది పెన్షనర్లకు రూ.1800.96 కోట్లు విడుదల -ఐదు రోజుల్లో నూరుశాతం పెన్షన్లను పంపిణీ చేయాలి -డిఆర్‌డిఎ కాల్‌సెంటర్ల ద్వారా పర్యవేక్షణ -ఆర్‌బిఐఎస్ ద్వారా పెన్షనర్ల ఫేషియల్ అథెంటికేషన్



నక్కపల్లి/మాడుగుల, నవంబర్ 30, ప్రభాతవార్త

వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద 65.98 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. నవంబర్ నెల పెన్షన్ మొత్తాలను డిసెంబర్ 1న నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం (డిసెంబర్ 1వ తేదీ) తెల్లవారు జాము నుంచి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.1800.96 కోట్లను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని, సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షనర్లకు వారి ఇంటి వద్ద నేరుగా పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్తాలను అందచేస్తారని అన్నారు. ఇందుకోసం 2.68 లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ అందచేసే సందర్భంలో గుర్తింపు కోసం ఆధార్ నిర్ధారిత బయోమెట్రిక్, ఐరిస్, ముఖ ప్రమాణీకరణ విధానాలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను ఆదేశించామని అన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 28 జిల్లాల డిఆర్‌డిఎ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ల ద్వారా పెన్షన్ల పంపిణీని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## పోలీస్ విస్తృత దాడులు ఇరువురు అరెస్ట్, ముగ్గురిపై కేసు నమోదు...

నక్కపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని పలుచోట్ల గురువారం ఎస్సై విభూషణరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇరువురు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మండలంలోని కాగిత సమీపంలో ఉన్న కొండలు వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3000 నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ముకుంద రాజుపేట వద్ద చెరువు వద్ద ఉన్న సారా అమ్ముతున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సచివాలయాల్లో విస్తృత ప్రచారం..

### పెన్షన్ సొమ్ము విషయంలో సిబ్బందికి సూచనలు ఇచ్చిన ఎస్సై విభూషణరావు....

నక్కపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

డిసెంబర్ మొదటి రోజున పంపిణీ చేసే పింఛన్ల నగదు బ్యాంకు నుంచి డ్రా చేసే విషయం దగ్గర నుంచి వారికి అందజేసే వరకు అప్రమత్తంగా బాధ్యులైన వారు సచివాలయాల్లో వ్యవహరించాలని ఎస్సై ఏ విభూషణరావు పలు సూచనలు చేశారు. మండలంలోని కొద్దిరోజుల క్రితం జానకయ్య పేటకు చెందిన సుమారు 13 లక్షల పైచిలుకు సొమ్ము స్వాహా అయిన విషయం పోలీసులు జాక్యంతో జిల్లా ఎస్పీ ప్రత్యేక దర్యాప్తుతో రికవరీ అయిన విషయం తెలిసినదే .! ఈ పరిస్థితుల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ అప్పన్న సారధ్యంలో ఎస్సై ఏ.విభూషణరావు తన సిబ్బందితో మండలంలోని పలు సచివాలయాల సిబ్బందితో ముందు రోజే పింఛన్ సొమ్ము డ్రా చేసే విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది వివరించారు. పలు సచివాలయాల నుంచి పెన్షన్ హమ్ము విత్‌అడ్రా చేసి తీసుకెళ్లేందుకు వచ్చిన సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎస్ఐ పలు సూచనలు చేశారు. బ్యాంకు వద్ద పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. అపరిచిత వ్యక్తులు సంచరించినట్టు అనుమానాలుంటే గుర్తించి పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ నిరంజన్ ఉన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనలో ప్రజలకు అవగాహన కల్పిద్దాం..



నక్కపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

ఎయిడ్స్ ప్రమాదాన్ని ప్రజలకు వివరిస్తూ ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా ప్రజలకు అవగాహన కల్పించే విషయంలో ముందడుగు వేద్దామని నక్కపల్లి సిహెచ్‌సి ఐసిటిసి కౌన్సిలర్ ఆర్.రమణమ్మ కోరారు. గురువారం నక్కపల్లి డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ రహిత సమాజం కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి కారకాలు, లక్షణాలు, వ్యాధిగ్రస్థులకు సంబందించిన వైద్య వివరాలు వంటి అనేక విషయాలు విద్యార్థులతో చర్చించారు. ఎయిడ్స్ మీద కళాశాలలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలిచిన విద్యార్థులుకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివయ్య, నక్కపల్లి సిహెచ్‌సి సభ్యులు శాంతిరత్నం పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకోండి...



పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త

జీతాలు పెంచండి అని అడగవలసింది పోయి మమ్మల్ని విధుల్లోకి తీసుకోండని అడగవలసి వస్తుందని వేరే గత్యంతరం మాకు లేదని ఆదిమా జాతి గిరిజన మహిళలు ఐటిడిఏ ఎదురుగా టెంటు వేసుకొని రోధిస్తున్నారని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఐటిడిఏ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఏకలవ్య, గురుకులంలో పనిచేస్తు నిర్దక్షిణంగా తొలగించిన సెక్యూరిటీ మహిళా గార్డుల దీక్ష శిబిరానికి సందర్శించి మద్దతు తెలియజేసిన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ సంవత్సరంన్నర నుంచి పనిచేస్తున్న ఆదివాసి గిరిజన మహిళా సెక్యూరిటీ కార్డులను తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. 2023, 10వ నెలలో వచ్చిన సెక్యూరిటీ గార్డుల మినిమం వెజ్ కలెక్టర్ గజెడ్ ప్రకారం 11,6,88 ఇవ్వవలసి ఉండగా 7500 ఇస్తున్నారని మండిపడ్డారు. ఒక వైపున కార్మిక చట్టాలు ప్రకారం కలెక్టర్ గేజిట్ ఆధారంగా జీతాలు పెంచవలసి పోగా నిర్ధాక్షణంగా ఉన్న పలంగా తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. మరోవైపున తొలగించిన వారి స్థానంలో కొత్త సెక్యూరిటీ గార్డులను నియమించడం అర్ధరహితమని మండిపడ్డారు. తొలగించిన సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకొన్నంతవరకు పోరాటం కొనసాగించండని సిఐటియు అండదండలు అందిస్తామని ధైర్యం చెప్పారు.

## ప్రచారణాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమావేశం



పీఎం పాలెం, నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రాంతీయ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో ఆర్‌డిఎంహెచ్‌ఎస్ డా.బి.సుజాత వారి అధ్యక్షతన జోన్-1లో గల ఆరు జిల్లాల జిల్లా విస్తరణ, ప్రచారణాధికారి, ఉప జిల్లా విస్తరణ, ప్రచారణాధికారులతో సమావేశం నిర్వహిం చారు. డెమో, డిప్యూటీ డెమో సంబంధించి ప్రభుత్వం ద్వారా నిర్వహించే వైద్య ఆరోగ్య కార్యక్రమాలు, పిహెచ్‌సి, యుపి హెచ్‌సి స్థాయిలో అన్ని ఐఈసి కార్యక్రమాలు అమలు చేసే విధానం గురించి, మాస్ మీడియా సెక్షన్, కార్యకలాపాలు కేడర్ స్ట్రెంగ్స్ వారు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు గురించి సమీక్ష చేశారు. తదుపరి మీడియా అధికారులందరికీ ఆర్‌డిఎంహెచ్‌సి డా.బి.సుజాత తెలియచేస్తూ ప్రభుత్వం వారు అందిస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలందరికి తగిన సమయంలో అందే విధంగా సిబ్బంది అందరికి శిక్షణ ఇస్తూ అందచేయాలని పత్రికా ప్రకటనలు నిరంతరం సమాచారం అందచేయాలని, వ్యతిరేక వార్తలు లేకుండా ముందుగానే వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియచేయాలని సూచించారు. జోన్-1 నుండి హాజరైన జిల్లా విస్తరణ, ప్రచారణాధికారి, ఉప జిల్లా విస్తరణ, ప్రచారణాధికారులు తమ తమ ప్రాంతాలలో హాస్పిటల్స్, లాబ్స్, క్లినిక్స్ నమోదు, స్కానింగ్ సెంటర్‌ల నమోదు, జిల్లాలో జరిగే అన్ని సమావేశాలకి ఐఈ, ఐసిడిఎస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎండిఆర్, డిఎల్ఎస్ఎ, దిశా హాజరవు తున్నామని ఆర్‌డిఎంహెచ్‌ఎస్ వారికి తెలిపారు. ఆర్‌డిఎంహెచ్‌ఎస్. డా.బి.సుజాత వారు మాట్లాడుతూ విస్తరణ మీడియా అధికారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న అన్ని ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, స్థాయిలో పంపేటట్లు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతీ నెలా ప్రోఫర్మా ప్రకారం రిపోర్ట్ అందచేయాలని తెలిపారు. విశాఖపట్నం నుండి డెమోగా బి.నాగేశ్వరరావు, విజయనగరం నుండి డెమో, వి.చినతల్లి, శ్రీకాకుళం నుండి ఎం.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో, ఎఎస్సార్ జిల్లా నుండి ఓ.రవి కుమార్, డిప్యూటీ డెమో, మన్యం జిల్లా నుండి వి.సన్యాసిరావు, డిప్యూటీ డెమో, అనకాపల్లి జిల్లా నుండి పి.శివరామకృష్ణ డిప్యూటీ డెమో ఇన్‌చార్జ్ హాజరై తమ తమ జిల్లాల కార్యక్రమాల గురించి తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా

### ఒకరికి 7 రోజులు.. మరొకరికి 8 రోజుల జైలు శిక్ష -85 మందికి రూ.3,77,000ల జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న విచారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ మేరకు పోలీసులకు చిక్కిన వారిలో ఇద్దరికి జైలు శిక్ష మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.పోలీసుల సమాచారం మేరకు నగర పోలీసు కమిషనర్ ఏ.రవి శంకర్ అదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు గురువారం కంచరపాలెం, టూటౌన్, ఎమ్మార్ పేట, ద్వారకా, ఆరిలోవ, పీఎం పాలెం, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ - డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సంబధిత మేజిస్ట్రేట్ ఒకరికి 7 రోజులు, మరొకరికి 8 రోజుల జైలు శిక్ష, 85 మందికి రూ.3,077000ల జరిమానా విధించారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనములు నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## ఫిషింగ్ హార్బర్‌లో మరో అగ్ని ప్రమాదం

### అగ్నికి ఆహుతైన బడ్డీలు -ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అగ్ని ప్రమాదాల ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 33 బొట్లు దగ్ధం కాగా కోట్లాది రూపాయల ఆస్తి నష్టం సంభవించిన సంగతి తెలిసిందే. ఆ ఘటన నుండి తేరుకొనే లోపే మధురవాడ వాంబే కొలనీలో గ్యాస్ లీక్ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలు మరువక ముందే మళ్ళీ ఫిషింగ్ హార్బర్‌లో మరో అగ్ని ప్రమాదం సంభవించింది. జాలారీ పేట గాంధీ విగ్రహం వద్ద ఓ బడ్డీ నుండి అగ్ని కీలలు చెలరేగి మరొక బడ్డీకి వ్యాపించాయి. సమాచారం అందుకొన్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని అగ్ని కీలలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బడ్డీలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆ బడ్డీలలో మత్స్యకారులు చేపల వేటకు ఉపయోగించే వలలు, ఇతర సామాగ్రి ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు.. అధికారులు ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన మరో అగ్ని ప్రమాదం నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకొన్నారు.

## వైభవంగా మహా శివునికి లక్షపత్రి పూజ



గాజువాక, నవంబర్ 30,ప్రభాతవార్త

కార్తీక మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకుని గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య ఉడా కాలనీ శివాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి వేదంపండితుల మంత్రోచ్చరణతో గురువారం మహా శివునికి లక్ష పత్రి పూజ వైభవంగా నిర్వహించారు. చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో శైవ క్షేత్రాల్లో పరమేశ్వరుని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

### యలమంచిలి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరావు

మునగపాక, నవంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. మండలంలో నారాయుడుపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగడ నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మరింత లబ్ధి చేకూరుస్తాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని, నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తారని అన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధిలో కల్పిస్తారని అన్నారు. దీపం పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి మరి చంద్రబాబునాయుడు పట్టం కట్టాలని కోరారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వంపై విసిగిపోయి ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమరిశెట్టి శ్రీనివాసరావు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు సబ్బి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంఛార్జి మొల్లెటి సత్యనారయణ, మండల ఐటీడీపి ఇంఛార్జి శరగడం యోగి నాగేశ్వరరావు, నారాయడుపాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్య రమణ కార్యదర్శి ఎర్ర రాము బూత్ ఇంచార్జ్ గోవింద్ దాసరి గోపాలకృష్ణ ఇల్లపు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 1 డిసెంబర్, 2023


## మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం విజయవంతం



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రం కె.కోటపాడులో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహణ విజయవంతమైంది. స్థానిక సచివాలయం సమీపంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, - మిగతా 8లో



తిరుమలలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం కలిశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## దివ్యాంగులకు ఉపకరణాలు

- బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో పంపిణీ..



8లో

## మళ్లీ జగనన్న సీఎం కావాలి : ముత్తంశెట్టి

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



సిఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా 2వ వార్డు వైసీపీ శ్రేణులు ఆధ్వర్యంలో నమ్మివాని పేటలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు, చేసిన అభివృద్ధిని అధికారులు అందించిన నివేదిక ద్వారా ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. అనంతర బుక్‌లెట్ లను మహిళలకు అందివ్వడం చేశారు. తర్వాత ఆయన చేతుల మీదుగా వైసీపీ జెండాను ఆవిష్కరించి నాలుగున్నరేళ్లలో ప్రజలకు అందించిన పథకాల ఫ్లెక్సీ ని ప్రారంభించారు. కార్యక్రమంలో జివిఎంసీ 2వ వార్డు వైసీపీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి లెజెండ్స్ క్రికెట్ టోర్నీ

9లో




# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేంత వరకు కృషి

- వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడారి ఆనందకుమార్






8లో

## విభజన హామీల కోసం పురందేశ్వరి ప్రశ్నించారా?

వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి విభజన సమస్యలు పరిష్కరించమని రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చమని కేంద్రాన్ని ఏనాడైనా డిమాండ్ చేశారా అని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఈ మేరకు గురు వారం ఈ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. గతలంలో కాంగ్రెస్ పార్టీలో కేంద్ర మంత్రిగా ప్రస్తుతం బిజేపీలో రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నత పదవులు చేపట్టి ఏమి వెలగబెట్టారని ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో జాతి నాయకురాలిగా మిగిలి పోవడం తప్ప పురందేశ్వరి చేసిందేమీ లేదన్నారు. నాగార్జున సాగర్‌లో ఏపి నీటి వాటా కోసం ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తే పోలీసులను ఎందుకు పంపారని ఆమె అవివేకమన్నారు. చంద్రబాబు మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రైతులంటే ఎందుకంటే కోపమని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్న చంద్రబాబు, పురందేశ్వరి .... గతంలో కాంగ్రెస్ నేత సుబ్బిరామిరెడ్డి ఇంటికి ఎన్టీఆర్, లక్ష్మిపార్వతి కేవలం భోజనానికి వెళ్లినంత మాత్రాన టీడీపీని కాంగ్రెస్‌లో కలిపేస్తున్నారంటూ చంద్ర బాబు, పురందేశ్వరి ప్రచారం చేశారని తెలుగువాడన్న అభిమానంతో పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ అను కూలంగా మాట్లాడితే వీళ్లు తట్టుకోలే పోయారని ఆయన చెప్పారు. అటువంటి వీరిద్దరూ ఇప్పుడు అటు తెలంగాణలోనూ ఇటు ఏపిలోనూ కాంగ్రెస్ పార్టీతో అంట కాగుతున్నారని - మిగతా 8లో






## 4 నుంచి సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు శిక్షణ



**- ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు**

రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల అన్ని సచివాలయ ఉద్యోగులు, వలం టీర్లు డిసెంబరు నాలుగో తేదీ నుండి తొమ్మిదేవ తేదీ వరకూ శిక్షణా కార్యక్రమం ఉన్నదని యంపి డిఓ యల్. యాదగిరేశ్వ రరావు తెలిపారు. సచివాలయాల ద్వారా ఇంకా ఏవిధమైన సేవలను అందించాలనే పలు అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. 4 తేదీ నుంచి 6 తేదీ వరకూ ప్రతీ రోజూ ఉదయం 9.30 ని. నుంచి 12.30 ని.ల వరకూ శరభవరం, బడదనాంపల్లి, తంటికొండ, కింద్ర సచివాలయాలకు చెందిన 103 మందికి మూడు రోజులు శిక్షణ ఉంటుందన్నారు. అదే తేదీల్లో లబ్బర్తి, రాజవొమ్మంగి..1, గడుఓకుర్తి, అమీనా బాద్ సచివాలయాలకు చెందిన 109 మందికి శిక్షణ ఉంటుందన్నారు. 7 తేదీ నుండి 9 తేదీ వరకూ ఉదయం అదే సమయాల్లో వాతంగి, చికిలింత, వంచంగి, లోదొడ్డి, రాజవొమ్మంగి.2, చెరుకుంపాలెం, జెడ్డంగి, దూసరపాము సచివాలయాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కలిపి 195 మంది శిక్షణ మూడు రోజులు కొనసాగుతుందని వెల్లడించారు. ప్రతీ రోజూ నాలుగు సచివాలయాలకు చెందినవారికి శిక్షణకు మండలపరిషత్ మీటింగు హాలు, మరో నాలుగు సచివాలయాలకు ఉపాధిహామీ మీటింగు హాలుల్లో శిక్షణ జరుగుతుందన్నారు. 16 సచివాలయాలకు చెందిన 126 మంది ఉద్యోగులు, 269 మంది వలంటీర్లు కలిపి 407 మంది శిక్షణకు హాజరు కావాలని అన్నారు. విఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు కూడా శిక్షణకు హాజరుకావాలని తెలిపారు. విజయవాడ నుండి మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడానికి వస్తాంని ఎంపిడిఓ అన్నారు.

## బంగారు, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**- గుజరాత్‌లో ఈ నెల 8 న జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక**



అరకులోయ, నవంబర్ 30, ప్రభాతవార్త:

మన్యం జిల్లా జోగిం పేట లోని డాక్టర్ అంబేద్కర్ పాఠశాలలో నవంబర్ 25 నుండి 27 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాదించిన స్థానిక స్పోర్ట్స్ స్కూలు విధ్యార్థులను ఏపి టిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూలు (బాలుర) ప్రిన్సి పాల్ పిఎస్ఎన్ మూర్తి, శిక్షకుడు లకే సూరిబాబు, పాఠశాల సిబ్బంది అభినందించారు. గురువా రం విలేకరులతో ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ 67 వ ఎస్‌జిఎఫ్ ఆర్చరీ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 25 నుండి మూడు రోజులు పాటు మన్యం జిల్లా జోగిం పేట డాక్టర్ అంబేద్కర్ పాఠశాలలో జరిగినట్లు తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందిన ఆర్ నాగేం ద్ర బాబు నాయక్ (10) ఇండియన్ రౌండ్ లో 40 మీటర్లు మరియు 30 మీటర్లు మరియు ఆల్ రౌండ్ లో 3 బంగారు పతకాలు సాదించినట్లు తెలిపారు. అలాగే అండర్ 17 విభాగంలో ఎస్ జై ప్రసాద్ (9) ఇండియన్ రౌండ్ లో 30 మీటర్లు మరియు ఒవరాల్ రౌండ్ లో 2 కాంస్య పతకాలు సదించినట్లు తెలియజేసారు. అదే విదంగా అండర్ 14 విభాగంలో ఇండియన్ రౌండ్ లో 20 మీటర్లు మరియు 30 మీటర్లు ఒవరాల్ రౌండ్ లో 3 బంగారు పతకాలు సాదించినట్లు చెప్పారు. ఈ పోటీల్లో బంగారు పతకాలు, కాంస్య పతకాలు సాదించిన విద్యార్థులు డిసెంబర్ 8 న గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి 67 వ ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి ఈ సందర్బంగా తెలిపారు.

## రాష్ట్రంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం

**- పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొర్రా నాగరాజు**



పాడేరు, నబంవర్30,ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయితీలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయా యని దీంతో గాందీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కనుమరుగైపోయిందని రాష్ట్ర పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు అన్నారు.గురువారం పాడేరులో గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమరశంఖారావం పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు కొట్టగుల్లి ఉషారాణి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు మాట్లాడుతూ పంచాయితీరాజ్ జోనల్ సమీవేశం శ్రీకాకుళంలో ఈనెల 10వ తేదీన జరగనుందని ఈ సమావేశానికి జిల్లాలో జెడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసి అధిక సంఖ్యలో హాజరై సమస్యలుపై చర్చించాలని నాగరాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా మాజీ అధికా ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో 12,918 గ్రామ పంచాయితీల 14,15 ఆర్ధిక సంఘం నిధులు ప్రభుత్వం ప్రక్కదారి పట్టించి పంచాయితీలను నిర్వీర్యం చేసిందన్నారు.ఈ సమావేశంలో పాడేరు సర్పంచ్,నియోజకవర్గ అధ్యక్షురాలు కొట్టగుల్లి ఉషారాణి మాట్లాడుతూ పంచాయితీల్లో సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారని వారికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో గ్రామాలు అభివృద్ది చేసుకోలేకపోతు న్నామన్నారు.ఈ సమావేశంలో మాజీ జిసిసి చైర్మన్,మాజీ ఎంపిటిసి ఎంవివి ప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,మాజీ సర్పంచు బాకూరు బాలరాజు,మాజీ ఎంపిటిసిలు ఉల్లిరామారావు,వనుగు దేముడు, వార్డు మెంబర్లు గెమ్మెలి బాలన్న,దుంబేరి విశ్వనాథం,రంజిత్ కుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కుంబిడిసింగి సర్పంచ్ పలాసి కృష్ణమూర్తి,రాజేంద్రపాలెం సర్పంచ్ పిట్ల సింహాచలం,సలుగు సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ,ప్రధాన కార్యదర్శిగా లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్‌కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శులుగా కొయ్యూరు చెందిన మాసాడ బాలరాజు,గొండెలికి చెందిన పలాసి రుజ్జమ్మ,రేవళ్ల గ్రామసర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి,కోశాధికారిగా కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నిక



పాడేరు,నవంబర్30,ప్రభాతవార్త:

సర్పంచ్‌ల సంఘం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు రోడ్డులో ఉన్న మణికంఠ లాడ్జీ ఆవరణలో రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు,మాజీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్వర్యంలో సర్పంచ్‌ల సంఘం నియోజకవర్గ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అసెంబ్లీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఉపాధ్యక్షులుగా కుంబిడిసింగి సర్పంచ్ పలాసి కృష్ణమూర్తి,రాజేంద్రపాలెం సర్పంచ్ పిట్ల సింహాచలం,సలుగు సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ,ప్రధాన కార్యదర్శిగా లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్‌కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శులుగా కొయ్యూరు చెందిన మాసాడ బాలరాజు,గొండెలికి చెందిన పలాసి రుజ్జమ్మ,రేవళ్ల గ్రామసర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి,కోశాధికారిగా కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, మాజీ జిసిసి చైర్మన్,మాజీ ఎంపిటిసి ఎంవివి ప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,మాజీ సర్పంచు బాకూరు బాలరాజు,మాజీ ఎంపిటిసిలు ఉల్లిరామారావు, వనుగు దేముడు,వార్డు మెంబర్లు గెమ్మెలి బాలన్న,దుంబేరి విశ్వనాథం,రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## వలకు చిక్కిన చిరుత మృతి



అడ్డతీగల, నవంబరు 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం.. పాపంపేట మధ్య ఒరైతు వరిపొలాన్ని కోతులు నుండి రక్షణకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న చిరుత సమీప చెట్టుకు వ్రేలాడి దృశ్యాన్ని ఒరైతు శుక్రవారం ఉదయం చూసి వెంటనే అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రెవిన్యూ అటవీ శాఖ అధికారులు, పోలీసులు సుమారు 130 మంది శ్రమించారు. అప్పటికీ చిరుతను రక్షించడానికి మార్గం కన్పించలేదు. వైజాగ్ జూ నుండి డా.పురుషోత్తం, ప్రత్యేక బృందాలను రప్పించి 11 గంటలు శ్రమిం చారు. కాని చిరుత చనిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతను ఒరైతు ఉదయం 6గం.లకు చూసి సమాచారం ఇవ్వడంతో రెవిన్యూ, అటవీ, పోలీసులు కాపాడటానికి శ్రమించారు. డిఎఫ్ఓ నరేంద్రన్ పర్యవేక్షణలో సబ్‌డిఎఫ్ఓ రామారావు, అడ్డతీగల రేంజర్ షేష్వా కృషి చేసారు. రాజమండ్రి, వైజాగ్ అటవీశాఖ అధికారులకు చిరుత పరిస్థితిపై సమాచారం ఇచ్చారు. వైజాగ్ జూ నుండి వచ్చిన వైద్యులు డా.పురుషోత్తం, నలుగురు రెస్క్యూటీమ్ సభ్యులు ప్రణాళిక పద్ధతిలో చిరుతను దూరం నుండి పరిశీలించారు. గన్ ద్వారా చిరుతకు మత్తు మందును ఇచ్చారు. బోనులో బందించిన చిరుతను అరగంట తరువాత పరిశీలించారు. జూ డా.పురుషోత్తం, రాజవొమ్మంగి పశువైద్యా ధికారి డా.తరుణ్ కుమార్ సంయుక్తంగా చిరుతను పరిశీలించి చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. అడ్డతీగల మండల తహశీల్దారు తాతరావు, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్వో బాలయ్యల సమక్షంలో చిరుత మృతదేహనికి శవపంచనామాను నిర్వహించారు. అనంతరం చిరుత దొరికిన ప్రాంతానికి 40 మీటర్లు దూరంలో చిరుత దేహానికి ధహన సంస్కారాలను నిర్వహించారు. వన్యప్రాణులు రక్షణలో ప్రతీ ఒక్కరూ కనీస భాధ్యత పాటించాలని డిఎఫ్ఓ నరేంద్రన్ ప్రజలకు సూచిస్తున్నారు.

## మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం విజయవంతం

7వ పేజీ తరువాయి..

అస్సిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) స్మరణ్‌రాజ్, కెఆర్‌సిసి ప్రత్యేక ఉపకలెక్టర్ డాక్టర్ ఏ మహేష్ ద్వామా పీడీ సందీప్, ఆర్డీవో చిన్నికృష్ణ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా, మండల గ్రామస్థాయి అధికార యంత్రాంగం హాజరయ్యారు. మండల ప్రత్యేక అధికారిణి డిపిఆర్‌సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి శాఖలవారీగా పిలిచారు జాయింట్ కలెక్టర్ జాహ్నవి సమక్షంలో ఆర్జీలను స్వీకరించి న ఉన్నతాధికారులు వాటిపై దరఖాస్తుదారుల సమక్షంలోనే సంబంధిత శాఖల మండల, గ్రామస్థాయి అధికారులను వివరణ అడిగారు. రెవెన్యూపరమైన దరఖాస్తులే ఎక్కువగా అందాయి. రిజిస్ట్రేషన్ అయిన మొత్తం దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తు దారులకు రశీదులు అందజేశారు. సమస్యల పరిష్కారం గడువును తేదీని ఆ రశీదుల్లో పేర్కొన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రాథమిక చికిత్స కేంద్రం నిరక్షరాస్యులకు దరఖాస్తులను వ్రాయించే ఏర్పాటు చేశారు. 19 శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు స్థానిక తహసిల్దార్ కె రమేష్‌బాబు ఉపతహసీల్దార్ డి రమేష్, తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ కు సంబంధించి 81, పంచాయతీరాజ్ శాఖకు సంబందింత అర్జీలు తొమ్మిదేసి వంతున సివిల్ సప్లై హార్టికల్చర్ రూరల్ డెవలప్మెంట్ రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ శాఖ సంబంధిత దరఖాస్తులు నాలుగేసి చొప్పున అర్జీలు అందాయిని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు
## ఉద్యోగాలు వచ్చేంత వరకు కృషి చేస్తా

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త :

వైసిపి పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు చేస్తానని... నిరుద్యోగ సమస్యలు తన లక్ష్యమని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఎపిఎం ఎస్ఎంఇడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలోజింక్ ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా అండాలమ్మ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌ఫెయిర్ (జాబ్ మేళా)కు సంబంధించిన ఏర్పాట్లను గురువారం ఉదయం పరిశీలించి కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని పరిశ్రమలు రావాలని ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాఫ్ట్‌వేర్ కంపెనీలను, ఇండస్ట్రీలను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో తిరిగినపుడు ఎక్కువ మంది యువ ఉద్యోగాలు లేవని తనకు చెప్పడం జరిగిందని అన్నారు. మేము ఉన్నది పారిశ్రామిక ప్రాంతం అయినప్పటికీ మాకు ఉద్యోగాలు లేవని యువత చెప్పడంతో స్థానిక పరిశ్రమల యాజమాన్యాలను సంప్రదించగా ప్రస్తుతం ఉన్న వారినే తగ్గించడం జరుగుతుందని వారు సమాధానం చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆలోచించి జాబ్ మేళా పెట్టి యువతకు మంచి అవకాశాలు ఇవ్వాలని ప్రయత్నం ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే డిసెంబర్ 1,2 శుక్ర, శని వారాల్లో రెండు రోజుల పాటు ఎంఎవిపి జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ, అల్వార్ పాలిటెక్నిక్, జింక్ హనుమాన్ టెంపుల్ దగ్గర ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే ఐదు ఆరు నెలల్లో మరో రెండు జాబ్ మేళాలను అటు గోపాలపట్నం ఇటు పారిశ్రామిక ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా 50 కంపెనీలు అనుకున్నప్పటికీ ప్రస్తుతం 85 కంపెనీలకు పైగా ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరచడం జరిగిందని తెలిపారు. ఇంకా మరిన్ని కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరచగా ప్రస్తుతానికి స్థలం సరిపోకపోవడంతో ఆ కంపెనీలను ఆహ్వానించలేకపోయామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ జాబ్ మేళాలో ఉపాధి అవకాశం లభిస్తుందన్నారు. వివిధ రంగాలకు చెందిన లాజిస్టిక్స్ ఫార్మా, టెక్నిల్స్, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ ఇలా వివిధ రంగాలకు చెందిన కంపెనీలు రావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) మిలీనియం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నప్పటికీ పశ్చిమ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువలకులకు ఉపాధే లక్ష్యంగా ఆదారి తన సొంత నిధులతో ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆడారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులతో ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆడారి కుమార్ ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు వారి అర్హత మేరకు తర్ఫీదు ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్‌మేళాకు వచ్చే నిరుద్యోగులకు కుమార్ మధ్యాహ్న భోజన సదుపాయం మంచినీరు... ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాను పశ్చిమ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రజల సౌకర్యార్థం రూపొందించిన మీతో ఆనంద్ అనే యాప్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జాబ్ ఫెయిర్‌కు సంబంధించి మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లలో ఫోన్ నెంబర్లు 90008 18467, 90009 38467ను సంప్రదించవచ్చని తెలిపారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్ఎ రహమాన్, నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, మండల క్లస్టర్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, వైఎస్సార్ సీపీ నాయకులు, సోషల్ మీడియా కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు

గాజువాక, నవంబర్ 30, ప్రభాతవార్త

బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు నేతృత్వంలో ఎలిమ్ కో సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాలల్లో రోజుకు ఒక నియోజకవర్గంలో దివ్యాం గులను గుర్తించి వారికి డాక్టర్లు బృందంచే పరీక్షలు జరిపి వారికి అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి దివ్యాంగుల నుంచి సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాల నుంచి వివిధ పార్టీల నుంచి స్థానిక కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు సైతం ఈ కార్య క్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారుగా 50 వేలకు పైగా విశాఖ పార్లమెంట్లో దివ్యాంగులు ఉండే అవకాశం ఉందని ఒక అంచనాగా ఉన్న నేప థ్యంలో సుమారు ఇప్పటివరకు ఈ కార్యక్రమం జరిగిన ప్రతి నియోజకవర్గంలోనూ రోజుకి సుమారు 700 నుంచి వేయి మంది దాకా దివ్యాంగులు పాల్గొని వారి వివరాలను అందజేయడం జరిగింది. జీవీఎల్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాజిక శాఖ తాను కోరిన వెంటనే దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి ఆమోదం తెలియజేసి ఈకార్యక్రమం చేపట్టినందుకు కేంద్రప్రభుత్వ సామాజిక శాఖ మంత్రికి, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు జీవీఎల్ వ్యాఖ్యానించారు. దీనిపై అన్ని వర్గాల నుంచి ముఖ్యంగా దివ్యాంగుల నుంచి,వివిధ పార్టీల నుంచి సైతం జీవీఎల్‌కి అభినందనలు తెలిపారు.

## విభజన హామీల కోసం పురందేశ్వరి ప్రశ్నించారా?

7వ పేజీ తరువాయి..

చంద్రబాబు, పురందేశ్వరి ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో కలిసిపోయారా అని ప్రశ్నించారు.


**చిత్తూరులో ఎలక్ట్రిక్ బస్‌తయారీ యూనిట్....**

చిత్తురూ జిల్లా పురంగనూరు వద్ద అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సు తయారీ యూనిట్ ఏర్పాటు కాబోతుందని విజయసాయిరెడ్డి తెలిపారు. 4640 కోట్లు పెట్టుబడితో 800 ఎకరాల్లో భారీ యూనిట్ ఏర్పాటు కాబోతుందన్నారు. ఏడాదికి 30 వేల బస్సులు ట్రక్కులు తయారీ సామర్థ్యంతో పెప్పర్ మోషన్ ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సు ట్రక్ క్లస్టర్ ఏర్పాటు చేస్తోందన్నారు.

**ఆవుకు రెండో సొరంగం పూర్తి**

అత్యాధునికి పరిజానంతో ఆవుకు రెండో సోరంగం పూర్తి చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారన్నారు. 20 వేల క్యూసెక్కుల తరలింపుకు లైన్ క్లియర్ అయిందని అన్నారు.

## బీజేపీ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం



విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

వైసీపీ పాలనతోప్రజలు విసిగిపోయారని ,అభివృద్ధి నిరోధక పాలన ఏపీలో సాగుతోందని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు అన్నారు. గురువారం సీతమ్మధారలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన బిజేపీ విశాఖపట్నం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా జీవిఎల్ విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న పథకాలపై ఏపీ ప్రభుత్వం తన స్టిక్కర్లు అంటిస్తోందని కేంద్ర ప్రయోజిత పథకాలకు రాష్ట్రంలో తూట్లుపొడిచారని అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం క్రింద కేంద్రం ఇచ్చిన 3 వేల కోట్ల రూపాయలకు రాష్ట్రప్రభుత్వం తత్సమానమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని దీనివల్ల ఉత్తరాంధ్ర జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. బిజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రచారం చేయడమే కాదు అని అర్హత ఉండి ఇప్పటికీ లబ్ధిపొందని వారికి ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా వికసిత్ భారత్ కార్యమ్రాన్ని చేపట్టామన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేం ద్రమోహన్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర , బిజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి ఏ.కేశవ కాంత్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్దలక్ష్మీనారాయణ, డాక్టర్ కె.సుహాసిని ఆనంద్, బిజేపీ విశాఖపట్నం జిల్ల ఇంచార్జీ పుట్ట గంగయ్య , బిజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జీ ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి , బిజేపీ అరరకు జిల్లా ఇంచార్జీ ఎమ్‌ఎమ్‌ఎన్ పరశురామ్‌రాజు, బిజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్.విజయానందరెడ్డి, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.దామోదర్‌యాదవ్, పొలిమేర శ్రీనివాసరావు, ఎన్‌విఎస్ దిలీప్ వర్మ, ఎస్.దానేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశలుగా మార్చాలి.. 7 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో వైద్యా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిహెచ్‌డబ్ల్యులను ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆశ వర్కర్లుగా మార్చాలని, గత ఆరు రోజులుగా పాడేరు ఐటిడి ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం స్పందించి సిహెచ్డబ్ల్యులను ఆశ వర్కర్లుగా మార్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, పాడేరు ఏజెన్సీలో ఉన్న 750 మంది ఆశ వర్కర్లు నిరవధిక నిరాహార దీక్షలకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్రా అధ్యక్షులు ప్రభావతి శిబిరానికి వచ్చి సంఘీభావం తెలియజేస్తూ... ఒకే పని విధానం కలిగివున్న సిహెచ్ డబ్ల్యులను ఆశ వర్కర్లుగా మారుస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిందని, హామీ మేరకు కచ్చితంగా వాళ్లను సిహెచ్ డబ్బులుగా మార్చాలని, ఆశ వర్కర్లు నేడు రూ.10వేల వేతనం తీసుకుంటుంటే సిహెచ్‌డబ్ల్యు నెలకు కేవలం రూ.4వేల తోటే జీవితం గడపడం అన్నది చాలా దారుణమైన విషయమని, కావున ఈ వ్యత్యాసాన్ని పరిశీలించి అధికారులు ఆశ వర్కర్లకు ఇచ్చే జీతం ధరలకు అనుగుణంగా చెల్లించాలని, సిహెచ్డబ్ల్యులను ఆశ వర్కర్లుగా మార్చాలని, ఆమె ప్రభుత్వాన్ని కోరారు. సిహెచ్‌డబ్ల్యు నిరాహార దీక్ష చేస్తుండటంతో గ్రామాల్లో ప్రజానీకానికి వైద్యారోగ సేవలు క్షేత్రస్థాయిలో అందటం లేదని అధికారులు గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మీ పోరాటం సమస్య పరిష్కారం అయ్యేవరకు ఐద్వా తరపున పూర్తి మద్దతు ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు జయ, కౌసల్య, హైమా ఆశ వర్కర్లు, మంగమ్మ, కమ్యూనిటి వర్కర్స్ కె.పార్వతమ్మ, కాంతమ్మ, చిన్ని, సావిత్రి, మొదకొండమ్మ, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ



పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు కేంద్రంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా డాక్టరు విశ్వేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన కొరకు కొవ్వొత్తులతో ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.విశ్వేశ్వర్‌రావు నాయుడు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అవగాహన ప్రజల్లో చాలా అవసరమై ఉన్నదని నేడు ప్రజలు ఎయిడ్స్ బారిన పడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సురక్షితమైన సౌకర్యాలను, చికిత్సలను పొందగలిగితే ప్రమాదకర వ్యాధి నుండి రక్షింపబడతారని కావున ప్రజలు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ప్రతి వ్యాధికి నేడు మందులు కనుక్కుంటున్నారని ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, వ్యాధి బారిన పడకుండా ముందుగానే తగు చర్యలు తీసుకుంటే ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. ర్యాలీలో హెచ్ఐవి అంటూ వ్యాధి కాదు, ఏఆర్టి మందులు వాడండి జీవిత కాలనీ పెంపొందించుకోండి అంటూ నినాదాలు చేయడం జరిగింది. శెట్టి నాగరాజు, లక్ష్మణరావు, రమణ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులు, మినుములూరు ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

## జి.మాడుగుల సి.ఐ.గా సవరాపు రమేష్ బాధ్యతలు స్వీకరణ

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

జి మాడుగుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సవరాపు రమేష్ గురువారం భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన సిఐ సవరాపు రమేష్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను అడిషనల్ ఎస్పీ పులిపాటి అనిల్ కుమార్‌ని, పాడేరు ఏఎస్పీ ధీరజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారాలు ఆయనకు అభినందనలు తెలుపుతూ పలు సూచనలు చేశారు.

## రాజయ్యపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ...

నక్కపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ శాసనసభ్యురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంపై పెద్ద ఎత్తున గురువారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి గంగరాజు నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇంటికి వెళ్లి మీ భవిష్యత్తుకి మేము గ్యారెంటీ అంటూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ 2024లో ముఖ్యమంత్రిగా చూసేటట్టు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ హాలో అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ముందుగా లిబూత్ ఇంచార్జ్‌లతో సమావేశం ఏర్పాటు ఏర్పాటుచేసి ప్రతి బూత్ ఇన్చార్జిలు 40 కుటుంబాలకు ఆన్లైన్ సర్వే చేసి బాబు స్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం ప్రజల్లో తీసుకెళ్లమని సూచించారు. ఈ కార్యక్రమంలో పిక్కి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పిక్కి రాంబాబు, తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి దేముడు, పిక్కి తాతీలు, వాసపల్లి శివాజీ, చేపల రామకృష్ణ, కారే తాతాజీ, కారే నల్ల, పిక్కి కొండ, మైలపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## కొండ వీధిలో చాప కింద నీరుల వ్యాపిస్తున్న డెంగ్యూ?

**నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**

అరకులోయ,నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ ఆశావ్ బ్యాంకు సమీపంలో ఉన్న కొండవీది ప్రాంతంలో డెంగ్యూ వ్యాధి చాప కింద నీరుల వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు డెంగ్యూ బారిన పడి చికిత్స పొందుతున్నారని ఆ కాలనీ వాసులు పేర్కొంటున్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తుండడంతో కొండవీది వాసులు తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కొండ వీధిలో డెంగ్యూ ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు. అదేవిధంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డెంగ్యూ బారిన పడిన రోగ బాధితులు ఇప్పటికే పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెబుతున్నారు. అరకు లోయ ప్రధాన రహదారికి కూత వేటు దూరంలో ఉన్న కొండవీది లో డెంగ్యూ లక్షణాలు చాప కింద నీరులా వ్యాపిస్తుండడం ఆ ప్రాంత వాసులతో పాటు సమీప ప్రాంత వాసులు కూడా భయపడుతున్నారు. అధికారులు ఊహించని పరిణామాలు ఎదురు కాకముందే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జీవీఎంసీ ఏడో వార్డ్ గణేష్ నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

**పాల్గొన్న భీమిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోరాడ రాజబాబు**

పీఎం పాలెం, నవంబర్ 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం, పరిధి 7వ వార్డ్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమము భీమిలి నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, వార్డు అధ్యాక్షులు పిల్లా నరసింగరావు, అధ్యక్షతన బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అని ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంచి పెట్టి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పి వారందరినీ సమావేశపరిచి ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పథకాల గురించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే మంచి పనుల గురించి వివరించారు. యూనిట్ ఇంఛార్జ్ నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, వార్డు ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇంఛార్జ్ కానూరి అచ్చుతరావు, జె.పి రాజు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం, వి.గణపతిరావు 313 బూత్ ఇంచార్జి, టీడీపీ సీనియర్ నాయకులు. మామిడి దుర్గారావు, పోతిన నాయుడు, మనిగమ్ కుమార్ శ్రీను, దానేటి ఉమాశంకర్, గోపి పాల్గొన్నారు.

## స్థానిక వనరులతో భవన నిర్మాణం

**ఉద్యాన పంటలు మరింత విస్తరించండి... నాణ్యమైన విద్యను అందించండి - నీతి అయోగ్ ప్రభారి అధికారి నాగరాజు**

పాడేరు,నవంబర్ 30, ప్రభాతవార్త

జిల్లాలో స్థానికంగా లభ్యమయ్యే వనరులతో భవన నిర్మాణాలు చేపట్టాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ అదనపు కార్యదర్శి మరియు నీతి అయోగ్ ప్రభారి అధికారి ఎం.నాగరాజు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించటానికి జిల్లాకు విచ్చేసిన ప్రభారి అధికారి గురువారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ప్రభారి అధికారి మాట్లాడుతూ పాడేరు పర్యటనలో భాగంగా కొండ ప్రాంతాలను పరిశీలించడం గొప్ప అనుభూతిని కలిగించిందని, ఐతే కొండలపై కాంక్రీట్ నిర్మాణాలు ఎక్కువగానే ఉన్నాయని, వాటి స్థానం లో స్థానికంగా లభ్యమయ్యే వనరులుతో నిర్మాణాలు చేపడితే బాగుంటుందని సూచించారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద చేపట్టిన రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తీ చేసి ప్రజలకు అందు బాటులోకి తేవాలని కోరారు. భూపరిపాలన, రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పని చేసి రహదా రుల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చెయ్యాలన్నారు. అదేవిధంగా ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేసి మాతృ, శిశు మరణాలు తగ్గించాలన్నారు. గర్భవతులు, బాలింతలకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు దీటుగా పిల్లల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాల న్నారు. వైద్య పరంగా సమస్యలు లేకుండా చూడటంతో పాటు, జబ్బును సరిగ్గా గుర్తించి తగు చికిత్స అందించటం ముఖ్యమన్నారు. ప్రతి మాతృ, శిశు మరణాన్ని విశ్లేషించి మరణానికి తగు కారణాలు గుర్తించి మరణాల నియంత్రకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ యాజమాన్యాల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విద్యా సంస్థల మధ్య సమన్వయం ఉండాలన్నారు. బడి మానేసిన పిల్లలకు అవగాహన కల్పించి వారు పాశాలలకు హాజరయ్యేలా చూడాలని కోరిన ప్రభారి అధికారి జాతీయ సగటుతో పోలిస్తే జిల్లాలో బడి మానివేసిన విద్యార్థులు తక్కువగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవకాశం లేదని, మైనింగ్ కూడా లేదని, వాణిజ్య పంటలైన కాఫీ, మిరియాలు సాగు బాగుందని, ఉద్యాన పంటలు కూడా బాగున్నాయని, ఐతే ఉద్యాన పంటలు మరింత విస్తరణ చేయాలని సూచించారు. సమాచార సాంకేతిక వ్యవస్థకు మెరుగుకు సెల్ టవర్ల ఏర్పాటు చర్యలను ప్రభారి అధికారి ప్రశంసించారు. స్కిల్ హబ్ ద్వారా చేపట్టిన శిక్షణా కార్యక్రామాలు, ఉపాధి కల్పన గూర్చి ఆరా తీసారు. ముందుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక, వాతా వరణ పరిస్థితులు, కొత్తగా జిల్లా ఏర్పడిన నుండి చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు మాట్లాడుతూ, జిల్లాలో సమస్యలు తెలుసుకొని అధికారులతో సమీక్షించి తగు సలహాలు, సూచనలు అందించటానికి విచ్చేసిన కేంద్ర అదనపు కార్యదర్శికి కృతజ్ఞులు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తారన్న ఆశా భావాన్ని వ్యక్త పరిచారు. కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి అంబేద్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంకిత భావంతోనే వైద్య వృత్తిలో రాణింపు

## -గీతం వైద్య విద్యార్థుల వైట్‌కోట్ ధారణలో నిపుణులు



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

వైద్య వృత్తిలో రాణించాలంటే అంకితభావంతో పాటు సామాజిక బాధ్యతతో ఎదగాలని స్వీయ ప్రతిభను పెంపొందించుకోవాలని వైద్య నిపుణులు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాలలో 2023 బ్యాచ్ నూతన ఎంబీబీఎస్ విద్యార్థులకు నిర్వహించిన వైట్‌కోట్ ధారణ కార్యక్రమం లో గురువారం ప్రముఖ వైద్యనిపుణులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్ ఆదినారాయణరావు, డాక్టర్ కెజీ ప్రభ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గీతం వైద్య కళాశాల అనుబంధ స్వర్గీయ డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి కలల రూపంగా ఎదుగుతూ దేశానికి వైద్య నిపుణులను అందించడానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తెల్లకోటు ప్రాధాన్యతను అర్థం చేసుకొని విలువలతో వృత్తిలో ఎదగాలన్నారు. జిమ్సర్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్ పి రావు మాట్లాడుతూ దేశంలోని 19రాష్ట్రాలకు చెందిన వారు ప్రస్తుత విద్యాసంవత్సరంలో గీతం వైద్య కళాశాలలో ప్రవేశం పొందారని తెలిపారు. ఈ ఏడది నూతనంగా ప్రారంభించిన ప్రతిభ స్కాలర్‌షిప్‌లను 40శాతం మంది విద్యార్థులు ఉపయోగించుకున్నారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో భాగంగా నూతనంగా ప్రవేశం పొందిన వైద్య విద్యార్థులకు డాక్టర్ ఎస్ ఆదినారాయణరావు, డాక్టర్ కెజి ప్రభల చేతుల మీదుగా తెల్లకోటును అందజేశారు. అనంతరం విద్యార్థులు వైద్య వృత్తిపట్ల నిబద్ధతతో విలువలతో వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు పలువురు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీకు మళ్ళీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

## 13వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో.. విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ






ఆరిలోవ, నవంబర్ 30, ప్రభాతవార్త

పాదయాత్రలో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా వందకి వందశాతం అమలపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మళ్ళీ ఆయనే సీఎం కావాలని కోరుకుంటున్నారని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక 13వ వార్డు శివాజీనగర్‌లో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంవీవీ సత్యనారాయణ హాజరై కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి పలు పధకాలతో కూడిన బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎంవీవీ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్ళ కాలంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కుల మత వివక్షత తారతమ్యం లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పధకాలు అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి వదలకుండా తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని, 2024 మళ్ళీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, సచివాలయం కన్వీనర్లు పోలారావు, ఎస్.కె. బేబీ, అనిల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్తంశెట్టి మాటిచ్చాడంటే తప్పడు అంతే అంటున్న చిన్నాపురం ప్రజలు

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



పద్మనాభం మండలం చిన్నాపురం పంచాయితీలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా రైతులకు భూహక్కు పట్టాదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మనాభం మండలం చిన్నాపురంలో 70సంవత్సరాలు నుంచి భూసమస్య అనేది ఉంది గత ప్రభుత్వాలు పాలనలో సమస్య పరిష్కారం కాలేదు మీరు అనేక మార్లు గత పాలకులు ప్రభుత్వాలు పాలనలో సమస్య పరిష్కారం కాలేదు అనేక మార్లు గత పాలకులు ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగాని అయినా ఫలితం శూన్యం అని మీరు నాయకులు తో చెప్పుకోవడం తో వారు ఈసమస్య ను వారు నా దృష్టిలో పెట్టడం తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడం తో ఆయన తోడ్పాటుతో ఈరోజు మీ భూసమస్య పరిష్కారం నా ఆధ్వర్యంలో అవ్వడం నాకు చాలా సంతోషంగా అందివ్వడం నాకు చాలా సంతోషంగా ఉందని మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో పనులు చేయడం మాకు తెలిసిన పాలన అని ఇక్కడ మా సర్పంచ్ అభ్యర్ధి ని గెలిపించకపోయినా పార్టీలు వివక్ష చూపకుండా ఈ నాలుగు ఏళ్లలో సంక్షేమం అభివృద్ధి క్రింద 6కోట్లు 10లక్షలు రూపాయలు అందివ్వడం జరిగింది. అతి జగనన్న పాలన అని జగనన్న రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా 87మంది పట్టాదారులు కు పుస్తకాలు అందివ్వడం జరుగింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది పాలకులు మారిన మాసమస్య పరిష్కారం చేయలేదు అలాంటి సమస్య వైసీపీ ప్రభుత్వం జగనన్న తోడ్పాటుతో ముత్తంశెట్టి చొరవతో పరిష్కారం కావడం చాలా సంతోషం గా ఉందని ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో పరిష్కారం కావడం చాలా సంతోషం గా ఉందని ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి సంతోషం దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో భాస్కర్‌రెడ్డి పద్మనాభం మండలం యంఆర్వో వేణుగోపాల్ ప్రభుత్వ రెవిన్యూ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తరంలో దొంగ ఓట్లు తొలగించేందుకు కసరత్తు



విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా సాగాలని, దొంగ ఓటులకు తావులేకుండా దా ప్రభుత్వం చూడాలని పార్లమెంటు సభ్యులు బీజేపీ నరసింహారావు అన్నారు. గురువారం సీతమ్మధారలో గల మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తమ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఓటరు లిస్టుపై అనేక విధాలుగా పనిచేసి అవకతవకలను ఒక పుస్తకరూపంలో తయారు చేశారని దానికి ఒక బాధ్యత గల నాయకుడిగా ఆయన గొప్ప పని చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేయ్యాలేని పనిని ఆయన సుమారు వంద మందితో ఇంత ఖర్చు చేసి ఓటరు లిస్టును పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు. వీటిపై కేంద్రంలో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొని వెళ్తామని ఆయన చెప్పారు. ఈ నియోజకవర్గంలో సుమారు 36 వేల ఓట్లు దొంగ ఓట్లు ఉన్నాయని పోలింగ్ బూత్ వారీగా లిస్టు లో మృతి చెందిన వారు 224 నెంబరు బూతులో 3616 మంది ఉన్నారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తిరిగి వారు ఇచ్చిన జవాబులో 1326 మంది మృతి చెందారని చెప్పడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది జగన్ పెట్టిన పునఃజన్మ పథకమా అని ఆయన ఎద్దేవాచేశారు. సరైన సమయంలో జిల్లాలవి గుర్తుకొ దాని అని ప్రశ్నించారు. బీజేపీ ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ చేశామని దానికి అధికారులు కూడా రమ్మని కోరుకుంటామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ కార్యాలయం ప్రారంభించినామని తమ నియోజ కవర్గంలో 40 వేల ఓట్లు దొంగ ఓట్లు ఉన్నట్లు గుర్తించి ఎప్పటి నుండో చెప్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఒకే ఇంట్లో 67 ఓట్లు ఉన్నాయని ప్రభుత్వానికి సాక్ష్యాధారాలతో ఇస్తే వాటిని తొలగించకుండా ఇంకా ఎన్నోఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై ఎన్నికల అధికారి శ్యామలరావు కూడా తెలిపామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు రవీంద్ర పాల్గొన్నారు.

# సింహాచలం, అన్నవరం గ్రామ పంచాయితీ సహకారంతో సుమారు 30లక్షల వ్యయంతో మెయిన్‌రోడ్డు సుందరీకరణ



అన్నవరం, నవంబర్ 30, ప్రభాతవార్త

అన్నవరం గ్రామ సుందరీకరణ పచ్చదనం ఏర్పాటులో భాగంగా సింహాచలం, గ్రామ పంచాయితీ భాగస్వామ్యంతో మెయిన్‌రోడ్డు లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధాన పుణ్యక్షేత్రం అయిన సింహాచలం భాగస్వామ్యంతో నవంబర్ 30వ తేదీ సింహాచలం, ఎ అన్నవరం గ్రామపంచాయితీ సహకారంతో అన్నవరం మెయిన్‌రోడ్డు నందు 400పూల కుండీలను ఏర్పాటు ప్రస్తుతం ఉన్న సెంటర్ లైటింగ్ స్తంభాలకు శ్రీసత్యనారాయణ స్వామి వారి ఫోటోలతో లైటింగ్ బోర్డులను ఏర్పాటు మరియు ముఖ్య అతిథిగా శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ సింహాచలం గ్రూప్ మేనేజర్ కె మధుసూదనరావు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎ. అన్నవరం గ్రామ పంచాయితీ సర్పంచ్ కుమార్‌రాజా ఆధ్వర్యంలో కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈకార్య క్రమంలో ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత విషయంలో సింహాచలం యాజమాన్యం సుమారు 30లక్షల వ్యయంతో అన్నవరం గ్రామంలో సుందరీకరణకు ముందుకు వచ్చి ఏర్పాట్లు చేయటం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. తాము ఇంకా ప్రజా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# రేపటి నుంచి వైజాగ్‌లో లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్

## ప్రపంచ వాప్తంగా ఉన్న సుమారు 70 మంది క్రికెటర్లు రాక - ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడి





విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

లెజెండ్స్ క్రికెట్ లీగ్ టి-20 తొలి దశ మ్యాచ్‌లకు విశాఖలోని పీఎంపాలెంలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఏసీవి-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో ఐదు జట్లుతలపడనున్నాయి. లీగల్ పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన దాదాపు 70 మంది క్రికెటర్లు వైజాగ్‌కు రానున్నారని వెల్లడించారు. గౌతమ్ గంభీర్ సారధిగా వ్యవహరించే ఇండియా క్యాపిటల్స్, యశ్‌పాల్‌సింగ్, రిచర్డ్‌పాలెల్, మునాఫ్ పాటేల్ , దిల్హార్ ఫెర్నాండో తదితరులు ఉన్నారు. హర్భజన్‌సింగ్ కెప్టెన్‌గా వ్యవహరించే మణిపాల్ టైగర్స్ జట్టులో ఎస్.బద్రినాథ్, రాబిన్ ఊతప్ప, మహ్మద్ కైఫ్, ప్రవీణ్‌కుమార్, పంకజ్‌సింగ్, మిశ్చల్, కారీ అండర్సెన్. సురేష్‌రైనా, సారధిగా వ్యవహరించే అర్బర్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో మార్టిన్ గుప్తిల్, డానేస్మిత్, ప్రజ్ఞాన్ ఓజా, టినోబెస్ట్, చమరకాపుగెందర, పార్దీవ్‌పటేల్ కెప్టెన్‌గా వ్యవహరించే గుజరాత్ జైంట్స్ జట్టులో క్రిస్‌గేల్, కెమిన్ ఓబ్రియన్, హమీద్ రజా, ఎస్,శ్రీశాంత్ అదేవిధంగా అరన్ ఫించ్ సారధిగా ఉన్న సదరన్ సూపర్ స్టార్స్ జట్టులో అబ్దుల్ రజాక్, టేలర్ ఉపుల్ తరంగ, అశోక్ దిండా తదితరులు ఉన్నారు. షెడ్యూల్ డిసెంబర్ 2వ తేదీ సాయంత్రం 7 గంటలకుఇండియా క్యాపిటల్స్, మణిపాల్ టైగర్స్,3 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గుజరాత్ జైంట్స్, సదరన్ సూపర్ స్టార్స్ 4 వ తేదీ సాయంత్రం 7 గంటలకు మణిపాల్ టైగర్స్ , అర్బన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి.

# జన్యు చికిత్స ద్వారానే ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట

## -గీతంలో ప్రముఖ శాస్త్రవేత్త సురజిత్ సిన్హా

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



కేన్సర్‌తో పాటు ప్రాణాంతక స్పైనల్ మస్క్యులర్ ఆట్రోపి (ఎస్ఎమ్ఎ) వంటి వ్యాధులకు జన్యు చికిత్స ద్వారానే అడ్డుకట్ట పుడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ద కల్టివేషన్ ఆఫ్ సైన్స్ పరిశోధకుడు కలకత్తాలోని జాదోపూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సురజిత్ సిన్హా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో గురు వారం జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవ జన్యువులలో లోపాల వల్ల సంభ వించే వ్యాధులను జన్యు చికిత్స ద్వారానే మొదటి దశలో అంతం చేయాలని లేదంటే అవి జీవితాంతం ఇబ్బందిపెడతాయన్నారు స్పైనల్ మస్క్యులర్ ఆట్రోపీ (ఎస్ఎమ్ఎ) వంటి జన్యుప రమైన వ్యాధి సంభవిస్తే వెన్నెముఖ కండరాలు క్షీనిస్తాయని ప్రధానంగా శరీరంలోని నరాలు, కండరాలు, చచ్చుబడతాయన్నారు. మానవ జన్యువులోని డైస్ట్రోఫిన్ అనే జన్యువు దీనికి కారణం అన్నారు. బాలలలో సంభవించే ఈ జన్యు వ్యాధి చికిత్సకు ఏడాదికి రూ. 30కోట్ల రూపాయలు వరకు ఖర్చు అవుతుందన్నారు ఇలాంటి వ్యాధుల చికిత్సకు భారతదేశంలోనే మందులు తక్కువ ధరలో లభించేలా చూడాలని తాము పరిశోధనలు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాష్ అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ ఎగుమతులను పెంచడానికి అవగాహన ఒప్పందంపై సంతకం


విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త




మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు తగిన సాధికారత కల్పిం చటంతో పాటుగా దేశం నుంచి ఈకామర్స్ ఎగుమతు లను పెంచడానికి అమెజాన్ ఇండియా భారత ప్రభుత్వం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తో ఒక అవగాహన ఒప్పందం సంతకం చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా మార్చి 23లో ప్రవేశపెట్టిన విదేశి వాణిజ్య విధానంలో వివరించిన ఎగుమతి కేంద్రాలుగా జిల్లాల్లో భాగమైన డీజీఎఫ్‌టీ ద్వారా గుర్తించబడిన 75జిల్లాల్లో ఎంఎస్ఎంఈ ల కోసం ఆమెజాన్, డీజీఎఫ్‌టీ సామర్థ్యం నిర్మాణ సెషన్ లు శిక్షణ వర్క్‌షాప్‌లను దశలవారీగా సహ సృష్టిస్తాయి ఈకార్యక్రమం గ్రామీణ , మారుమూల జిల్లాలోని స్థానిక ఉత్పత్తిదారులను ప్రపంచ సరఫరా గొలుసులతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది. డీజీఎఫ్‌టీ అదనపు సెక్రటరీ , డైరెక్టర్ చేతన్ కృష్ణస్వామి వైస్ ప్రెసిడెంట్ భూపేన్ వాకంకర్ సమక్షంలో ఎంఓయూపై సంతకాలు చేశారు. డీజీఎఫ్‌టీ ఇ-కామర్స్ ఎగుమతులపై ఎంఎస్ఎంఈ లకు అవగాహన కల్పించడం వాటిని ప్రపంచ వా ్యప్తంగా ఉన్న వినియోగదారులకు విక్రయించేలా చేయడంపై దృష్టి సారిస్తాయి.

# గరుడ యాప్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతు

## ఓట్లు తొలగింపులో జగన్‌మోమన్‌రెడ్డి చేసిన జగన్‌మాయ - జగన్‌పై సెక్షన్ 124ఎ,సెక్షన్ 409 విధించాలని తెలుగుశక్తి డిమాండ్- యుద్ధం చేతకాక దొంగ దారి వెతుకున్న జగన్ - ఓట్ల తొలగింపునకు కారణమైన అధికారులు, వ్యక్తులు పై కేసులు పెట్టాలి - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి తో తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్



విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

గరుడ యాప్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతు.. ఎన్నికల అధికారులు తెలిపారని గురువారం బిజెపి అధ్యక్షు రాలు దగ్గుపాటి పురందేశ్వరి కి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. తన కుటుంబంతో పాటు తూర్పు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు గల్లంతైన నేపద్యంలో ఫిర్యాదు చేసిన రామ్ నివాసానికి స్పెషల్ డిప్యూటీ తాహసిల్దార్ , స్టీల్‌ప్లాంట్ విశాఖ తూర్పు నియోజకవర్గం ఎలక్టోరియల్ అధికారి మోహన్‌రావు, బూత్ లెవెల అధికారి కృష్ణవేణి చేరుకున్నారు. మీ కుటుంబ ఓట్లు పొరపాటున తొలగిపోయాయని అందుచేత ఫారం 6 ద్వారా తిరిగి ఓటు హక్కును పొందవచ్చుని చెప్పే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు. ఫారం సెవెన్ ద్వారా రామ్ కుటుంబ సభ్యుల ఓట్లు హక్కు డిలిట్ కాలేదని గరుడా యాప్ ద్వారా మాత్రమే డిలీట్ అయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కి తెలిపారు. ఎన్నికల పరిశీలకుడు జె.శ్యామలరావుకు ఓట్ల తొలగింపు అక్రమాలను వివరించామన్నారు. అధికార వైసీపీ వలంటీర్ల సహాయంతో ఓట్లను తొలగించిందన్నారు. ఈ విషయమైన ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ,జిల్లా ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున కు ఫిర్యాదు చేస్తే ఈ ఆర్‌వో రామ్మోహనరావు స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఫారం 7 ద్వారా ఓటు గల్లంతు కాలేదని కేవలం గరుడా యాప్ కారణంగా ఓట్లు గల్లంతయ్యాయని స్పష్టం చేశారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా రెవెన్యూ అధికారి కె.మెహన్‌కుమార్

విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ అన్నారు. సాయం త్రం స్థానిక వివిమ్‌ఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనీలో సెక్టోరల అధికా రులు, సెక్టార్‌పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై జిల్లా రెవెన్యూ అధికారి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలకు సంబం ధించిన ప్రతి అంశాన్ని సెక్టార్ అధికారులు సీరియస్‌గా తీసుకొని పనిచే యాల న్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించడంతో సెక్టోరల్ అధికా రుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛా వాతావ రణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్ని కలు జరిగేటట్లు చూడాల్సి బాధ్యతను తీసుకోవాల న్నారు. రూట్ మ్యాపు సెక్టార్ మ్యాపు సంబంధిత తహసీల్దార్‌తో సంప్ర దించి తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు సెక్టార్ పోలీసు అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఏపీ కి జగన్ ఎందుకు కావాలిలో ముత్తంశెట్టి



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో గురువారం జీవీఎంసీ భీమిలి జోన్ మూడో వార్డు అప్పికొండ వీధి సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగింది. శాసనసభ్యులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ముందుగా అప్పికొండ వీధిలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా లబ్దిదారుల నుంచి గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి ఎలాంటి తేడా ఉంది అని పరిశీలన చేయాలని నెరవేర్చాలని మరల జగనే సీఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేదరికం తగ్గుతుందని భవిష్యత్తులో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పాలనలో ప్రతి ఇంట్లో లబ్ది పొందారు. అని ప్రతీ వాలంటీర్ ద్వారా ఆ యాబై కుంటుంబాలకి కనీసం మొత్తంగా లక్షల రూపాయలు లబ్ది చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ రాంభుక్త దేవి, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, వార్డు నాయకులు కదిరి ఎల్లజి, మైలపిల్లి లక్ష్మణరావు వాసుపల్లి, ఎల్లజి రావు, అనపర్తి, సూర్యప్రకాష్ బాకీ, రమణరెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, బోని సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో తెరఫీ యూనిట్ అందజేత



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ ఆధ్వర్యంలో లయిన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వ రరావు కు 36,000విలువ చేసే ఫోటో తెరఫీ యూనిట్ అందజేశారు ఈ తెరఫీ యూనిట్ చంటపిల్లాడికి పచ్చ కమెర్లుకు ఉపయు క్తంగా ఉంటుం దన్నారు. లయన్స్ క్లబల్ నార్త్ ఈస్ట్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు చెరుకు శ్రీరామమూర్తి ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రంధి వీరభద్ర రావు, అధ్యక్షులు చేన్న కాశీ విశ్వనాధ్, చెన్న కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

# 54వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు జ్యోతి నగర్ లక్ష్మీనగర్, మహారాణి వీధి, సూర్యనగర్లో 2కోట్ల 14లక్షల 50వేలు రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు సీసీ రోడ్లు, వీఆర్‌సీసీ డ్రైన్లు, పలు అభివృద్ధి పనులు కోసం జ్యోతినగర్ లో శంకుస్థాపన కార్యక్రమం స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, ఈఈ మచ్చిరాజు, డిఈ భరణి, ఏఈ రత్నాకర్, మండల ఇంచార్జి లు జివి రమణి, కృష్ణారావు, మాస్టర్ అమర్‌రెడ్డి, 54వ వార్డు నాయకులు చిరంజీవి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, అచ్చుతరావు, ప్రసాద్, వెంకటేశ్, రాంబాబు, శ్రీను, శంకర్, నాగరాజు, మారన్న, మెహన్, రమేష్, దంతేస్వరరావు హరినాద్‌రెడ్డి, జగదీష్, దిలీప్ సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు , మహిళలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్సు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

## కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంప గోవిందరాజు



విశాఖసిటీ,నవంబర్ 30, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నాము అని కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంపా గోవిందరాజు పేర్కొన్నారు. ఆయన దొండపర్తి లో గల హోటల్ సింకాగ్రాండ్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జీవిఎంసీ పరిధిలో 98 వార్డు కమిటీలు, బీసీ, ఎస్సీ, మహిళా, మైనారిటీ సెల్ వంటి అనుబంధ సంఘాల కమిటీలు వేస్తున్నమ న్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యం వుంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఉత్తర నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాను అని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర జోష్‌తో కేంద్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇస్తాం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ అవుతాం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు అని గుర్తు చేశారు. బీజేపీ అంటే బాబు జగన్ పవన్ (బిజేపీ) మాదిరిగా తయారు అయ్యింది అని ఎద్దేవా చేశారు. వైసీపీ హ యాంలో విశాఖను రియల్ ఎస్టేట్ రం గంగా మార్చే సారని ఆరోపించారు. వైసీపీ మేనిఫెస్టో కి విరుద్ధంగా పాలన సాగుతోందని రాష్ట్రంలో మద్య నిషేదం దశలు వారీ గా పెరుగు తుందని వైసీపీ నేతలు దోచకోవడం ప నిగా పెట్టుకు న్నారు. అని చెప్పారు.


ఇండియన్ బ్యాంక్ | सरस्वती पार्क शाखा

సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీ మొహమ్మద్ షాహిద్, తండ్రి : శ్రీ మొహమ్మద్ షౌకత్ (ఋణగ్రహీత & తనఖాదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.16,85,351/-** (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.29-11-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.29.11.2023** నాటికి **రూ.18,31,212/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముపై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం ఎస్ఆర్‌ఓ మరియు జీవిఎమ్‌సి పరిధి, మార్కెట్ యార్డు టౌన్ ఎస్.నెం.6ఎ, కొత్త వార్డు నెం.29, పాత వార్డు నెం.11, బౌదార రోడ్డు పడమర వైపు వద్ద మొత్తం 3173 చ॥గ॥లు లేదా 2653.040 చ॥మీ॥ల విస్తీర్ణంలో 35 చ॥గ॥లు లేదా 29.264 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "ప్రగతి కాంప్లెక్స్" రెండవ అంతస్తు నందు 865 చ॥అ॥ల విస్తీర్ణంతో, డి.నెం.32-1-186/34/44, మున్సిపల్ అసెస్మెంట్ నెం.100001/00503, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం.11211-1202250318 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.4. **ఆస్తి హద్దులు : తూర్పు** : 80 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : సా మిల్, **పడమర**: 10 అ॥ల వెడల్పు రోడ్డు మరియు స్లమ్ ఏరియా, **ఉత్తరం** : నివాస భవనం. **రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.4 హద్దులు : తూర్పు** : లిఫ్ట్, ప్రవేశం మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.3, **పడమర**: ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్.

తేది : 29-11-2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: దాసరి యల్లయ్య రెడ్డి (ఖాతా నెం. 21454015000885, 21457015000605). శ్రీ దాసరి యల్లయ్య రెడ్డి,** తండ్రి : లేటు అప్పారావు, డోర్ నెం.2-37, బొడ్డపాలెం గ్రామం, వెల్లంకి పంచాయితీ, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531163. **శ్రీమతి దాసరి రామ కుమారి,** భర్త : శ్రీ దాసరి యల్లయ్య రెడ్డి, డోర్ నెం.2-37, బొడ్డపాలెం గ్రామం, వెల్లంకి పంచాయితీ, ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531163.
**డిమాండ్ నోటీసు తేది.06-01-2022, బకాయి మొత్తం: తేది.31-12-2021 నాటికి రూ.8,79,721.52** పై. మరియు **తేది.01.01.2022** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 22-04-2022**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 02-01-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 03-01-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **శ్రీమతి దాసరి రామ కుమారి గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, వెల్లంకి పంచాయితీ, బొడ్డపాలెం గ్రామం, సర్వే నెం.286/4, డి.నెం.2-37 లోని 266 చ॥గ॥లు లేదా 223.44 చ॥మీ॥ల విస్తీర్ణంలో డి.నెం.2-37తో గల నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : రోడ్డు, **పడమర**: శ్రీ బి. ఆనందరాజు గారి భూమి, **ఉత్తరం**: శ్రీ దాసరి యల్లయ్యరెడ్డి గారి భూమి, **దక్షిణం**: శ్రీ బి. ఆనందరాజు గారి భూమి. (సేల్ డీడ్ నెం.8537/2006, తేది.30.10.2006) | రూ. 40.32 లక్షలు | రూ. 4.03 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.03.01.2024న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 29-11-2023
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్






హైదరాబాద్‌లో ఓటేసిన సినీప్రముఖులు

## శరవేగంగా 'గేమ్ చేంజర్' షూటింగ్




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న పొలిటికల్ యాక్షన్‌డ్రామా గేమ్ చేంజర్.. ఈ మూవీ షూటింగ్ మైసూర్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. హీరో రామ్ చరణ్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం ఓటు వేయటానికివచ్చారు.. తిరిగి డిసెంబర్ 1న షూటింగ్‌లో జాయిన్‌కానున్నారు.. ఈ కీలక షెడ్యూల్‌లోఎస్‌జె సూర్య, పృధ్వీ, నవీన్‌చంద్ర, అంజలి జయరామ్, సముద్రఖని పాల్గొన్నారు. డిసెంబర్ 3 వరకు ఈ షెడ్యూల్ జరగనుంది. మ్యూజికల్ సెన్సే షన్ థమన్ సంగీ తం అందిస్తున్నారు. కియారా అద్వానీ హీరో యిన్‌గా నటిస్తోంది.

# 'హాయ్ నాన్న' మరపురాని మూవీ: నాని


నాని ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న.. వైర ఎంటర్‌టైన్ మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొం దింది.. ఈచిత్రంలో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబి కియారా ఖన్నా కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుంది.. వైజాగ్‌లో ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నాని మాట్లాడుతూ, స్టార్ నాని మాట్లాడుతూ, వైజాగ్‌తోతనకు ప్రత్యేక అనుబంధంఉందన్నారు. ఇక్కడి అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని కాదని, నేనుచేసిన యాక్షన్ చిత్రాలు మిగిలిన ప్రాంతాలతోపోలిస్తే సీడెడ్‌లో బాగా ఆడాయన్నారు. ఈ డిసెంబర్ నెల కొత్త సంక్రాంతి అని నా ఫీలింగ్ అన్నారు. తెలియకుండానే ఇది సినిమా పండుగ నెల అయిపోయిందాన్నరు ఇకపై డిసెంబర్, జనవరి రెండు నెలలు సినిమాలకు సెలబ్రేట్ చేసుకోవాలన్నారు. హాయ్ నాన్న సినిమా మనస్సుల్లో నిలిచిపోతుందన్నారు. పూర్తినమ్మకంతో చెబుతు న్నానని అన్నారు విరాజ్, మహి, యష్ణ, జస్టిస్ ఈ టీం అంద



రూ కూడ మీ మనసులో ప్రత్యేకమైన స్థానం సంపాదించు కుం టున్నారన్నారు. హాయ్ నాన్న హాయిగా ఉండబోయే సినిమా అన్నారు. మా నిర్మాతలు మోహన్, విజయేందర్‌రెడ్డి గారు అద్భు తంగా ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. నిర్మాత డాక్టర్ విజయేం దర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్యన్ చెప్పిన ఈ కథను నాని గారు సింగిల్ సిట్టింగ్‌లో ఓకేచేశారన్నారు. శౌర్య చెప్పిన విధంగానే అద్భుతంగా తీశారన్నారు... మా ఫ్యామిలీతోకలిసి సినిమా చూశా నని,నానిగారుప్రేమతో ఆనందంతోకన్నీళ్లు తెప్పించేశారని అన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, ప్రియదర్శి, బేబి కియారా,, విరాజ్, రచయిత కాశీ, అనంత్ శ్రీరామ్ మాట్లాడారు.

## మరోసారి క్రేజీ జోడీ!?

మాస్ మహారాజా రవితేజ తాజాగా 'టైగర్‌నాగేశ్వరరావు'మూవీతో మంచి సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం యువ దర్శకుడు కారీనతక్ ఘట్టమనేనఇ దర్శకత్వంలో థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగిల్ చేస్తున్నారు. ఈమూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా




జనవరి 13న విడుదల చేయనున్నారు. కాగా రవితేజ హరీశ్ శంకర్ దర్శకత్వంలో తనకొత్త చిత్రంగా చేయనున్నారని తెలిసిది. ఈ క్రేజీ ప్రాజెక్టును పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ గ్రాండ్‌లెవల్లో నిర్మించనుందని, ఇందులో రవితేజకు జోడీగా ఇలియానా నటించనున్నారనే టాక్ విన్పిస్తోంది. ఇందులో యాక్షన్‌తోపాటు ఎంటర్‌టైనర్ కూడ ఉంటుందని అంటున్నారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.




## ఏప్రిల్‌లో 'ది గోట్ లైఫ్' రిలీజ్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన కొత్త సినిమా ' ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిట్ ఆల్ బలూషి తదితరులు ఇతరకీలకపాత్రల్లో నటించారు. బెన్యామిన్




రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొం దించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజి యస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తోనిర్మించింది.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ గురువారం తెలి పారు. వచ్చేఏడాది ఏప్రిల్ 10న ఈచిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో మలయా ళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుకునకంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను ది గోట్ లైఫ్‌లో చూపించబోతున్నారు. పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందు తున్న తొలి భారతీయ సినిమా ది గోట్ లైఫ్ కావటం విశేషం... వాస్తవ సంఘ టనల ఆధారంగా తెరకెక్కు తున్న చిత్రమిది.. సినిమా గురించి దర్శకుడు బ్లెస్సీ మాట్లాడారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సబ్జెక్టు అన్నారు. ఈ కథను వీలైనంత సహజంగా చూపించడాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నామన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా చేసిన రచన అన్నారు. ఒక వ్యక్తి జీవితంలో జరిగిన అనూహ్య ఘటన లనుప్రేక్షకులకు వాస్తవిక అనుభూతిని కల్గించేలా తెరకెక్కించేప్రయత్నం చేశామ న్నారు.. సినిమాను పలు దేశాల్లోని లొకేషన్స్‌లో లార్జ్ స్కేల్‌లో రూపొందిం చామని తెలిపారు.. ఇలాంటి సినిమాను థియేటర్లలోనే చూడాలని, అపుడే ఆ అను భూతి కలుగుతుందన్నారు. ఏప్రిల్ 10న సినిమాను తీసుకొస్తున్నామని చెప్పారు.

## మరోసారి షేక్ చేసేలా సాంగ్



పాన్‌ఇండియా ఐకాన్ స్టార్ హీరో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా సీక్వెల్ మూవీ 'పుష్ప2'.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ప్లానింగ్ ప్రకారం రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈచిత్రంలో చాలానే సర్‌ప్రైజ్ లు ప్లాన్ చేశారు మేకర్స్.. ఫస్ట్‌పార్ట్‌లో దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన పాటలు కానీ వాటికి బన్నీ వేసన హుక్ స్టెప్పులను ఏ స్థాయిలో రీచ్ సొంతం చేసుకున్నామో తెలిసిందే.. మరి ఈసాంగ్స్‌లో శ్రీవల్లి కూడ ఒకటి అయితే ఈ సాంగ్‌కు వర్క్ చేసిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టార్ మళ్లీ పార్ట్ 2లో కూడ ఓ సాంగ్



చేసినట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. ఆయన రీసెంట్‌గా సుకుమార్‌ను కలవటంపై పోస్ట్ పెట్టిన జానీ మాస్టర్ లాస్ట్‌లో తమ సాంగ్ కోసం కూడ వెయిట్ చేయండి.. అంటూ కన్ఫర్మ్‌చేశారు. దీంతో పుష్ప2లో క్రేజీ సాంగ్ ఉందని తెలుస్తోంది.

## 'జగజ్జీవన్‌రామ్' బయోపిక్

మాజీ ప్రధాని దివంగత బాబూ జగజ్జీవన్‌రామ్ బయోపిక్ రెండో షెడ్యూల్ గురువారం తెనాలిలోని రత్న ఫార్చ్యూన్ కల్యాణ్ మండపంలోస్టార్ట్ అయ్యింది. డాక్టర్ యశోధర పువ్వాడ క్లాప్ ఇవ్వగా వైకాపా నేత గడ్డేటి సురేంద్ర కెమెరా స్విచ్ఛాన్ చేశారు. లాల్ బహదూర్ శాస్త్రితోపాటు జగజ్జీవన్‌రామ్ పాత్ర ధారులు మాట్లాడుతున్న సన్నివేశాన్ని తొలిషాట్‌గా చిత్రీకరించారు.. జగజ్జీవన్ రామ్‌గా మిలటరీ ప్రసాద్, లాల్ బహ దూర్‌శాస్త్రి పాత్రలో ఉత్తర ప్రదేశ్‌కుచెందిన నటుడు అమీర్‌చౌదరి నటిస్తున్నారు. ఇంకా గాంధీజీ పాత్రలో కెఆం ిడిశెట్టి, ఆయన అను చరుల పాత్రలు



మనుగా పూజా కటారి, ఆబాగా సుశీల జొన్నల గడ్డ, దళిత నాయకుడిగా చదలవాడ హరిబాటు నటిస్తున్నట్టు దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.. రెండో షెడ్యూల్‌లో కీలకపాత్రలతో ముఖ్యసన్నివేశల చిత్రీకరణను హైదరాబాద్‌లో జరుపుతున్నట్టు తెలిపారు. జగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సంగ్రా మంలో గాంధీజీ తో రెండు పర్యాయాలు చెరసాలకు వెళ్లిన సన్నివేశాల చిత్రీకరణను తెనాలిలోనే ఇండోర్ చిత్రీకరిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాత ఆలూరి సుందర రామయ్య, ప్రొడక్షన్ కంట్రోలర్ అయినంపూడి రాజేష్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటిటిలో 'గదర్ 2' తెలుగు వెర్షన్

బాలీవుడ్ సినిమా నుంచి వచ్చిన పలు భారీ హిట్ చిత్రాల్లో సన్నీడియోల్ హీరోగా అమీషా పటేల్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం గదర్ 2.. అనీల్ శర్మ దర్శకత్వం వహించారు. ఆల్ టైం రికార్డ్సు గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇపుడు తెలుగు వెర్షన్ మరోస్ట్రీమింగ్‌యాప్‌లో వస్తున్నట్టు తెలిసింది.. దీన్ని ప్రముఖ ఆన్‌లైన్ బుకింగ్స్ యాప్ బుక్‌మై షోలో డిసెంబర్ 1నుంచి రాబోతోందని తెలిపారు.




## 'రౌడీ హీరో'తో కలిసి స్టెప్పులు

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలోనటిస్తున్న తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్.. ఇందులో నేషనల్‌క్రష్ రష్మికమందన్న అతిథి పాత్రలోకన్పించనున్నారు.. పరశురామ్ పట్ల దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని నోయిడాలో చిత్రీకరించన డ్యాన్స్ సీక్వెన్స్‌లోవిజయ్ దేవరకొండ, మృణాల్‌ఠాకూర్‌లతో రష్మిక




చేరినట్టు తెలిసింది. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.. కాగా విడుదల కానున్న తన చిత్రం యానిమల్‌కు ప్రేక్షకుల స్పందన కోసంరష్మిక ఆసక్తిగా ఎదురు చూస్తోంది..

## ఓవర్సీస్‌లో బుకింగ్స్ అపుడే..



బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం డంకీ.. అల్‌రెడీ ఈ ఏడాదిలో షారూక్ రెండు భారీహిట్స్ కొట్టి ఫుల్‌ఫామ్‌లో ఉన్నారు. దీంతో ఇపుడు షారూక్ నుంచి మూడో సినిమా వస్తుండటంతో అందరూ హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు.. కాగా షారూక్ సినిమాలకు ఓవర్సీస్ లో వసూళ్లు ఏస్థాయిలో ఉంటాయో పఠాన్, జవాన్ చిత్రాలు నిరూ పించిన సంగతి తెలిసిందే. ఇపుడు డంకీ ఓవర్సీస్ బుకింగ్స్‌ను ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసినరోజు నుంచే ఈసినిమా ఓవర్సీస్ బుకింగ్స్ కూడ స్టార్ట్ చేయను న్నట్టుగా తెలుస్తోంది.. దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ కాబట్టి ఈ నంబర్స్ మరింత ఎక్కువ ఉన్నా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఈచిత్రం డిసెంబర్ 21న థియే టర్లలో విడుదల కానుంది.

# దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ వితరణ



సంతబొమ్మాళి, నవంబర్ 30, ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండలంలోని కన్నెవలసలో దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి సంతబొమ్మాళి మండల జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి దురుంఇర 10,116 రూపాయలు విరాళం అందించారు. ఈ విరాళాన్ని కన్నెవలస గ్రామానికి చెందిన గురుస్వామి కాల అనకయ్యకుఆయన సంతబొమ్మాళి మండలం హెచ్ఎన్‌పేటలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భవాని స్వాములు పాల్గొన్నారు.

# సమాజ అధ్యయనమే సాంఘిక శాస్త్రం



వీరఘట్టం, నవంబర్ 30, ప్రభాతవార్త

తరతరాల సామాజిక అంశాల సమాహారమే సాంఘిక శాస్త్రమని తలవరం పాఠశాల సముదాయం చైర్మన్ ఉప్పాడ అప్పారావు అన్నారు. గురువారం మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరఘట్టం, పాలకొండ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్రోపాధ్యాయులు హాజరైన సాంఘిక శాస్త్ర విషయ సముదాయ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడారు. సమాజం యొక్క అధ్యయనమే సాంఘిక శాస్త్రమని అన్నారు. సాంఘిక శాస్త్ర శిక్షణాంశాల జిల్లా రిసోర్సు పర్సన్‌లుగా బౌరోతు మల్లేశ్వరరావు, పూలక రవి, మాచర్ల రఘునాధదొర, పోతురాజు శంకరరావులు వ్యవహరించారు. సాంఘిక శాస్త్రం పట్ల నైపుణ్యం, మూల్యాంకనం, పాఠ్యాంశ విశ్లేషణ, అవగాహన, పునఃశ్చరణలతో ఎన్‌సిఎఫ్ ఫ్రేమ్ గూర్చి తొలుత వివరించారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమం లిప్ కార్యక్రమంలో మైండ్ మేప్, పూర్వ జ్ఞానంతో అవగాహన పెంపొందించుట గూర్చి వివరించారు. కనీస అభ్యసన స్థాయి సాధించేలా అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానం ఆవశ్యకతను తెలిపారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను, పోటీ తత్వాన్ని, జాతీయ సమైక్యతా భావాలను అలవర్చేలా క్రీడా రంగం స్ఫూర్తినిస్తుంది కాబట్టి, పాఠశాలలకు ఇచ్చే క్రీడాసామాగ్రిని సద్వినియోగ పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుదమ తిరుమలరావు, గొడబ విజయభాస్కర్, పత్రి రామ్మూర్తి, కె.జయమణి, బి.ప్రసన్నకుమారి, పెయ్యల హేమలత, కె.జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వ్యవసాయ భూ పట్టాల పంపిణి



పాతపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

పాతపట్నం మండలంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న వ్యవసాయ భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని బోరుభద్ర 11, గంగువాడ 112, ఆర్.ఎల్.పురం 9, చిన్నపద్మాపురం 44, ప్రహారాజపాలెం 4, గురండి 2, హరిద్వారం 13, తెంబూరు 6, లాభరా 17 మొత్తం 217 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

# స్నేహ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో సిరిపురం

పాతపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



పాతపట్నం మండలంలోని స్నేహ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో మాల్ యాజమాన్యం గురువారం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దారపు వరప్రసాద్, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, రోణంకి చంద్రయ్య, పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నీడ్స్ జగనన్న... పాతపట్నం నీడ్స్ లోతుగెడ్డ తులసన్న



పాతపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

లక్ష్మినర్సుపేట మండలం దొంకలబడావింజ, సిద్ధాంతం పంచాయతీ బరాటం గ్రామం సుమంతపురం పంచాయతీ తురకపేట పంచాయతీ, చొర్లంగి పంచాయతీ తదితర గ్రామాల్లో ఏపీ నీడ్స్ జగనన్న.. పాతపట్నం నీడ్స్ లోతుగెడ్డ తులసన్న అనే సరికొత్త కార్యక్రమానికి మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్‌రెడ్డి, అలాగే పాతపట్నానికి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఎందుకు కావాలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గం మొత్తం ఈ కార్యక్రమం చేస్తామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేదవారి బతుకులు మార్చాలంటే జగనే కావాలి, రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే జగనే కావాలి, రైతులందరూ సుభిక్షంగా ఉండాలంటే జగనే కావాలి, దళారీతనం పోవాలంటే జగనేకావాలి. అలాగే పాతపట్నానికి తులసి వరప్రసాద్ ఎందుకు కావాలంటే పాతపట్నం వైఎస్సార్ సీపీ కార్యకర్తలకి భరోసా కావాలంటే లోతుగెడ్డ తులసన్న కావాలి, పాతపట్నం కొత్తపట్నం కావాలంటే లోతుగెడ్డ తులసన్న కావాలి, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే లోతుగెడ్డ తులసన్న కావాలి, నియోజకవర్గంలో ఈసారి హ్యాట్రిక్ కొట్టాలంతే స్థానికనాయకుడు లోతుగెడ్డ తులసన్న కావాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దొంకలబడావింజ వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పారసిల్లి గణపతి, గేదెల ప్రభాకర్ నాయుడు, గేదెల నారాయణరావు, సిద్ధాంతం వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ ప్రతినిధి గాదె వెంకటరావు, గాదె రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధిని మరింత మెరుగు పర్చండి : ప్లాంటేషన్ జాయింట్ కమిషనర్ అశోక్‌కుమార్



వీరఘట్టం, నవంబర్ 30, ప్రభాతవార్త

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు చేపడుతున్న వేతనదారులకు జీవనోపాధిని మరింత మెరుగుపర్చాలని తాడేపల్లి నుంచి విచ్చేసిన ప్లాంటేషన్ జాయింట్ కమిషనర్ ఎం.అశోక్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని గిరిజన గ్రామాలైన గంగమ్మపేట, కుంబిడి, ఇచ్ఛాపురం గ్రామాల్లో సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. వేతనదారులకు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను వారికి సంతృప్తికరంగా ఉండి, జీవనోపాధికి వీలు కలిగినట్లుగా అధికారులు కార్యాచరణను రూపొందించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం వెలుగు ద్వారా కొంత సహాయాన్ని పొందుతున్నారని దీంతో పాటు ఉపాధి పథకం కూడా తోడైతే వారి జీవితం మరింత మెరుగ్గా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గంగమ్మపేటలోని జీడి మామిడితోటను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కుంబిడి ఇచ్ఛాపురంలో మద్దివాని చెరువులో 142 మంది వేతనదారులు పనులు చేస్తుండగా వారి వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు చెప్పిన సమాధానాలకు సంతృప్తి చెందారు. ఈయనతో పాటు డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఏపీడీజి శ్రీహరిరావు, సురేష్‌నాయుడు, ఏపిఒ జి.సత్యంనాయుడు, గంగంపేట సర్పంచ్ బిడ్డిక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగార్థులను ప్రోత్సహించడానికి ఏపీ స్కిల్ క్యాస్కేడింగ్ ఎకో సిస్టమ్ నిర్మాణం

అరసవిల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న యువతను ప్రోత్సహించడానికి ఏపీ స్కిల్ క్యాస్కేడింగ్ ఎకో సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుంది. మానవ అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చడానికి అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 83 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటిఐలు), 87 పాలిటెక్నిక్ కళాశాలలు, 26 నైపుణ్య కళాశాలలను పరిశ్రమ కమ్ శిక్షణా కేంద్రాలుగా ఆధునీకరించడానికి రీబ్రాండ్ చేయడానికి రూ.100 కోట్లకు పైగా పెట్టుబడి పెడుతుంది. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ క్యాస్కేడింగ్ ఎకోసిస్టమ్ అనేది ఇప్పటికే ఉన్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో లోపాలను పరిష్కరించడానికి రూపొందించిన మెట్టమొదటి ఇంటిగ్రేటెడ్ మోడల్ అన్నారు. వివిధ నైపుణ్యాలలో శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు లేదా ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఏపీ స్కిల్స్ యూనివర్స్ ప్లాట్‌ఫాం ప్రత్యేకత ఏమిటంటే ఉద్యోగ ప్రధాతలకు కూడా అదే ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# శిక్షణతో పాటు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలే లక్ష్యంగా లీడింగ్ టువార్డ్స్ నెక్ట్స్ ఏజ్ ప్రోగ్రామ్స్

బలగ, నవంబర్ 30, ప్రభాతవార్త

యువతకు శిక్షణతో పాటు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించడం లీడింగ్ టువార్డ్స్ నెక్ట్స్ ఏజ్ ప్రోగ్రామ్స్ లక్ష్యమని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎస్ఎస్‌డిఒ) ద్వారా ఈ కార్యక్రమాలను ప్లాన్ చేస్తుందన్నారు. భారతీయ కార్మిక మార్కెట్‌లో నైపుణ్యాల కొరతను పరిష్కరించడం దీని ఉద్దేశమన్నారు. నైపుణ్యాల అభివృద్ధి ద్వారా కెరీర్‌లను మాత్రమే కాకుండా సంపన్నమైన భవిష్యత్తును కూడా నిర్మిస్తామని తెలిపారు. సంపన్నమైన భవిష్యత్తు కరెన్సీగా మారే అపరిమితమైన అవకాశాల ప్రపంచంలోకి మన పిల్లలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం అనేది తక్షణ ఉపాధి అవసరాలను అధిగమించే వ్యూహాత్మక వనరుల కేటాయింపు అని ఆర్థిక మంత్రి బుగన్న రాజేంద్రనాధ్ అన్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్తు ప్రాథమిక ఫ్యాబ్రిక్‌లో పెట్టుబడి అన్నారు. నెక్ట్స్ ఏజ్ ప్రోగ్రామ్ అనేది స్థిరమైన ఆర్థిక అభివృద్ధి భవిష్యత్తు వైపు ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. యువత ఉద్యోగాలను కనుగొనడమే కాకుండా అవకాశాలను కూడా సృష్టిస్తుందన్నారు.

# ఘనంగా లక్ష కుంకుమార్చన



సంతకవిటి, నవంబర్ 30, ప్రభాతవార్త

మండలంలో మద్దూరు శంకర అగ్రహారంలో గురువారం కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు వందల మంది కుంకుమపూజలు చేశారు. ఈ కుంకుమార్చన పూజల్ని వేద పండితులచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ లక్ష కుంకుమార్చన చూడడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు.

# సిరిపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ

సంతకవిటి, నవంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో సిరిపురం గ్రామంలో గురువారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి బాబు గ్యారెంటీ పత్రాలను అందజేయడం జరిగింది. రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలని చెప్పడం జరిగింది. జగన్ పాలనలో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతుందని చెప్పడం జరిగింది రోడ్లు అక్కడక్కడ శిధిలమైపోయి ఉన్నాయని చెప్పడం జరిగింది. ప్రయాణం అంటే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని నారా యణప్పడు మాస్టారు చెప్పడం జరిగింది. నిత్యావసర సరుకులు బాగా పెరిగిపోయాయని మండిపడ్డారు. గ్యాస్ ధరలు, కరెంట్ బిల్లులు డబల్ చార్జీలు కడుతున్నామని ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలు మరలా సురక్షితంగా జీవించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన చెప్పడం జరిగింది.

# సీతారామాలయంలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



నరసన్నపేట, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో గురువారం ఉదయం కార్తీక మహోత్సవాలల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ సీతారామ ఆలయం రాజీవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో లలితా సహస్రనామ కుంకుమార్చన పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దీపాలంకరణ, స్వామి వారి పూజా కార్యక్రమాలు, ఆలయ అర్చకులు వనమాలి బాలకృష్ణశర్మ, వనమాలి రాజేశ్వరి శర్మ, వనమాలి ప్రదీప్‌శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్‌పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, రాజీవ్ సేవా సంఘం అధ్యక్షులు పతివాడ గిరీశ్వరరావు, రాజీవ్ సేవ సంఘం సభ్యులు జవ్వాది రాజేష్ మాస్టర్, కొరపాక కేశవరావు, పతివాడ కృష్ణప్రసాద్ నిమ్మాడ శంకరరావు, బొమ్మాళి గణేష్ బొబ్బది సూర్యనారాయణ, లింగుబేరి బాబ్జి, రాజీవ్ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు ప్రతినిదులు, అధ్యక్షులు పాల్గొన్నారు.

# కోటేరుబంద పరిరక్షించండి...



ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

ముని ్సపాలిటీపరిధిలో గల కోటేరు బంద చెరువును పరిరక్షించాలని బెల్లుపడ రైతులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండడంతో కౌన్సిల్ హాలుకు వచ్చి కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మిలకు ఇతర కౌన్సిల్ సభ్యులకు సమస్యను వివరించారు. బెల్లుపడకు చెందిన 1800 ఎకరాల ఆయకట్టునకు 35 ఎకరాల విస్తీర్ణంలో కోటేరుబంద వినియోగంలో ఉందని ఇటీవల గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ మరియు అమృత్ 2 పథకంలో అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్‌లో ఏజెండా పొందుపర్చడంతో విషయం తెలుసుకున్న రైతులు సమావేశానికి వచ్చారు. 35 ఎకరాల విస్తీర్ణంకు గాను కేవలం 23 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన 13 ఎకరాలు వివిధ వ్యక్తుల చేతుల్లో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించడంతో భవిష్యత్తులో అన్యాక్రాంతం అవుతాయని అజెండాలో 35 ఎకరాలకు కేటాయిస్తే అభివృద్ధి చేసే విధంగా తీర్మానం చేయాలని కోరారు. సర్వేయర్ తవిటినాయుడును పిలిచి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి పట్టాలు ఎలా ఇచ్చారని నిలదీశారు. వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, ఆశి లీలారాణి, బచ్చు జగన్ తదితరులు కూడా రైతుల తరపున ప్రశ్నించడంతో అజెండాలో ఉన్న అంశాన్ని 35 ఎకరాలు పూర్తిగా సర్వే చేసి కౌన్సిల్‌కు రైతుల సమక్షంలో కేటాయించిన తర్వాతే అభివృద్ధి చేస్తామని తెల్పడంతో రైతులు వెనుదిరిగారు. చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, నీలాపు ఢిల్లీ, బడే దొరబాబురెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, ఉప్పాడ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ట్యాంకర్లతో ఏడాదికి రూ.20 లక్షలు వృధా చేస్తున్నారు...



ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

మున్సిపాలిటీ 1, 2, 3 వార్డులు పురుషోత్తపురం, ఏఎస్‌పేటలకు తాగునీటి సరఫరా కోసం ప్రతి మూడు నెలలకు 5లక్షల రూపాయల నిధులు కేటాయించి అద్దె ట్యాంకర్లతో ఏడాదికి 20లక్షల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపాలిటీలో ఉన్న ట్యాంకర్లను మరమ్మతు చేసి వినియోగిస్తే నిధులు దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని చెప్పారు. ఎక్కడ ట్యాంకర్లు ఉన్నాయా తెలుసా అంటూ ఇన్‌చార్జ్ ఏఈ కామేశ్వరరావును నిలదీశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. మున్సిపాలిటీకి రెగ్యులర్ ఏఈ లేకపోవడం సమస్యగా మారిందని అన్నారు. 11వ వార్డులో నీరు సరిగా అందడం లేదని కౌన్సిలర్ ఆశి లీలారాణి చెప్పడంతో వర్షాలు లేక బాహుదానదిలో నీరు లేకపోవడంతో మంచినీటి సమస్య ఉందని కమిషనర్ రమేష్ చెప్పారు. ఊట బావుల్లో పూడికతీత చేపడితే కొంత మేర నీటిసరఫరా చేయవచ్చని ట్యాంక్ వాచ్‌మెన్ ఎర్రయ్య వివరించారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని కౌన్సిలర్ ఆశి లీలారాణి కోరారు. 3వ వార్డులో వీధిలైట్లు వెలగడం లేదని ఫ్యానెల్ పేరుతో లైట్లు వేయడం లేదని కౌన్సిలర్ పత్రి తవిటయ్య చెప్పారు. ఫాగింగ్‌యంత్రాన్ని రోజు వినియోగించాలని వైస్‌చైర్‌పర్సన్ స్వర్ణమణి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రను కోరారు. ఉప్పలవీధి జంక్షన్ వద్ద బహుళ అంతస్తులకు అనుమతులు ఎలా ఇచ్చారని టిపిఎస్ సూర్యనారాయణను నిలదీశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకే అందాలి...



ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి అన్నారు. విక్షిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా డొంకూరు, బూర్జపాడులో సమావేశాలు నిర్వహించారు. సున్నావడ్డీ, ప్రధానమంత్రి బీమా యోజన, పిఎం కిసాన్, ప్రధానమంత్రి రుణసదుపాయం, ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ, సంపూర్ణ పోషణ, పిఎం అవాస యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌పథకాలపై వివరించారు. కేదారిపురంలో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఏపీఎం ప్రసాద్, బర్రి రామ్మూర్తి, బోర తులసీరావు, పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్యామిలీ ఫాస్టర్స్ క్రిస్మస్ వేడుకలు



ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక ఆంధ్రా బాపిస్ట్ చర్చ్ అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దాసన్నపేటలో గల తన నివాసంలో ఫాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దిసప్ డిఎస్‌వీఎస్ కుమార్ క్రిస్మస్ సందేశాన్ని వినిపించి కేక్ కట్ చేశారు. 70 ఫాస్టర్ దంపతులకు ట్రాలీబ్యాగులు, నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలియా, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి పాణి, మండల అధ్యక్షులు సాలేం, కార్యదర్శి సుందరరాజు, బిమ్మో బెహరా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశానికి పెరుగుతున్న ప్రజాదరణ




ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి రోజురోజుకి ప్రజాధరణ పెరుగుతుం దని నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్ అన్నారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు స్పందన వస్తుందని చంద్రబాబు పర్యటన ప్రారంభమైతే విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. ఎమ్మెల్యే అశోక్ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంతో మహిళల్లో అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వూనా సంతోష్, జన్నెల సంతోష్, సాలిన జగదీష్, పైల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కేశవపురం మహిళా పోలీస్‌కు అవార్డు

ఇచ్ఛాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త



కేశుపురం సచివాలయంలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న షేక్ మదరబ్బికి అవార్డు లభించింది. ఉత్తమ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ, విధుల నిర్వహణ, స్థానిక సంస్థల పరిష్కారం పట్ల చొరవ వల్ల జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక అవార్డును అందజేశారు. అడిషనల్ ఎస్పిలు తిత్తేస్వామి, విఠలేశ్వం రావులు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావు, తదితరులు అభినందించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# రైలు ఢీకొని విద్యుత్ లైన్‌మేన్ మృతి



కంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త

ఏమైందో ఏమో గాని ఆ కుటుంబంపై విధి కాటేసింది. చేతికి అందివచ్చిన ఇద్దరు కుమారులు ఒకరితర్వాత ఒకరు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రుల దుఃఖం వర్ణణాతీతం. పలాస జీఆర్‌పి పోలీసులు, స్థానికులు వివరాల ప్రకారం కంచిలి మండలం బొగాబెణి గ్రామానికి చెందిన బేసి పూర్ణ కుమారుడు బేసి సునీల్ (30) కంచిలి విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్‌మేన్‌గా విధులు నిర్వహిస్తూ కంచిలి మండల ప్రజలకు మంచి పరిచితుడు. ఈయన కంచిలి విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్‌మేన్‌గా విధులు నిర్వహిస్తూ బుధవారం సాయంత్రం బూరగాం వద్దకు విధి నిర్వహణలో రైలు పట్టాలు దాటుతుండగా పలాస నుంచి ఇచ్ఛాపురం వైపు వెళ్లున్న గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో బొగాబెణి గ్రామంతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. బేసి పూర్ణకు సునీల్ 2వ కుమారుడు. మొదటి కుమారుడు కూడా విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందడంతో ఆ ఉద్యోగం సునీల్ పొందాడు. కొద్ది కాలంలోనే అందరినోట సునీల్ మంచి వ్యక్తిగా పేరు సంపాదించుకున్నాడు. పూర్ణకు ఇద్దరు కుమారులు, కుమార్తె కూడా ఉంది. ఇద్దరు కుమారులు విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యుల బాధ చెప్పలేనిది. పలాస జీఆర్‌పి ఎస్సై షేక్ షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మా మంచి మాస్టారు

## బదిలీ ఉపాధ్యాయుడిని వెళ్లొద్దని అడ్డుకున్న విద్యార్థులు



కంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త

మా మంచి మాస్టారు మీరు మా పాఠశాల విడిచి వెళ్లవద్దని పదవీ విరమణ పొందిన 1998 డిఎస్‌సి ఉపాధ్యాయుడు జివివిఎస్ ప్రసాద్‌కు విద్యార్థులకు చుట్టుముట్టి కన్నీటి పర్యంతమవుతూ అడ్డుకున్నారు. కంచిలి మండలం తలతంపర పంచాయతీ కాళింగపుట్టుగ గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలలో గడచిన ఆరు నెలల క్రితం 1998 డిఎస్సిలో ఉద్యోగం పొంది ఎంటిఎస్ పద్ధతిలో చేరి 60 ఏళ్ల పూర్తి కావడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదవీ విరమణ పొందడంతో పాఠశాలను విడిచి బయటకు వెళ్తున్న ఉపాధ్యాయుడును విద్యార్థులు చుట్టుముట్టి ఆయనను అడ్డగించి పట్టుకుని మా పాఠశాలను విడిచి వెళ్లవద్దని మా మంచి మాస్టారు, మీలా మాకు దొరకరని రోధించారు. దీంతో ఉపాధ్యాయుడు కళ్లు కూడా చెమర్చాయి. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడుకు, ఆయన చేసిన సేవలకు కంచిలి మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్ దుశ్శాలువ, పూలమాలతో ఆయనకు ఘనంగా సన్మానించి తక్కువ కాలంలో విధుల్లో చేరి విద్యార్థుల మనసులు గెలుచుకున్న ఉపాధ్యాయులను ఎంత సన్మానించినా తక్కువ అని అన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది, క్లస్టర్ రిసోర్సు పర్సన్‌లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి



కంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. గురువారం కంచిలి మండలం జాడుపూడి గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్‌నే ఎందుకు కావాలి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా పథకాలు అందజేసి ప్రజల మన్ననలు పొందిన ఘనమైన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, ఎంపీటీసీ జామి జయ, ఇప్పిలి కృష్ణారావు, వజ్జ మృత్యుంజయరావు, లద్దుకేశవపాత్రో పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పథకాలపై ప్రచారం



కోటబొమ్మాళి, నవంబర్ 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి తెలుగు తమ్ముళ్లు గురువారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నీలంపేట గ్రామంలో కార్యకర్తలు పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. తెలుగుదేశం విజయం సాధించిన వెంటనే ఇచ్చిన హామీలన్ని అమలులోకి వస్తాయన్నారు. అలాగే కొత్తపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ మక ్క లక్ష్మణరావు, ఆర్.బాబూరావు, ధర్మాన నాగరాజు, శ్రీను, కొత్తపేట కింజరాపుయువసేన సభ్యులు ఇంటింటా తిరిగి పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. అలాగే కోటబొమ్మాళిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో మూగి అచ్చయ్యరెడ్డి, మెట్ట మోహన్, మంగి రమణ, మద్ది కృష్ణారావుల ఆధ్వర్యంలో పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు.

# ఎపిపిఎస్ఏ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



కోటబొమ్మాళి, నవంబర్ 30, ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎపిపిఎస్ఏ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వంశధార ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా నౌపడ సింహాచలం మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గౌరవ అధ్యక్షులు చింతాడ అనిరుద్రుడు, ఉపాధ్యక్షులుగా ఎం.చంద్రశేఖరరావు, ప్రధాన కార్యదర్శిగా జి.భవానీ, కోశాధికారిగా ఎన్.చంద్రరావు, కార్యవర్గ సభ్యులుగా ఎన్.రామారావు, బి.రాజశేఖర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ప్రధాన ఎన్నికల అధికారిగా ముద్దాడ రామ్మోహనరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట జనార్ధనరావు, గౌరవ అధ్యక్షులు మామిడి సత్యన్నారాయణలు వ్యవహరించారు.

# సంక్షేమ పథకాలు గురించి వివరించాలి

కోటబొమ్మాళి, నవంబర్ 30, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు గురించి అభివృద్ధి కార్యక్రమాలు గురించి గృహసారధులు, గ్రామవలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు లబ్ధిదారులకు వివరించాలని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి కోరారు. గురువారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ గురువెల్లి కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన మానమ్మకం నువ్వే జగన్ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వివిధ సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబానికి ఎటువంటి లబ్ధి చేకూరింది వివరించి కుటుంబం యొక్క మద్ధతును నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన కరపత్రాలు వారికి అందజేసి అందులో ఉన్న విషయాలు చదివి వారికి వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ మండల కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, ఎంపీటీసీ బగాది మాధవి దివాకర్, పూజారి సత్యం, మండల ఉపాధ్యక్షులు దుక్కరోజా రామకృష్ణారెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, చిట్టయ్యవలస సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ, యలమంచిలి సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజు తదితరులు ఉన్నారు.

### సంక్షేమానికే పెద్దపీట...

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకే పెద్దపీట వేసిందని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి గృహసారధులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, RAITI TEJOVATI, W/O SAMBAMURTHY, R/O DOOR NO: 12-5 VISAKHA 'A' COLONY, DOLA BUILDINGS STREET PATHA SRIKAKULAM (RURAL), SRIKAKULAM -532001, ANDHRA PRADESH STATE. I HAVE CHANGED MY NAME FROM RAITI TEJOVATHI (OLD NAME) TO RAITI TEJOVATI (NEW NAME). SHALL HENCE FORTH BE KNOWN AS RAITI TEJOVATI FOR ALL PRACTICAL PURPOSE.

ఆట

# టి20 ప్రపంచకప్‌కు 20 టీమ్‌లు రెడీ

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎలా ఉంటుందన్నది తేలిపోయింది. మొత్తంగా 20 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నాయి. టోర్నీకి సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వనేనడ ప్రపంచకప్ 2023 రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం టోర్నీలో 10 జట్లు పాల్గొనగా ఒక్క జట్టు మిగతా టీమ్‌లతో ఒకో మ్యాచ్ ఆడింది. అయితే టి20 ప్రపంచకప్ 2024 మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. గ్రూప్‌లోని జట్టు అదే గ్రూప్‌లోని మిగతా నాలుగు టీమ్‌లతో తలపడాల్సి ఉంటుంది. మొత్తంగా లీగ్‌దశలో ఒక్కోగ్రూప్‌లో టాప-2లో నిలిచిన రెండు జట్లు సూపర్-8కి అర్హత సాధిసానతయి. సూపర్-8లోనూ జట్లను మరో రెండుగ్రూపులుగా విభజిస్తారు. అందులో నాలుగేసి జట్లతో రెండుగ్రూపులను ఏర్పాటుచేస్తారు. అయితే ఈ గ్రూపులను ఎలా విభజిస్తారన్నది తెలియాలి. సూపర్ 8 పోరులో రెండుగ్రూపుల్లోను తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సెమీఫైనల్‌కు క్వాలిఫై అవుతాయి. అందులో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరతాయి. మొత్తంగా చూసేనత ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఐసిసి విడుదలచేసింది. వెస్టిండీస్, యుఎస్‌ఎ జట్లు ఆతిథ్య హోదాలో నేరుగా అర్హత సాధించాయి. 2022 టి20 ప్రపంచకప్‌లో టాప్ 8లో నిలిచిన జట్లుసైతం క్వాలిఫై అయ్యాయి. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్; పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంకలున్నాయి. టి20 ర్యాకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఈటోర్నీకి అర్హత సాధించాయి. కెనడా( అమెరికా క్వాలిఫయర్), నేపాల్, ఒమన్; (ఆసియా క్వాలిఫయర్), పపువాన్యూగునియా(ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్') ఐర్లాండ్; స్కాట్లాండ్(యూరోప్ క్వాలిఫయర్) నమీబియా, ఉగాండా(ఆఫ్రికా క్వాలిఫయర్) జట్లు కూడా టి20 ప్రపంచకప్ 2024లో భాగం కానున్నాయి.






## భారత్ సిరీస్‌లో బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం

### ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్

**లండన్:** ఇంగ్లండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కోసం వచ్చే ఏడాదిజనవరిలో భారత్‌కు వస్తోంది. జనవరి 25నుంచి రెండుజట్లమధ్య హైదరాబాద్‌లో తొలిటెస్టు ప్రారంభం అవుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-2025లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఈహైప్రొఫైల్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ టెస్టు బ్యాటర్ ఓలీ పోప్ కీలక వానయఖ్యలుచేసాడు. భారత్ టెస్టు సిరీస్‌లో కూడా బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని ఓలీపోప్ ధీమా ప్రకటించాడు. కొంతకాలంగా టెస్టుల్లో ఇంగ్లండ్ బజ్‌బాల్ విధానం అనుసరిస్తోంది. అంటే దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ ఏటెస్టుల్లో ఏవిధంగా ఆడామో అదే కొనసాగిస్తామని, ప్రతిమ్యాచ్‌లోను సెంచరీలు చేయాలని మాపై అంచనాలు ఉంటాయని, సెంచరీలు చేయకుంటే విఫలం అయినట్లు భావిస్తారన్నాడు. కొన్ని పిచ్‌ల్లో 200 కొట్టినా మంచి స్కోరు కావచునచయ. భారత స్పిన్నర్లనుంచి మారైట్‌హ్యాండ్ బాటర్లకు గట్టి సవాలు ఎదురవుతుంది. అశ్విన్‌ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ ఆతడితోపాటు రవీంద్రజడేజా, అక్షర్ వంటి అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. మేం పరుగులు సాధించాలంటే బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడం ఒక్కటే మార్గం అని భారత్‌పరిస్థితుల్లో మ్యాచ్‌లను గెలవడం అంత సులభం కాదని, కానీ గెలిచేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అన్నాడు.




### దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమ్ సెలక్షన్స్

## కెప్టెన్‌లుగా రోహిత్, రాహుల్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటనకువెళుతోంది. వచ్చేనెల 10వ తేదీ జరిగే తొలతి టి20తో టీమిండియా షెడ్యూలు మొదలు కానుంది. అయితే సఫారీలతో టి20 సిరీస్‌కోసం రోహిత్‌శర్మను కెప్టెన్‌గా వన్డేసిరీస్‌కు కెఎల్‌రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలిసింది. మొత్తం 45 మందితో జంబో టీమ్‌ను సఫారీ పర్యటనకు పంపిస్తున్నారు. ఇక టీమిండియా టి20 కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, ఏడాదితర్వాత మళ్లీ కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇక సఫారీలతో సిరీస్‌కు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్‌నుప్రకటించారు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మూడు టి20లు ఆడనుండగా ఆసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడు. ఈసిరీస్‌ముగిసాకా టీమిండియా మూడు వన్‌డేలు,రెండు టెస్టులు ఆడుతుంది. వన్డేలకు కెఎల్‌రాహుల్‌ను ఎంపికచేసానతరని తెలుస్తోంది. 2024 టి20 ప్రపంచకప్‌లో టీమిండియాను రోహిత్‌శర్మ ముందుండి నడిపించడం ఖాయం అని తెలుస్తోంది. 2022 టి20 ప్రపంచకప్ తర్వాత రోహిత్‌శర్మ టి20 ఆడటంలేదు. మరోవైపు కెఎల్‌రాహుల్‌ఱు వన్డేలకు కెప్టెన్‌చేస్తారన్న అంచనాలక్రమంలో రోహిత్ వన్డేలనుంచి తప్పుకోవచ్చన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి., ఇక వైట్‌బాల్‌క్రికెట్‌నుంచి కొంతకాలం బ్రేక్ తీసుకుంటానంటూ కోహ్లీ ఇప్పటికే బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో టెస్టులకోసం మాత్రమే కోహ్లీపేరు పరిగణిసానతరు. దక్షిణాఫ్రికా పర్యటనకోసం బిసిసిఐ 45మంది ఆటగాళ్లను పంపిస్తుందని సమాచారం. ఈమేరకు వీసాకోసం కూడా దరఖాస్తుచేసారు. దక్షిణాఫ్రికాతో టి20 డిసెంబరు పదిన జరుగుతుంది. రెండో టి20 అదేనెల 12, మూడో టి20 14వ తేదీల్లో జరుగుతాయి. వన్డేలపరంగా మొదటి వన్డే డిసెంబరు 17 కాగా రెండో వన్డే డిసెంబరు 19, మూడో వన్డే డిసెంబరు 21న జరుగుతుందని అంచనా. ఇక టెస్టులపరంగా డిసెంబరు 26నుంచి 30వ తేదీవరకూ మొదటి టెస్టు, జనవరి మూడునుంచి ఏడు తేదీల్లో రెండో టెస్టు జరుగుతుంది.

## బాబర్‌పై నెటిజన్ల మీమ్స్ వెల్లువ





**న్యూఢిల్లీ:** ఉగాండా క్రికెట్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించిననరకమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజం ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఇకపై తనను జిబాంబర్ అని కాకుండా బగాండా అజం అని పిలవాలని కోరతాడేమోనని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు.య మాజీ వరల్డ్‌నంబర్‌వన్ బ్యాటర్‌పై పెద్ద ఎత్తున మీమ్స్ కూడా షేర్‌చేస్తున్నారు. జూన్ 4నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ మొదలవుతోంది. అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగాజరిగే ఈ ఐసిసి ఈవెంట్‌కు ఆఫ్రికా దేశం ఉగాండా తొలిసారి క్వాలిఫై అయింది. ఆఫ్రికా రీజినల్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం రువాండాను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుచేసి అర్హత సాధించింది. ఉగాండా గెలుపును పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో ముడిపెట్టి నెటిజన్లు కామెంట్లు పెట్టారు. వరల్డ్ క్లాస్ బ్యాటర్‌గా పేరున్న బాబర్ పసికూనలు నేపాల్; జిబాంబ్వేలపై మాత్రమే ప్రతాపం చూపిస్తాడన్న ఛలోక్తులున్నాయి. ఆసియాకప్‌లో నేపాల్‌పై 151పరుగులు,జిబాబ్వేతో మ్యాచ్‌లోను ఇన్నింగ్స్ సాధించాడు. బాబర్ విఫలం అయినపుడల్లా జింబాంబర్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేయడం పరిపాటిగా మారింది. నేను మరో వేటకు సిద్ధం కావాల్సిందే. ఇకపై నేను జింబాబర్‌కాదు. బగాండా ఆజం అయిపోతా అంటున్నట్లుగా మీమ్స్ సృష్టిస్తున్నారు. బాబర్ షికారుకు మరోపసికూన బలికావడం లాంఛనమే అని సరదా ట్రోల్స్ హోరెత్తిస్తున్నారు. మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించాయి.

## చేతికర్రలతో నడుస్తున్న బెన్‌స్టోక్స్

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ వన్డేలకు ప్రకటించిన రిటైర్‌మెంట్‌ను కూడా పక్కనబెట్టి ఇటీవల వరల్డ్‌కప్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టోక్స్ ఆ తర్వాత బరిలో దిగి కొద్దిమేర రాణించినప్పటికీ ఇంగ్లండ్ జట్టుకు ఘోరపరాజయాలు మాత్రం తప్పలేదు. వరల్డ్‌కప్‌లో స్టోక్స్ బ్యాటింగ్ అయితే చేసినా బౌలింగ్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దీనితో తన ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయలేకపోయాడు. అందుకు కారణం సుదీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి గాయమే. ప్రపంచకప్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిపోయిన



స్టోక్స్ మోకాలికిశస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆసుపత్రి ఎదుట చేతి కర్రల సాయంతో నిలుచున్న ఫోటోను స్టోక్స్ సోషల్‌మీడియాలో పంచుకున్నాడు. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యాను. శస్త్రచికిత్స జరిగింది. ఇక కోలుకోవడమే తరువాయి అంటూ ట్వీట్‌చేసాడు. స్టోక్స్ టెస్టుల్లో ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరిలో టెస్టుసిరీస్‌కోసం ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పరనయటనకల్లా స్టోక్స్ కోలుకుని బరిలో దిగే అవకాశాలున్నాయి.

## ఉచితాలపై ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అసంతృప్తి!

**ముంబై, నవంబరు 30:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఇటీవల అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని కామెంట్స్ వ్యతిరేకతను అందుకుంటున్నాయి. తాజాగా బెంగళూరు టెక్ సమ్మిట్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఉచితాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుంచి సబ్సిడీ రేట్లలో సేవలను పొందిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. భారత్ సంపన్నమైన దేశంగా మారాలంటే పెట్టుబడిదారి విధానం మాత్రమే పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఉచితాలకు వ్యతిరేకిని కాదని పరిస్థితులను తాను కూడా అర్థం చేసుకోగలనని అన్నారు. తాను సైతం పేద కటుంబం నేపథ్యం నుంచి వచ్చానని, అయితే ఆ ఉచిత రాయితీలను పొందిన వారి నుంచి సమాజానికి కొంత బాధ్యతను తిరిగి ఆదేశించాలని అన్నారు. పథకాలను పొందే వ్యక్తులు వారి పిల్లలు, మనవళ్లు, భవిష్యత్తు తరాల మేలు కొరకు వారిని పాఠశాలకు పంపే విషయంలో మెరుగ్గా ఉండేలా పెద్ద బాధ్యత స్వీకరించాలని అన్నారు. దేశంలో సమర్థవంతమైన, అవినీతి రహిత, ప్రభావవంతమైన ప్రజా వస్తువులను సృష్టించడానికి, అభివృద్ధి చెందిన దేశాల్లో చూస్తున్న దానికంటే ఎక్కువ పన్నులు ఉండాలన్నారు. మనలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, చైనా, భారత్ కంటే 5-6 రెట్లు జిడిపికి చేరుకుందని మూర్తి తెలిపారు. అందువల్ల రాజకీయ నాయకులు చైనాను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, చైనా నుంచి మనం నేర్చుకోగల మంచి విషయాలు ఏమిటో చూడాలని అన్నారు. దీని వల్ల ఇండియా చైనాలాగా వేగంగా వృద్ధి బాట పడుతుందన్నారు.



## ఆరేళ్ల గరిష్టానికి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశీయ మార్కెట్లలోకి నవంబరు నెలలో విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. ప్రత్యేకించి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూస్తే ఆరేళ్ల గరిష్ట స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. దేశీయంగా బాండ్ల మార్కెట్ ఆశాజనకంగా ఉంది.

### ఒక్క నవంబరులోనే రూ.14,556 కోట్లు

జెపిమోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ గ్లోబల్ బాండ్ సూచి కూడా ఆశాజనకమైన సంకేతాలివ్వడంతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 14,556 కోట్ల రూపాయలు ఈ నెలలోనే పెట్టుబడులు కుమ్మరించారు. ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలప్రకారంచూస్తే గతఆరేళ్లలో ఇంతటి గ రిష్టస్థాయి విదేశీ పెట్టుబడులు డెట్ మార్కెట్లకు రాలేదని తెలుస్తోంది. ఎకునకవ రాబడులున్న కూపన్‌రేట్లు డెట్ మార్కెట్లలో ఇన్వెస్టర్లను ఊరిస్తున్నాయి. అందువల్లనే ఎఫ్‌పిఐ పెట్టుబడులు గణనీయంగా ఉన్నాయని రాక్‌ఫోర్ట్ ఫిన్‌క్యాప్ వ్యవస్థాపకుడు వెంకటకృష్ణన్ శ్రీనివాసన్ తెలిపారు. అమెరికా పదేళ్ల ట్రెజరీ రాబడులు గణనీయంగా తగ్గాయి. 4.30శాతానికి పడిపోయాయి. భారత ప్రభుత్వం జారీచేసిన పదేళ్ల ట్రెజరీ రాబడులను పరిశీలిస్తే తక్కువే. భారత్ బాండ్ల కూపన్‌రేటు 7.25శాతంగా ఉన్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ఇదే తీరు కొనసాగితే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు మరింతగా పెరుగుతాయని ఆయన అంచనా వేసారు.



ఇప్పటివరకూ ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు 50,057 కోట్ల రూపాయలు భారతీయ డెట్‌మార్కెట్లకు పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. గత ఆరేళ్లలో డెట్‌మార్కెట్లలోకి పెట్టుబడులు ఆశాజనకంగా మెరుగుపడినట్లు తేలింది. సావరిన్, కార్పొరేట్ బాండ్లు ఈ దశలో ఉత్సాహాన్నిస్తున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు వీటికే మొగ్గుచూపిస్తున్నారు. దేశీయ ఇన్వెస్టర్ల కంటే విదేశీ ఇన్వెస్టర్లే ఎక్కువ ఇపుడు డెట్ మార్కెట్లపై దృష్టిపెట్టారు. ఇక ఇన్వెస్టర్లు ఈ తీరులో చూస్తే పదేళ్ల బాండ్లవైపు చూస్తున్నారు. సెక్యూరిటీ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు ఇన్వెస్టర్లు చెపుతున్నారు. జెపి మోర్గాన్ జిబిఐ ఇఎం సూచీలో భారత్ చేరడంతో మొత్తం 25 నుంచి 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని డెట్ మార్కెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇన్వెస్టర్లు ఎక్కువ రిటర్నులు వచ్చే కార్పొరేట్ బాండ్లపైనే ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ఇపుడు డెట్ మార్కెట్లలో డిమాండ్ కూడా పెరిగిందని పరిశీలకులు చెపుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం స్వల్ప లాభాల మధ్య ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37 పాయింట్లు పుంజుకొని 20,133 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 85 పాయింట్ల నష్టాన్ని చవిచూసినప్పటికీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 290 పాయింట్ల మేర పుంజుకుంది. ఈ క్రమంలో ఫార్మా, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు లాభాలతో మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. ఎన్ఎస్ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, భారతీ ఎయిర్ టెల్, సన్‌ఫార్మా, బిపిసిఎల్, ఐషర్ మోటార్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎల్‌టి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, సిప్లా జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా కన్స్యూమర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ కంపెనీలతో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎల్‌టిఐఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ టిసిఎస్, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, హిండాల్కో, టక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, యుపిఎల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వాణిజ్యం

### 'పోతే పోండి..బెదిరించొద్దు'.. అడ్వర్టైజర్లపై మస్క్ ఫైర్!

**న్యూయార్క్, నవంబరు 30:** తమ సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీలపై ఎలాన్ మస్క్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చేసిన కొన్ని వ్యాఖ్యలను సాకుగా చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. అలాంటి వారి ప్రకటనలు తమకు అవసరం లేదని, వెళ్లాలనుకునేవారు వెళ్లొచ్చని కఠినంగా వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల 'ఎక్స్'లో ఓ యూదు వ్యతిరేక పోస్టుకు మద్దతునిచ్చినందుకు మస్క్ తాజాగా క్షమాపణలు చెప్పారు. తాను ఇప్పటి వరకు చేసిన మెజేస్‌లలో ఇదే అత్యంత దారణమైన పోస్ట్ అని అన్నారు. 'ఎక్స్' నుంచి



వాణిజ్య ప్రకటనలను ఉపసంహరించుకోవాలని చూస్తున్న వారికి ఇది ఆయుధంగా మారిందని పేర్కొన్నారు. అయితే తాను యూదు వ్యతిరేకినని ప్రచారం చేస్తూ బెదిరించాలనుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యల సందర్భంగా ఆయన ఓ అభ్యంతరకర పదాన్ని పలుసార్లు ఉపయోగించారు. అలాగే 'ఎక్స్'కు వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీల జాబితాలో ఉన్న వాల్ట్ డిస్నీ సిఇఒ బాబ్ ఇగర్ పేరును నేరుగా ప్రస్తావించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో 'గ్రేట్ రీ ప్లేస్‌మెంట్' పేరిట సామాజిక మాధ్యమాల్లో ఓ యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్న విషయం విదితమే. వామపక్షవాదులు, యూదులు కలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్వేతజాతి వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్నారన్నది 'గ్రేట్ రీప్లేస్‌మెంట్' సారాంశం. దీన్ని ఆధారం చేసుకొని ఇటీవల ఓ వ్యక్తి 'ఎక్స్'లో యూదు వ్యతిరేక పోస్ట్ చేశారు. దీనికి మస్క్ మద్దతు తెలిపారు. నాటి నుంచి మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం ఇజ్రాయెల్‌లో ఆయన పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## అంబానీతో చేతులు కలిపిన ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్

**ముంబై, నవంబరు 30:** ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్ ఎస్ఎంసిపి భారతమార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఇందుకోసం అంబానీకి చెందిన రిటైల్ వెంచర్-రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ కంపెనీ సాంద్రో, మెజే, ఫోర్సెక్ బ్రాండ్ల కింద తన ఫ్యాషన్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. అంబానీతో ఒప్పందం తర్వత ఈ బ్రాండ్ దుస్తులు రిలయన్స్ రిటైల్ ద్వారా దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులకు విక్రయించవచ్చని తెలుస్తోంది. సాంద్రో అండ్ మజే 2024లో దేశంలో తమ మొదటి స్టోర్‌ని ప్రారంభిస్తుందని అంచనా. అంబానీతో ఫ్రెంచ్ కంపెనీ కొత్త భాగస్వామ్యం ఎస్ఎంసిపి కంపెనీని ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో విస్తరించడంలో భాగంగా జరిగింది. ప్రీమియం నుంచి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్‌ల వరకు దేశంలోని అగ్రగామి కంపెనీ అయిన రిలయన్స్ బ్రాండ్స్, బొట్టెగా వెనెటా, టిఫనీ అండ్ కో, వాలెంటినో, వెర్సేస్, జెగ్నా వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్‌లతో భాగస్వామ్య కలిగి ఉంది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నీతా అంబానీ రిలయన్స్ రిటైల్ మొదటి స్వదేశ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా ఫుడ్ వ్యాపారంలోకి జాక్ మా..!

**చైనా, నవంబరు 30:** తాజాగా ఆలీబాబా ఫౌండర్ జాక్ మా ఆహార వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. మా కిచెన్ ఫుడ్ పేరుతో దీనిని ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోం ది. సమాచారం ప్రకారం కంపెనీ గతబుధవారం తూర్పు చైనాలోని జాక్ మా స్వస్థలమైన హాంగ్‌జౌలో స్టార్టప్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఇది ఇ-కామర్స్, టెక్ దిగ్గజం అలీబాబాకి కూడా స్థావంగా పనిచేస్తుంది. మా కొత్త వెంచర్ ముందుగా ప్యాక్ చేయబడిన ఆహారం, దిగుమతులు, ఎగుమతులు, వ్యవ సాయ ఉత్పత్తులను విక్రయించడం పై దృష్టిపెడుతుందని నేషనల్ ఎంటర్‌ప్రైజ్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ సిస్టమ్ సమాచారం ప్రకారం వెల్లడైంది. కంపెనీని 10 మిలియన్ యువాన్ల పెట్టుబడితో ప్రారంభించినట్లు తెలిసింది. జాప్ మా 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంది. సెటప్ చైనాలో రేడీమేడ్ మీల్స్ వ్యాపా రంలో విస్తృతంగా వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు ఊహా గానాలు నడుస్తు న్నాయి. చైనా ప్రధా న నగరాల్లో రెడీటూఈట్ భోజన కిట్లు, ఇతర రకాల ప్రీ - ప్యాకేజ్డ్ ఫుడ్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సాధారణ అసెంబ్లీ లేదా వంట అవసరమయ్యే ఫుడ్ బాక్స్‌ల విక్రయాలు 2018లో 10.6 బిలియన్ యువాన్ నుంచి 29.1 బిలియన్ యువాన్‌కి దాదాపు మూడు రెట్లు పెరుగుదలను నమోదుచేసింది.



## లిస్టింగ్‌లో టాటా జోష్

**ముంబై, నవంబరు 30:** రెండు దశాబ్దాల తర్వాతటాటాల నుంచి వచ్చిన ఐపిఒ ఇన్వెస్టర్లను లాభాల్లో ముంచేసింది. తొలిరోజే ఏకంగా ఇష్యూ ధర కంటే 140శాతం లాభాలతో ప్రీమియం ధర వద్ద స్టాక్ మార్కెట్లో జాబితా చేయబడింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ పెట్టుబడిదారులకు ఊహించని లాభాలను తొలిరోజు అందించి లాభాల పంట పండించింది. చాలాకాలం ఎదురుచూపుల తర్వాతగురువారంఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో షేర్ జాబితా అయ్యిం ది. స్టాక్ 140 శాతం అద్భుత ప్రీమియం రేటు రూ.1190.95 వద్ద బిఎస్ఇలో, రూ.1200 రేటు వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యాయి. షేర్లు లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే బిఎస్ఇలో స్టాక్ ధర ఇష్యూ రేటు కంటే దాదాపు 180శాతం పెరిగి రూ.1398కి చేరుకున్నాయి. వాస్తవానికి టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం తన షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.475-500గా ప్రకటించింది. అయితే తొలిరోజు నుంచే ఇష్యూ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను పొందింది. దీంతో గ్రేమార్కెట్లో భారీగా ప్రీమియం పెరిగింది. అయితే గురువారం మార్కెట్లో బలమైన లాభాలను పెట్టుబడిదారులకుఅందించింది. ఇది 18యేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టాటా గ్రూప్ నుంచి వచ్చిన ఐపిఒ కావడంతో అత్యధికంగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. దీనికి ముందు చివరిగా 2004లో టిసిఎస్ ఐపిఒ టాటాల నుంచి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ నవంబరు 22న ప్రారంభమై నవంబరు 24న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.3,042 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.టాటా టెక్ ఐపిఒ 6.09కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌ను కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.